

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
అమరావతి విజయవాడ
★★★★★
సోమవారం 21 ఆగస్టు 2017
20


## ● నవరస భరితం 'త్రయంబక'

20



అలరించిన భరతనాట్య రూపకం

ముమ్మినేని సిద్ధార్థ కళాపీఠం ఆధ్వర్యంలో ప్రదర్శించిన రూపకం

## ఈవో X పాలక మండలి

# టికెట్ పంచాయితీ!



"ఇంతకు ముందు రూ.500 ఉండేది. నేను రూ.300 చేశాను. ఇంకా తగ్గించాలంటే పరిశీలించాలి" - ఈవో సూర్య కుమారి

"అంతరాలయం టికెట్ ధరను రూ.300 నుంచి రూ.150కి తగ్గించాల్సిందే" - దుర్గగుడి పాలక మండలి

- దుర్గగుడిలో ముదురుతున్న అభిప్రాయ భేదాలు
- టికెట్టు ధర తగ్గించాలని పాలకవర్గం డిమాండ్
- ఇప్పటికే తగ్గించామంటున్న ఈవో
- మంత్రి మాటతో మెట్టు దిగిన అధికారి
- దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శితో నేడు సమావేశం

వివరాలు 8లో

దుర్గామల్లేశ్వరాలయ కార్యనిర్వాహణాధికారి సూర్యకుమారికి, ఇటీవల బాధ్యతలు స్వీకరించిన పాలక మండలికి మధ్య అభిప్రాయ భేదాలు మెల్లగా ముదురుతున్నాయి. నిన్న మొన్నటి వరకూ ఈవో నిర్ణయాలతోనే ఆలయ పాలన సాగింది. ఇటీవల ప్రభుత్వం పాలక మండలిని నియమించడంతో ఇప్పటి వరకు జరిగిన నిర్ణయాలకు, పాలక మండలి ప్రతిపాదనలకు మధ్య సయోధ్య కుదరడం లేదు. ప్రత్యేకించి దసరా ఉత్సవాల నాటికి టికెట్ ధరలను తగ్గించాలన్న పాలక మండలి ప్రతిపాదనకు ఈవో స్పందించక పోవడంతో పాలక మండలి మంత్రి దేవినేని ఉమా వద్ద పంచాయితీ పెట్టింది.

## అక్కడ... ఇక్కడ... స్వైన్ ఫ్లూ అప్రమత్తం



- హైదరాబాద్ - విజయవాడ మధ్య రాకపోకలు ఎక్కువగా ఉండడమే కారణం

హైదరాబాద్‌లో స్వైన్ ఫ్లూ లక్షణాలతో ఆసుపత్రులకు వస్తున్నవారి సంఖ్య పెరుగుతోందన్న సమాచారంతో జిల్లాలో వైద్యాధికారులు అప్రమత్తమయ్యారు. జిల్లాలోని ఆస్పత్రుల నుంచి వైద్య ఆరోగ్యశాఖ ఎప్పటికప్పుడు సమాచారం సేకరిస్తోంది. హైదరాబాద్ - విజయవాడ మధ్య నిత్యం వేల సంఖ్యలో ప్రయాణిస్తుండడంతో స్వైన్ ఫ్లూ వ్యాపించే ప్రమాదమున్నదని, అందుకే ఎవరిలోనైనా వ్యాధి లక్షణాలున్నట్టు గుర్తిస్తే తమకు వెంటనే తెలపాలని ఆదేశించినట్టు డీఎంహెచ్‌వో డాక్టర్ టి.వి.ఎస్.ఎన్.శాస్త్రి ఆంధ్రజ్యోతికి తెలిపారు.



8

## హ్యాపీ హ్యాపీగా...



పటమటలో జరిగిన హ్యాపీ సండేలో వాలీబాల్ ఆడుతున్న నగర కమిషనర్ నివాస్

20

## దిగువకు కృష్ణమ్మ



- మూడు కాలువలకు 12,300 క్యూసెక్కుల నీరు
- 11 అడుగులకు చేరిన నీటిమట్టం
- మున్నేరు నుంచి బ్యారేజ్‌లోకి 8,300 క్యూసెక్కులు
- మరింత ముమ్మరం కానున్న నాట్లు

8

## గంజాయి మత్తు... యువత చిత్తు

ఖమ్మం జిల్లా నుంచి రైళ్లలో కొండపల్లికి రవాణా!



3

# బ్యాంకు ఉద్యోగుల సమ్మెబాట

- ఉద్యోగుల సమస్యలు, ఖాతాదారుల ప్రయోజనాలు పరిరక్షించాలని 17 డిమాండ్లు
- 22న అన్ని బ్యాంకులు మూత
- ఐసీఐసీఐ, కోటక్ మహీంద్ర బ్యాంకులు సమ్మెకు దూరం

● ఉద్యోగ పర్వం




**(ఆంధ్రజ్యోతి, విజయవాడ)**
బ్యాంకు ఉద్యోగులు దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న తమ సమస్యల పరిష్కారం కోరుతూ, ఖాతాదారుల ప్రయోజనాలను కూడా కాపాడాలని డిమాండ్ చేస్తూ 22 వతేదీన బ్యాంకు ఉద్యోగులు సమ్మె చేస్తున్నారు. యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలోని దాదాపు అన్ని సంఘాలు సమ్మెకు మద్దతు ఇచ్చాయి, దేశవ్యాప్తంగా ఒక మిలియన్ ఉద్యోగులు, అధికారులు సమ్మెలో పాల్గొంటున్నారు. కోటక్ మహీంద్ర, ఐసిఐసిఐ బ్యాంక్‌లు మినహా మిగిలిన అన్ని బ్యాంకుల శాఖలు మూత పడతాయని యూనియన్ నాయకులు చెబుతున్నారు. కృష్ణాజిల్లాలో దాదాపు 5000 మంది బ్యాంక్ ఉద్యోగులు సమ్మెలో పాల్గొంటున్నారు. గ్రామీణ ప్రాంతాలలో సహా అన్ని బ్యాంకుల శాఖల ఉద్యోగులు సమ్మెలో పాల్గొంటున్నారు. ఇప్పటికే సమ్మె జయప్రదం కావడం కోసం సన్నాహక సమావేశాలు, భోజన విరామ సమయం ప్రదర్శనలు, ధర్నాలు జరిగాయి.

సాధారణంగా బ్యాంకు ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేస్తుంటారు. కానీ ఈసారి ఖాతాదారుల ప్రయోజనాలను కాపాడాలని, ఇటీవల పెంచిన సర్వీస్ చార్జీలను తగ్గించాలన్న డిమాండ్‌ను కూడా పెట్టారు. ప్రధానంగా కార్పొరేట్ వర్గాలకు చెందిన నాన్ ఫర్ ఫార్మింగ్ ఎసెట్స్ (ఎన్‌పీఏ)లను రద్దు చేయడంపై బ్యాంకు ఉద్యోగ సంఘాలు విరుచుకుపడుతున్నాయి. ఇది చాలా దారుణమని ముక్త కంఠంతో వ్యతిరేకిస్తున్నారు. ఒక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ గ్రూపు బ్రాంచ్‌లు అన్నింటా కలిపి ఐదు సంవత్సరాల కాలంలో రూ.93,041 కోట్ల మేరకు రైటాఫ్ చేశారని మండి పడుతున్నాయి. మరోవైపు జీఎస్టీ పేరుతో అదనంగా బ్యాంకులు ఇటీవల ఖాతాదారుల నుంచి సేవల పన్నులు అదనంగా వసూలు చేయడం, స్టేట్‌బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడాలు ఇటీవల పొదుపుఖాతాలపై వడ్డీని తగ్గించడాన్ని కూడా ఉద్యోగవర్గాలు తీవ్రంగా విమర్శిస్తున్నాయి. వడ్డీలను తగ్గించడం ద్వారా స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ఒక్కదానికే ఏడాదికి 4,400 కోట్లు ఆదాయం వస్తుందని, ఆ బ్యాంక్ నివేదికే తెలియచేస్తున్నదని చెబుతున్నారు. బడా కార్పొరేట్ శక్తులకు చెందిన ఎన్‌పీఏలను రైటాఫ్ చేయడం ఏమిటి? పొదుపు ఖాతాలపై వడ్డీని తగ్గించడం ద్వారా ఎన్‌పీఏల ద్వారా నష్టపోయిన సొమ్మును భర్తీ చేసుకోవడానికి ప్రయత్నించడం ఏమటని ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు కావాలని బ్యాంకు రుణాలు ఎగ్గొట్టేవారిపై (విల్‌ఫుల్ డిఫాల్టర్లు) కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇలాంటి సమస్యలతో పాటు మొత్తం 17 డిమాండ్లతో 22న బ్యాంక్‌ల సమ్మె జరుగుతోంది. బ్యాంకుల సమ్మె కారణంగా ఒక్కరోజులోనే కృష్ణాజిల్లాలో దాదాపు 200 నుంచి 250 కోట్ల లావాదేవీలు నిలిచిపోతాయని అంచనా..పైగా రైతుల రుణాలకు ఆటంకం కలిగే అవకాశం కూడా ఉంది.

## సమ్మెకు మద్దతు ఇస్తున్న సంఘాలు

యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ ఎంప్లాయీస్ యూనియన్ సమ్మె జయప్రదం చేయడానికి ఇప్పటికే అన్ని సన్నాహాలు చేసింది. బ్యాంకు ఉద్యోగులు, అధికారులు అందరూ తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సమ్మెలో పాల్గొంటున్నారు. ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్ల కాన్ఫడరేషన్, నేషనల్ కాన్ఫడరేషన్ ఆఫ్ బ్యాంక్ ఎంప్లాయీస్, ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్, బ్యాంక్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, ఇండియన్ నేషన్ బ్యాంక్ ఎంప్లాయీస్ ఫెడరేషన్, నేషనల్ ఆర్గనైజేషన్ ఆఫ్ బ్యాంక్ వర్కర్స్, నేషనల్ ఆర్గనైజేషన్ ఆఫ్ బ్యాంక్ ఆఫీసర్స్, ఇండియన్ నేషన్ బ్యాంక్ ఆఫీసర్స్ కాంగ్రెస్ తదితర సంఘాలు సమ్మెకు మద్దతు పలుకుతున్నాయి




## డిమాండ్లు ఇవీ..

- పబ్లిక్ సెక్టార్ బ్యాంక్‌లను ప్రైవేటీకరించొద్దు
- కన్సాలిడేషన్, మెర్జర్లు వంటి ప్రక్రియలను నిలుపుదల చేయాలి
- కార్పొరేట్ నాన్‌ఫర్‌ఫార్మింగ్ ఎసెట్లను రద్దు చేయకూడదు
- విల్‌ఫుల్ డిఫాల్టర్లను క్రిమినల్ అఫెన్సుగా పరిగణించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.
- ఎన్‌పీఏల రికవరీకి పార్లమెంటరీ కమిటీ సిఫారసులను అమలు చేయాలి
- బ్యాడ్ లోన్లు విషయంలో టాప్ మేనేజ్‌మెంట్, సంబంధిత ఎగ్జిక్యూటివ్ అధికారులను బాధ్యులుగా చేయాలి
- ఎఫ్ఆర్‌డీఐ బిల్లును ఉపసంహరించాలి
- జీఎస్టీ పేరుతో సర్వీస్ చార్జీలను వసూలు చేయడాన్ని ఉపసంహరించాలి
- డిమానిటైజేషన్, గవర్నమెంట్ స్కీమ్‌ల కోసం బ్యాంకు వ్యయం చేసిన డబ్బును ప్రభుత్వం రీ యింబర్స్‌మెంట్ చేయాలి.
- ఆర్‌బీఐ, సెంట్రల్ గవర్నమెంట్ తరహాలో బ్యాంక్ ఉద్యోగులకు కూడా పెన్షన్ అమలు చేయాలి.
- అన్ని కేడర్లలో ఖాళాలను భర్తీ చేయాలి. కారుణ్యనియమకాలను చేపట్టాలి.
- గ్రాట్యుటీపై సీలింగ్ ఎత్తి వేయాలి

## 'సీపీఎస్' వద్దు

- కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వ ఉద్యోగుల డిమాండ్
- సెప్టెంబరు 1న విజయవాడలో భారీ ర్యాలీ

**కంచికచర్ల :** కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని (సీపీఎస్)ను ప్రభుత్వ ఉద్యోగులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ ఒకటో తేదీన విజయవాడలో మిలీనియం మార్చ్ పేరుతో భారీ ర్యాలీ నిర్వహించేందుకు ఉద్యోగ సంఘాలు పిలుపునిచ్చాయి. సీపీఎస్ వల్ల తాము తీవ్రంగా నష్టపోతామని ఉద్యోగులు వాపోతున్నారు. పాత విధానంలో 33 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసి రిటైరు అయిన తర్వాత, ఆ సమయంలో పొందే జీతంలో సగం మొత్తం ప్రతినెలా పెన్షన్‌గా అందిస్తారు. 33 సంవత్సరాల లోపు రిటైరు అయిన వారికి సర్వీసును బట్టి పెన్షన్ నిర్ధారించేవారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి ప్రభుత్వం ప్రకటించే కరువుభత్యం (డీఏ) పెన్షన్‌కు కలుస్తుంది. రెగ్యులర్ ఉద్యోగికి వర్తించే పీఆర్‌సీ, హెల్త్‌కార్డులు, ఇతరత్రా అన్ని సదుపాయాలు పెన్షనర్లకు కూడా వర్తిస్తాయి. 2004 జనవరి ఒకటి నుంచి కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు జాతీయ పెన్షన్ విధానం సీపీఎస్ పేరుతో అమల్లోకి వచ్చింది. అదే ఏడాది సెప్టెంబర్ ఒకటి నుంచి సర్వీసులో చేరిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, స్థానిక సంస్థల ఉద్యోగులు, విశ్వవిద్యాలయ ఉద్యోగులు, గ్రాంట్ ఇన్ ఎయిడ్ పొందుతున్న ఉద్యోగులు, అటామనస్ పరిధిలోని ఉద్యోగులకు ఈ సీపీఎస్‌ను వర్తింప చేశారు. 2004 సెప్టెంబర్ ముందు సర్వీసులో చేరిన వారికి పాత పెన్షన్ విధానం కొనసాగుతుంది. వీరికి ప్రతి నెల పెన్షన్ వస్తుంది. 2004 సెప్టెంబర్ తర్వాత నియామకం పొందిన వారికి సీపీఎస్ వర్తిస్తుంది. వీరికి రిటైరు సమయంలో పెద్ద మొత్తంలో సొమ్ము వస్తుంది తప్పితే ప్రతి నెల పెన్షన్ రాదు.

సీపీఎస్‌లో చేరిన ఉద్యోగులు ప్రతి నెలా తమ మూలవేతనం, కరవుభత్యంలో 10 శాతం సీపీఎస్ చందాగా చెల్లించాలి. దీనికి అంతే మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంటుగా జమ చేస్తుంది. చందాదారులుగా చేరిన ప్రతి ఉద్యోగికీ పర్మినెంట్ రిటైర్‌మెంట్ అకౌంట్ నెంబర్ కేటాయిస్తారు. ఈ పథకానికి సంబంధించిన రికార్డులను నేషనల్ సెక్యూరిటీ డిపాజిటరీ లిమిటెడ్ నిర్వహిస్తున్నది. కూడబెట్టిన సొమ్ములో 60 శాతాన్ని రిటైరుమెంట్ సమయంలో చెల్లిస్తారు. మిగిలిన 40 శాతం ప్రతి నెల పెన్షన్ కోసం వివిధ సంస్థల్లో పెట్టుబడి పెడతారు. నెల నెలా కొంత మొత్తం అందచేస్తారు. ఈ విధానాన్ని ఉద్యోగులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. కొత్త సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ కొద్ది నెలలుగా ఉద్యోగులు ఆందోళన చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు స్పందించటం లేదు. ఈ నేపథ్యంలో వచ్చే నెల ఒకటో తేదీన విజయవాడ మిలీనియం మార్చ్ పేరుతో భారీ ర్యాలీకి ఉద్యోగసంఘాలు పిలుపునిచ్చాయి. అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ఇతర ప్రభుత్వ సంస్థల ఉద్యోగులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా వీఆర్‌ఓల అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాటకొండ శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు.

## శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవలు వివరాలు టీటీడీ కళ్యాణ మండపంలోని ఈ దర్శనం కౌంటర్‌లో...

**ప్రత్యేక దర్శనం :** ఆగస్టు 23 నుంచి నవంబరు 30 వరకు అందుబాటులో ఉన్నాయి.


**కాటేజీలు :** అక్టోబరు 8 నుంచి నవంబరు 30వ తేదీ వరకు అందుబాటులో ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

**ఆర్జితం :** అక్టోబర్ 20వ తేదీకి కల్యాణోత్సవం, దీపాలంకరణ, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజల్‌సేవ విశేష పూజా టిక్కెట్లను సోమవారంజారీ చేస్తారు.సెప్టెంబరు 23 నుంచి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో గరుడోత్సవం రోజు మినహా మిగిలిన రోజుల్లో అందుబాటులో ఉన్న ప్రకారం 300 టికెట్లను జారీ చేస్తారు.

**గమనిక :** ఇప్పటి వరకు 60 రోజులు ముందుగా జారీ చేస్తున్న నిజపాదం, సుప్రబాతం, అష్టాదళ పాదపద్మారాధన సేవలు ఈ కౌంటర్‌లలో జారీ చేయటం నిలిపివేశారు.

● రూ.300 టికెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొందవచ్చు. సేవా టికెట్లు ఇద్దరికే జారీ చేస్తారు. టికెట్ల కోసం వెళ్ళే భక్తులు తమ గుర్తింపు కార్డును, టికెట్లు ఎవరికి తీసుకుంటు న్నారో వారి గుర్తింపు కార్డులు కూడా తీసుకువెళ్ళాలి. సేవా టికెట్లు 60 రోజులు ముందుగా, ప్రత్యేక దర్శనం టికెట్లు, కాటేజీలు 120 రోజులు ముందు ఖాళీగా ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

## దుర్గగుడిలో ఆర్జిత సేవలు



- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలర్చాన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45 గంటల వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 నుంచి తొమ్మిది గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయనీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 3.30 - 4.30 గంటల మధ్య స్వర్ణపుష్పార్చన
- సాయంత్రం 6- 6.30 పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

# గంజాయి మత్తు.. యువత చిత్తు

**• ఖమ్మం జిల్లా నుంచి రైళ్లలో కొండపల్లికి రవాణా • బానిసలవుతున్న యువకులు, ఉద్యోగులు**

**• ఎన్టీటీపీఎస్ కాలనీల్లో పార్కులు, ఖిల్లా రోడ్డే అడ్డా! • గంజాయి పీల్చే గొట్టాలు గుర్తించిన పోలీసులు**

**కొండపల్లి (ఇబ్రహీంపట్నం):** కొండపల్లి కేంద్రంగా గంజాయి సరఫరా జోరుగా సాగుతోంది. సుప్రీం కోర్టు ఉత్తర్వుల మేరకు ప్రభుత్వం బెల్టు దుకాణాలపై ఉక్కుపాదం మోపడంతో మద్యం ఎక్కడపడితే అక్కడ లభించడం లేదు. దీంతో యువత ప్రత్యామ్నాయంగా గంజాయి మత్తుకు అలవాటు పడుతున్నారు. పక్కనే ఉన్న ఖమ్మం జిల్లా పరిసర ప్రాంతాల నుంచి గంజాయి అక్రమంగా రైళ్లలో కొండపల్లి రైల్వేస్టేషన్‌కు చేరుకుంటోంది. అక్కడ నుంచి ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్‌లో ఒకరిద్దరు గంజాయి తీసుకుని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు సమాచారం. ప్రధానంగా యువత, విద్యార్థులు గంజాయి మత్తులో జోగుతున్నారు. గంజాయి ఖరీదైనది కావటంతో ఎక్కువ శాతం ఉద్యోగుల పిల్లలు దీనికి బానిసలుగా మారిపోతున్నారు. ఎన్టీటీపీఎస్ ఉద్యోగుల పిల్లలు గ్రూపులుగా ఏర్పడి గంజాయి మత్తుకు అలవాటు పడినట్లు తెలుస్తోంది. గతంలో రింగ్ సెంటర్‌లో పాన్‌డబ్బాల వద్ద అపరిచిత వ్యక్తులు గంజాయి సరఫరా చేస్తుండగా టాస్క్‌ఫోర్స్ పోలీసులు వలపన్ని పట్టుకున్న సందర్భాలు ఉన్నాయి. ఆ తరువాత కొంత కాలం గంజాయి రవాణా స్తబ్దుగా ఉంది. ఇటీవల మళ్లీ గంజాయి మత్తు కోసం యువత తహతహలాడుతుండటంతో గంజాయి సరఫరా ఊపందుకుంటుంది.

**బీ కాలనీ పార్కులో గంజాయి పీల్చే వస్తువులు**

కొండపల్లి బీ కాలనీ పార్కులో బ్లూకోట్స్ కానిస్టేబుళ్లకు ఆదివారం గంజాయి పీల్చే గొట్టాలు, గుడ్డలు దొరకటం సజీవ సాక్ష్యాలుగా చెప్పుకోవచ్చు. పక్కాగా అవి గంజాయి పీల్చేందుకు ఉపయోగించేవని నిర్ధారణకు వచ్చారు. సమీపంలో కొందరు యువకులు అనుమానాస్పదంగా తిరుగుతుండటంతో ప్రశ్నించి వదిలివేశారు. పగలు, రాత్రి తేడా లేకుండా యువకులు గంజాయి పీల్చుతున్నారని స్థానికులు చెబుతున్నారు. కొండపల్లి ఖిల్లా రోడ్లులో కూడా ఇటీవల యువకులు గ్రూపులుగా వచ్చి ఒకచోట గుమ్మికూడుతూ గంటల తరబడి ఉంటున్నారని స్థానికుల నుంచి ఫిర్యాదులు అందుతున్నాయి. గంజాయి మత్తులో యువత ఎదుట వ్యక్తులతో నిత్యం ఘర్షణలకు దిగుతుండటంతో కాలనీల్లో ఆహ్లాదకరమైన వాతావరణం కాస్త ఉద్రిక్తతలకు దారితీస్తోంది. అనేకసార్లు ఘర్షణలు పడి దాడులు చేసుకున్నా పట్టించుకునే వారే కరవయ్యారనే ఆరోపణలు వినవస్తున్నాయి. యువకులతో పాటు కొందరు ఉద్యోగులు కూడా గంజాయి మత్తుకు అలవాటుపడటంతో పరిస్థితులు మరింతగా మారిపోయాయని స్థానికులు వాపోతున్నారు.



కొండపల్లి బీ కాలనీ పార్కు వద్ద వదిలేసిన గంజాయి పీల్చే గొట్టం, గంజాయిని గుడ్డతో పీల్చే వస్తువు

**నిద్రావస్థలో ఎన్టీటీపీఎస్ విజిలెన్స్ అధికారులు**

ఎన్టీటీపీఎస్ కాలనీల్లో ఇంత జరుగుతున్నా విజిలెన్స్ అధికారులు దృష్టి పెట్టకుండా నిద్రావస్థలో ఉండటం ఉద్యోగులను సైతం విస్మయం కలిగిస్తుంది. కాలనీ పార్కుల్లో గోడల పక్కన మద్యం, బీరు సీసాలు దర్శనమిస్తున్నాయి. అయినా పెద్దగా పట్టించుకునే స్థితిలో లేరనే ఆరోపణలు వినవస్తున్నాయి. దీనికి తోడు ఎస్పీఎఫ్ (స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్) సిబ్బంది కూడా ఎక్కువ శాతం కాలనీల్లోనే నివసిస్తున్నా వారు కూడా విజిలెన్స్ అధికారుల దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేయకపోవడం విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికైనా కాలనీల్లో గంజాయి సరఫరాను అరికట్టాల్సిన బాధ్యత పోలీసులు, ఎన్టీటీపీఎస్ విజిలెన్స్ అధికారులపై ఉందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.



బీ కాలనీలో అనుమానాస్పదంగా తిరుగుతున్న యువకులను విచారిస్తున్న బ్లూకోట్స్ కానిస్టేబుళ్లు

## దేవాదాయశాఖ ఈఓపై చీటింగ్ కేసు

**భార్యతో కలిసి మోసం చేసి ఆస్తి రాయించుకున్నారని అత్త ఫిర్యాదు**

**జగ్గయ్యపేట:** తెలంగాణా రాష్ట్రంలో ప్రసిద్ధ శ్రీస్వయంభూ శంభులింగేశ్వరస్వామి వారి దేవస్థానం ఈఓ చిట్టిప్రోలు సత్యనారాయణపై జగ్గయ్యపేట పోలీసు స్టేషన్‌లో చీటింగ్ కేసు నమోదైంది. జగ్గయ్యపేటకు చెందిన కర్నాటి పున్నమ్మ (72) ఫిర్యాదుపై పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. పున్నమ్మ ఆరో సంతానమైన ఉష తన భర్త చిట్టిప్రోలు సత్యనారాయణతో కలిసి వచ్చి వృద్ధురాలైన తనకు మాయమాటలు చెప్పి ఖాళీ స్టాంపు పేపర్లపై సంతకం చేయించుకుని పట్టణ శివారు పద్మావతి నగర్‌లో ఉన్న 1.38 ఎకరాల భూమిని వారికి ఇచ్చినట్టు రాయించుకున్నారని ఫిర్యాదులో పేర్కొంది. ఇటీవల ఆ భూమిని రిజిస్ట్రేషన్ చేయాలని తనకు లీగల్ నోటీసులు ఇచ్చారని పేర్కొంది. భార్యాభర్తలు ఉష, సత్యనారాయణపై పోలీసులు చీటింగ్ కేసు నమోదు చేశారు.

## మచిలీపట్నం ఎస్సై ఇష్వాక్ సస్పెన్షన్

**మచిలీపట్నం :** లంచం అడిగారన్న ఆరోపణలపై మచిలీపట్నం ఎస్సై ఎండి.ఇష్వాక్‌ను సస్పెండ్ చేశారు. బందరు పోస్టు మాస్టర్ శ్రీనివాసరావు ఒక మహిళతో అసభ్యంగా ప్రవర్తించారని 2017 జూన్ 30న ఫిర్యాదు అందింది. అయితే ఆ సమయంలో తాను వేరే ప్రాంతంలో ఉన్నానని శ్రీనివాసరావు పోలీసు అధికారులకు చెప్పారు. ఈ కేసులో శ్రీనివాసరావును ఇష్వాక్ లంచం అడిగాడని డీఐజీ రామకృష్ణ దృష్టికి వెళ్లింది. దీనిపై ఎస్పీ సర్వశ్రేష్ఠత్రిపాఠి విచారణ జరిపి సస్పెండ్ చేశారు.

## టికెట్ లేని ప్రయాణికుల నుంచి రూ.3.87 లక్షలు వసూలు

**రైల్వేస్టేషన్:** విజయవాడ రైల్వే డివిజన్ కమర్షియల్ అధికారులు ఆదివారం పలు ప్రాంతాల్లో టికెట్ లేని ప్రయాణికులపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. టికెట్ లేని 190 మంది ప్రయాణికుల నుంచి రూ.3,87,690లు జరిమానా రూపంలో వసూలు చేశారు. ఏసీఎం రాజశేఖర్ ఆధ్వర్యంలో 11 టీటీఈల బృందాలు ఆర్పీఎఫ్ సిబ్బంది ఈ దాడుల్లో పాల్గొన్నారు. నిరంతరాయంగా ఇటువంటి దాడులు నిర్వహిస్తామని ఏసీఎం రాజశేఖర్ తెలిపారు.

## కృష్ణా నదిలో స్నానానికి దిగి విద్యార్థి మృతి

**మోపిదేవివార్పు (మోపిదేవి):** కృష్ణా నదిలో పుణ్యస్నానమాచరించేందుకు దిగి ఓ విద్యార్థి మృతి చెందగా, మరో ముగ్గురు విద్యార్థులు సురక్షితంగా బయటపడ్డారు. ఈ సంఘటన మోపిదేవి వార్పు వద్ద ఆదివారం జరిగింది. అవనిగడ్డలోని పాలిటెక్నిక్ కళాశాలలో చదువుతూ హాస్టల్‌లో ఉంటున్న ప్రకాశం జిల్లా మార్కాపురానికి చెందిన తూపాటి హరిప్రసాద్, గుంటూరుకు చెందిన సరళ యుగంధర్, అమరావతికి చెందిన గాలం వెంకటేశ్వరరావు, విజయవాడకు చెందిన దిగమర్రు సాయిలు మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకునేందుకు సైకిళ్లపై హాస్టల్ నుంచి బయలు దేరారు. మార్గమధ్యలో కృష్ణానదిలో స్నానం చేసేందుకు దిగారు. మూడుసార్లు స్నానమాచరించి ఒడ్డుకు వచ్చి, నాల్గవ పర్యాయం హరిప్రసాద్ ఒక్కడే దిగినట్లు తోటి విద్యార్థులు చెబుతున్నారు. ఎంత సేపటికీ ఒడ్డుకు రాకపోవటంతో సహచర విద్యార్థులు కేకలు వేశారు. దీంతో స్థానికులు అక్కడికి చేరుకొని పోలీసులకు సమాచారమందించారు. ఎస్సై మణికుమార్, సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని జాలర్ల సాయంతో గాలింపు చేపట్టారు. నాగాయితిప్ప సరిహద్దులో మృతదేహం లభించింది.



విద్యార్థుల నుంచి వివరాలు సేకరిస్తున్న డీఎస్పీ ఖాదర్‌బాషా (ఇన్‌సెట్‌లో) హరిప్రసాద్ మృతదేహం



మృతి చెందిన శీలం వెంకట కుమార్

## కూలింగ్ కెనాల్‌లో ఇంటర్ విద్యార్థి అనుమానాస్పద మృతి

**ఇబ్రహీంపట్నం:** ఎన్టీటీపీఎస్ కూలింగ్ కెనాల్‌లో పడి ఇంటర్ విద్యార్థి ఆదివారం అనుమానాస్పదంగా మృతి చెందాడు. తుమ్మలపాలెం గ్రామానికి చెందిన శీలం వెంకట కుమార్ అలియాస్ వెంకటేష్ (17) భవానీపురం శ్రీ చైతన్య కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. నాలుగు రోజుల క్రితం కళాశాలకు వెళ్లనని చెప్పి కొండపల్లి ఐడీఏలోని ఇన్‌క్యామ్ ల్యాబ్స్‌లో కార్మికుడిగా చేరాడు. ఈ నెల 18వ తేదీన బయటకు వచ్చి మళ్లీ తిరిగి వెళ్లలేదు. 19వ తేదీ సాయంత్రం కూలింగ్ కెనాల్ వంతెన వద్ద చెప్పులు, ఇతర సామగ్రిని బంధువులు గుర్తించారు. ఆదివారం ఎన్టీటీపీఎస్ ఇంటేక్ వద్దకు మృతదేహం రావటంతో అధికారులు పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం విజయవాడ ప్రభుత్వా సుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## కుమార్‌గౌడ్ మృతిపై మంత్రి సంతాపం

**మైలవరం:** ఏపీ ప్రాజెక్టుల కమిటీ సభ్యుడు, తుంగభద్ర ప్రాజెక్టు మాజీ చైర్మన్ బి. కుమార్‌గౌడ్ ఆకస్మిక మృతిపై మంత్రి ఉమా ఆదివారం సంతాపం తెలిపారు. కుమార్‌గౌడ్ కర్నాటక నుంచి ఆదోని వస్తుండగా కారు బోల్తాకొట్టిన దుర్ఘటనలో గౌడ్ మృతిచెందారని రాష్ట్ర వీరశైవ సంఘం కార్యదర్శి మన్నే శ్రీనివాసరావు తెలిపారు. కుమార్‌గౌడ్ ఆకస్మికంగా మృతిచెందడం బాధాకరమని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని మంత్రి ఉమా తెలిపారన్నారు.

## సినిమాలు

(మైలవరం)
**సంఘమిత్ర:** జయ జానకీ నాయక
**నారాయణ :** నేనే రాజు నేనే మంత్రి

## మైలవరం నియోజకవర్గ అభివృద్ధికి
## రూ.8.34 కోట్లు మంజూరు: మంత్రి ఉమా


సమన్వయ కమిటీ సభ్యులతో మాట్లాడుతున్న మంత్రి ఉమా

**జి.కొండూరు/గొల్లపూడి:** నియోజకవర్గంలో 31 అభివృద్ధి పనుల నిమిత్తం రూ.8.34 కోట్లు మంజూరైనట్లు మంత్రి దేవినేని ఉమా తెలిపారు. విజయవాడ జలవనరులశాఖ క్యాంపు కార్యాలయంలో శనివారం రాత్రి నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పం చాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్(ఆర్డీఎఫ్) నిధుల నుంచి రూ.5.95 కోట్లు, 27 అంగన్‌వాడీ భవన నిర్మాణాలకు ఒక్కొక్క భవనానికి రూ.7 లక్షల చొప్పున రూ.1.89 కోట్లు మంజూరయ్యాయన్నారు. ఆర్డీఎఫ్ కింద మంజూరైన రూ.5.95 కోట్లలో జి.కొండూరు మండలానికి రూ.280.40 లక్షలు, మైలవరం పట్టణానికి రూ.61.40 లక్షలు, టి.గన్నవరంకు రూ.25.10 లక్షలు, రెడ్డిగూడెంకు రూ.228.60 లక్షలు కేటాయించామన్నారు. నియోజకవర్గంలోని 27 అంగన్‌వాడీ కేంద్రాలకు మిగిలిన నిధులు వెచ్చించినట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటికి తెలుగుదేశంను సెప్టెంబర్ 3 నుంచి ప్రారంభించి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఇంటింటి తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల్ని వివరిస్తామన్నారు. దీని కోసం ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త సంసిద్ధంగా ఉండాలన్నారు. ఈ నెలాఖరులో రెడ్డిగూడెంలో చింతలపూడి ఎత్తిపోతల పథకానికి ముఖ్యమంత్రి చంద్రబాబు భూమి పూజ చేస్తారన్నారు. కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## అపుస్మా నేతలపై దాడి హేయం

**జి.కొండూరు:** కర్నూల్‌లో ఆంధ్రప్రదేశ్ అన్‌ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్(అపుస్మా) నేతలపై విద్యార్థి సంఘాలు చేసిన దాడి అత్యంత హేయమైన చర్యని అపుస్మ జిల్లా అధ్యక్షుడు కొల్లి నాగేశ్వరరావు, కార్యదర్శి కె.సాంబశివరావు, కోశాధికారి కె.దేవపాలనలు పేర్కొన్నారు. స్థానిక విలేకర్లతో ఆదివారం అపుస్మ జిల్లా నేతలు మాట్లాడుతూ అపుస్మ రాష్ట్ర నేతలు పుల్లయ్య, శ్రీనివాసరెడ్డిలపై విద్యార్థి సంఘాలు దాడికి పాల్పడాన్ని ఖండించారు.

**రెడ్డిగూడెంలో** ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ నాయకులపై దాడిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మైలవరం డివిజన్ అప్సా అధ్యక్షుడు మల్లిఖార్జునరెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక విలేకర్లతో ఆదివారం ఆయన మాట్లాడుతూ కర్నూలులో రెసిడెన్షియల్ పాఠశాలలో జరిగిన ఘటనలో గాయపడి మృతిచెందిన విద్యార్థికి సంతాపం తెలియజేయడానికి వెళ్లిన ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ నాయకులపై దాడిచేసి గాయపరచడం హేయమైన చర్యని, దాడిచేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డివిజన్ సెక్రటరీ సురేష్, కోశాధికారి శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

**రెడ్డిగూడెం:** పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కె. విజయబాబు పేర్కొన్నారు. మండలంలోని తాటిగూడెం నుంచి నరుకుళ్లపాడుకు వెళ్లే రహదారికి ఇరువైపులా వనం-మనం కార్యక్రమంలో భాగంగా డ్వాక్రా సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం మొక్కలు నాటారు. కార్యక్రమంలో రంగాపురం సర్పంచ్ అద్దేపల్లి జమలమ్మ, ఎంపీటీసీ సభ్యులు కొలుసు వెంకటేశ్వరమ్మ, నీటి సంఘం అధ్యక్షుడు పూర్ణచంద్రరావు, టీడీపీ నాయకులు పాతచాట, నర్సయ్య, ప్రసాద్, ఉయ్యూరు కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# నిరుపయోగంగా విద్యుత్ లైన్

● విరిగిపోయిన స్తంభాలు ● అపహరణకు గురవుతున్న వైర్లు ● రెండేళ్ల నుంచి పట్టించుకోని అధికారులు

**రెడ్డిగూడెం:** అత్యవసర సమయంలో విద్యుత్ సరఫరాను మళ్లించేందుకు కొత్తగా వేసిన విద్యుత్ లైన్ ట్రాన్స్‌కో అధికారుల నిర్లక్ష్యం కారణంగా వినియోగంలోకి రావడం లేదు. అత్యవసర సమయంలో రంగాపురం-నూజివీడు 132/33 కేవీ సబ్ స్టేషన్ నుంచి విద్యుత్ తీసుకునేందుకు విద్యుత్ లైన్ ఏర్పాటు చేశారు. అయితే లైన్‌కు సంబంధించిన ఖరీదైన విద్యుత్ తీగ అపహరణకు గురవుతుండటంతో లక్ష్యం నీరుగారిపోతోంది. మండలంలోని రంగాపురం 33/11కేవీ విద్యుత్ ఉపకేంద్రం నుంచి మైలవరం మండలం చంద్రాల అడ్డరోడ్డు వరకు రూ.15 లక్షల వ్యయంతో 33కేవీ విద్యుత్ లైన్ రెండేళ్ల క్రితం ఏర్పాటు చేశారు. ఈ లైన్ ప్రారంభం కాకముందే ముందే నాగులూరు, కీర్తిరాయనగూడెం మధ్య అక్కడక్కడ విద్యుత్‌స్తంభాలు విరిగి, తీగలు తెగిపోయాయి. ఇలా జరిగి నెలలు గడుస్తున్నప్పటికీ వాటిని పట్టించుకున్న నాథుడే కరువయ్యాడు. తెగిపోయిన తీగలు, విరిగిన విద్యుత్ స్తంభాలు విజయవాడ, విస్సన్నపేట ఆర్అండ్‌బీ రహదారి వెంట దర్శనమిస్తున్నా పట్టించుకోకపోవడం దురదృష్టకరం. అత్యవసర సమయంలో విద్యుత్ తీసుకునేందుకు ఉద్దేశించిన ఈ లైన్ నిర్మాణం పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

### 10 రోజుల్లో వినియోగంలోకి తెస్తాం

ఆర్ అండ్ బీ రోడ్డు విస్తరణ చేసిన సమయంలో లైన్‌కు సంబంధించిన స్తంభాలు విరిగిపోయాయి. దీనికి సంబంధించి నష్టపరిహారం కాంట్రాక్టర్ నుంచి ట్రాన్స్‌కో వసూలు చేసింది. విద్యుత్ తీగలు అపహరణకు గురైన మాట వాస్తవమే. విద్యుత్ లైన్ వేసిన తరువాత రెండు నెలల పాటు విద్యుత్ సరఫరా జరిగింది. మరో 10 రోజుల్లో మరమ్మతులు పూర్తి చేసి లైన్ వినియోగంలోకి తీసుకువస్తాం.
-ఏఈ ఆదాం షఫీ, రంగాపురం ట్రాన్స్‌కో ఏఈ


పైభాగం విరిగిన విద్యుత్ స్తంభం


స్తంభం పైకి పాకిన తీగెలు

## పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**జి.కొండూరు:** ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని మండల టీడీపీ నేతలు సూచించారు. టీడీపీ మండల ఉపాధ్యక్షుడు రామిశెట్టి శ్రీనివాసరావు ఇంటి ఆవరణలో ఆదివారం మునగపాడు గ్రామ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో చేయాల్సిన అభివృద్ధి పనులు, రైతుల అవసరాలు తదితర వాటిపై చర్చించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఉయ్యూరు వెంకట నరసింహారావు, జన్మభూమి కమిటీ మండల సభ్యుడు మంగలంపాటి వెంకటేశ్వరరావు, చల్లా ప్రభాకరరావు, రామిశెట్టి శ్రీనివాసరావు, గ్రామ అధ్యక్షుడు శివయ్య, సత్తు, శేషురెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా శ్రావణ సంబరాలు

**మైలవరం:** శ్రావణమాసం ముగింపు సందర్భంగా మైలవరం ప్రాంతంలో పలు చోట్ల మహిళలు ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. ద్వారకా తిరుమల దేవస్థానం దత్తత దేవాలయంలో కోట మహాలక్ష్మమ్మకు 808 బిందెలతో జలాభిషేకం చేశారు. స్థానిక శ్రీకృష్ణయాదవ సంఘ మహిళలు అమ్మవార్ల వేపచెట్లకు, సమీప ముత్యాలమ్మకు ఘనంగా పూజలు నిర్వహించారు. మేళతాళాలతో జరిగిన కార్యక్రమాల్లో మహిళలు, పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వర్షాలు సకాలంలో కురిసి పాడిపంటలతో అలరారాలని మొక్కుకున్నారు.

**రెడ్డిగూడెంలో** శ్రావణమాసం చివరి ఆదివారం మండల కేంద్రమైన రెడ్డిగూడెం, తాటిగూడెం గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో ముత్యాలమ్మకు ఘనంగా పూజలు నిర్వహించారు. సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలతో గ్రామం సుభిక్షంగా ఉండాలంటూ శ్రావణమాసంలో గ్రామదేవతలను పూజించడం ఆనవాయితీ. దీనిలో భాగంగా భక్తులు అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

# కాలుష్యానికి చెక్ చెబుదాం

● వినాయకుడి మట్టి బొమ్మల తయారీలో హేమంత్‌సాయికుమార్
● ఐదేళ్లుగా బొమ్మలు చేస్తూ అవగాహన కల్పించే యత్నం
● ఈ ఏడాది ఆరున్నర అడుగుల విగ్రహం తయారీ

**నున్న(విజయవాడ రూరల్):** వాతావరణం కలుషితం కాకుండా ఉండాలనే మట్టితో తయారు చేసిన గణేష్ విగ్రహాలనే వాడాలని ప్రభుత్వం, సామాజికవేత్తలు చెబుతున్నా వ్యాపారులు ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలనే విక్రయిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఒక కామర్స్ గ్రాడ్యుయేట్ ఐదేళ్లుగా మట్టితో వినాయకుడి బొమ్మలు చేసి చవితి నిర్వాహకులకు అవగాహన కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. మరో నెల రోజుల్లో ఇటలీకి ఉన్నత విద్యాభ్యాసం కోసం వెళ్తున్న విజయవాడ రూరల్ మండలం నున్నకు చెందిన బొమ్మిన హేమంత్ సాయికుమార్ స్వయంగా మట్టి విగ్రహాలను తయారు చేసి, రంగులు అద్ది కాలుష్యానికి చెక్ చెప్పేందుకు చవితి నిర్వాహకులకు ఉచితంగా అందజేస్తున్నారు. ఐదేళ్ల నుంచి హేమంత్ మట్టి విగ్రహాలను తయారు చేసి స్థానికులకు బహూకరిస్తున్నారు. గత ఏడాది రెండు అడుగుల విగ్రహాన్ని చేసి స్థానిక రవీంద్ర భారతి పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు అందచేశారు. ఈ ఏడాది రెండున్నర, ఆరున్నర అడుగుల విగ్రహాలను తయారు చేశారు. పూర్తిగా మట్టి, వరిగడ్డిని వినియోగించినట్లు హేమంత్ చెప్పారు. బొమ్మకు రంగులు వేసి షైనింగ్ వచ్చేందుకు కొబ్బరినూనె వాడుతున్నట్లు తెలిపారు. వృత్తిరీత్యా శాలివాహన కుటుంబంలో జన్మించిన హేమంత్ తండ్రి శ్రీనివాసరావు ప్రోత్సాహంతోనే మట్టి బొమ్మలను తయారు చేస్తున్నట్లు చెప్పాడు. సమాజాన్ని కాలుష్యం నుంచి కాపాడేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలంటాడు హేమంత్.


మట్టి విగ్రహానికి రంగులు వేస్తున్న బొమ్మిన హేమంత్ సాయికుమార్.

## 150 మంది విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

**మైలవరం:** పద్మశాలీ ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్, స్థానిక పద్మశాలీయ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం విద్యార్థులకు నోటుపుస్తకాలు పంపిణీ చేశారు. స్థానిక పద్మశాలీయ కల్యాణ మండపంలో రూ.25 వేలు విలువైన పుస్తకాలను 150 మంది విద్యార్థులకు అందజేశారు. మైలవరం ప్రాంతంలోని పద్మశాలీ విద్యార్థులకు ప్రతి ఏటా అందజేస్తున్నట్లే ఈ ఏడాది కూడా పుస్తకాలు పంపిణీ చేసినట్లు మైలవరం పద్మశాలీయ సేవాసంఘం ప్రధాన కార్యదర్శి గణపవరపు విష్ణు తెలిపారు.

# సబ్సిడీ రుణాలు.. యువతకు భరోసా

- కార్పొరేషన్ల ద్వారా మూడేళ్లలో రూ.3.22 కోట్లు అందజేత
- సబ్సిడీ రుణాలకు మంచి స్పందన
- డిపాజిట్ విషయంలో నిరుద్యోగుల పెదవివిరుపు
- డిఫాల్టర్స్ లేకుండా చూసేందుకే అంటున్న బ్యాంకర్లు

**జి.కొండూరు:** ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ల ద్వారా టీడీపీ ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ రుణాల ద్వారా నిరుద్యోగ యువతకు తమ కాళ్లపై తాము నిలబడే అవకాశం కల్పిస్తోంది. సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకొని పలువురు నిరుద్యోగులు యూనిట్లు స్థాపించి స్వశక్తితో జీవితంలో ఎదగడానికి కృషి చేస్తున్నారు.

మండలంలోని మూడేళ్లలో సుమారు 252 మంది లబ్ధిదారులకు రూ.3.22 కోట్ల సబ్సిడీ రుణాలు మంజూరయ్యాయి. ఎస్సీ కార్పొరేషన్ కింద మొత్తం 140 మందికి రూ.168.70 లక్షలు, ఎస్టీలకు 34 మందికి రూ.29.90 లక్షలు, బీసీలకు 60 మందికి రూ.1.80 కోట్లు, కాపులకు 16 మందికి రూ.19 లక్షలు, మైనార్టీలకు ఇద్దరికి రూ.4 లక్షలు రుణాలు అందాయి. మండలంలో ఉన్న సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (జి.కొండూరు, గంగినేనిపాలెం బ్రాంచ్‌లు), సప్తగిరి గ్రామీణ బ్యాంకు (జి.కొండూరు, వెల్లటూరు, కవులూరు బ్రాంచ్‌లు), ఆంధ్రా బ్యాంక్ కోడూరు, కేడీసీసీ బ్యాంకు జి.కొండూరు, యూనియన్ బ్యాంకు వెలగలేరు రుణాలను అందించాయి. కొన్ని చోట్ల బ్యాంకర్లు నిరుద్యోగ యువత నుంచి రుణ మొత్తంలోని సగం వారి బ్యాంకు ఖాతాల్లో డిపాజిట్ చేయాలని పట్టుపడుతున్నారు. అంటే లబ్ధిదారులు రూ.2 లక్షలు రుణం కోసం దరఖాస్తు పెట్టుకుంటే అందులో లబ్ధిదారుని వాటాగా రూ.10 వేలు మాత్రమే డిపాజిట్ చేయాలి. మిగిలిన రూ.90 వేలు బ్యాంకు రుణం, మరో రూ.లక్ష సబ్సిడీ కింద కార్పొరేషన్ నుంచి వస్తుంది. రెండేళ్లలో బ్యాంకర్లు పూర్తిగా సహకరించినా డిఫాల్టర్స్ పెరగడంతో బ్యాంకర్లు డిపాజిట్ కోసం పట్టుపడుతున్నారు. కార్పొరేషన్ కింద వచ్చే సబ్సిడీ మొత్తాన్నే లబ్ధిదారులకు ఇస్తున్నారు. అంటే నిరుద్యోగ యువతకు బ్యాంకుల నుంచి రావాల్సిన వాటా రుణం రావడం లేదు. ఇదేంటని బ్యాంకర్లను ప్రశ్నిస్తే సబ్సిడీపై రుణం పొందిన నిరుద్యోగులు సకాలంలో బకాయిలు చెల్లించడం లేదని బ్యాంకర్లు ఆవేదన చెందుతున్నారు. నిజంగా యూనిట్ ప్రారంభించి సవ్యంగా రుణం చెల్లించగలరని నమ్మకం ఉంటేనే తమ వంతు సాయం చేస్తున్నామని బ్యాంకర్లు చెబుతున్నారు. సబ్సిడీ రుణాలు ఇచ్చి యువతకు చేయూతనిచ్చి వారిని ఆర్థికంగా ఆదుకోవాలనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలంటే రుణాల పంపిణీ పారదర్శకంగా జరగాల్సిన అవసరం ఉంది. దీని కోసం బ్యాంకర్ల సహకారం అత్యవసరం.

**యూనిట్లపై పర్యవేక్షణ ఉండాలి**

సబ్సిడీ రుణం పొందిన యువత యూనిట్లు స్థాపిస్తున్నారో లేదో అధికారులు తెలుసుకోవాలి. యూనిట్లు స్థాపించిన వారు నెలా నెలా కిస్తీలు సవ్యంగా కట్టగలుగుతారు కనుక రుణం ఇవ్వడంతో పాటు యూనిట్లు స్థాపిస్తుంది లేనిది తెలుసుకోవాలి. యూనిట్ ప్రారంభించిన వారికే సబ్సిడీ విడుదల చేయాలి.

### కుటుంబ పోషణకు ఉపయోగపడుతోంది



ఎస్సీ కార్పొరేషన్ కింద రూ.1.20 లక్షలు రుణం పొందా. వాటితో గేదెను కొనుగోలు చేసుకున్నా. ఇప్పుడు కుటుంబ పోషణకు గేదె ఆధారంగా నిలిచింది. ప్రభుత్వానికి రుణపడి ఉంటా.

- మందా వెంకటేశ్వరరావు

### వస్త్ర దుకాణం ప్రారంభించా



కాపు కార్పొరేషన్ ద్వారా కాపు యువతకు సబ్సిడీ రుణాలు అందిస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు. కాపు కార్పొరేషన్ కింద వస్త్ర దుకాణం కోసం రూ.2 లక్షల రుణం పొందా. దుకాణం ప్రారంభించా.

- కుంటముక్కల అప్పారావు, వెల్లటూరు

### జీవాలు పెంచుతున్నా



బీసీ కార్పొరేషన్ ద్వారా రూ.లక్ష రుణం తీసుకుని జీవాలు పెంచుకుంటున్నా. సబ్సిడీ రుణం ఇచ్చి ఆదుకున్నందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు.

- సర్నాల వేణుగోపాలరావు

## దోమల నివారణపై అవగాహన



దోమల నివారణపై అవగాహన కల్పిస్తున్న స్వచ్ఛంద సంస్థ సభ్యులు

**రెడ్డిగూడెం:** ప్రపంచ దోమల నివారణ దినోత్సవం సందర్భంగా ఆదివారం రెడ్డిగూడెంలోని దళితవాడ కొత్త కాలనీలో పిల్లలతో ప్రదర్శన నిర్వహించి దోమల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. సోతిం డియా నాన్ గవర్నమెంట్ చారిటబుల్ ట్రస్ట్ జిల్లా సహాయ కార్యదర్శి, ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు చాట్ల విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కాలనీవాసులకు దోమల వలన వచ్చే నష్టాలు, జబ్బుల గురించి వివరించారు. ప్రపంచవ్యాప్తంగా దోమల బారిన పడి 10 లక్షల మంది చనిపోతున్నారని, భారతదేశంలో ప్రతి ఏడాది 4 కోట్ల మంది ప్రజలు ఈ సమస్యను ఎదుర్కొంటున్నారన్నారు. వర్షాకాలంలో ఈ సమస్య తీవ్రంగా ఉంటుందని మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, మెదడువాపు వంటి జబ్బులు ప్రాణాంతకంగా మారుతున్నాయన్నారు. దోమల నివారణకు పరిసరాల పరిశుభ్రత, దోమ తెరలు ఉపయోగించడం, మలమూత్ర విసర్జనలు ఆరుబయట చేయకుండా ఉండటం వంటి చర్యలు తీసుకోవాలన్నారు.

## పోలవరం సందర్శనకు రైతులు



పోలవరానికి తరలి వెళుతున్న రైతులు

**మైలవరం:** బహుళార్థక సాధక ప్రాజెక్టు పోలవరం, పట్టిసీమ ఎత్తిపోతల పథకాలను సందర్శనకు చంద్రాల, మైలవరం ప్రాంత రైతులు ఆదివారం తరలివెళ్లారు. టీడీపీ జిల్లా కార్యదర్శి రాయల లీలాప్రసాద్ ఆధ్వర్యంలో 200 మంది రైతులు 4 బస్సుల్లో ఉదయం బయలుదేరారు. నిర్మాణదశలో ఉన్న పోలవరం పనులు చురుగ్గా సాగుతున్నాయని, మెట్టప్రాంతానికి, కృష్ణాడెల్టాకు గోదావరి నీరు అందిస్తున్న పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని సందర్శించి అవగాహన కల్పించేందుకు మంత్రి ఉమా సూచనల మేరకు ప్రాజెక్టుల సందర్శనా యాత్రను చేపట్టినట్లు లీలాప్రసాద్ తెలిపారు.

## ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి



కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పోతురాజు ఏసుదాసు తదితరులు

**ఇబ్రహీంపట్నం:** మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 73వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆదివారం ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పోతురాజు ఏసుదాసు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ భారత ప్రధానిగా రాజీవ్ గాంధీ నూతన శాస్త్ర సాంకేతిక విప్లవానికి నాంది పలికారన్నారు. ముందు చూపుతో ఆనాడు ఆయన చేపట్టిన కార్యక్రమాలు నేడు భారతదేశం ప్రపంచ దేశాలకు దీటుగా ఎదిగేందుకు కారణమయ్యాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అక్కల నాగేంద్ర ప్రసాద్, గ్రామ అధ్యక్షుడు కరుకుమల్లి శ్రీనివాసరావు, బీసీ సెల్ అధ్యక్షుడు పల్లా ఏడుకొండలు, మైనార్టీ సెల్ నాయకులు ఎస్.ఎస్.పీరా, కొత్తా హరిబాబు పాల్గొన్నారు.

**మైలవరంలో** మాజీ ప్రధాని దివంగత రాజీవ్‌గాంధీ జయంతిని కాంగ్రెస్ పార్టీ స్థానిక కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. రాజీవ్ చిత్రపటానికి, కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కఠారి ఉమా మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ పరిపాలనాదక్షుడని, ఎన్నో సంస్కరణలు తెచ్చారని, 18 ఏళ్లకే ఓటు హక్కు, 5 అంచెల వ్యవస్థను ప్రవేశపెట్టారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాళ్ల సాంబయ్య, రామినేని, విష్ణు, మేలిమి, వీరంకి, తమ్మిశెట్టి, అన్నవరపు, పిట్టల, చల్లా, మసనం, తోట తిరుపతిరావు పాల్గొన్నారు.

## వినాయకుడి మట్టి ప్రతిమలు సిద్ధం

**మైలవరం:** మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా అందజేయనున్నట్లు అమరావతి మహిళా మండలి అధ్యక్షురాలు సీహెచ్ విజయలక్ష్మి తెలిపారు. అమరావతి మహిళా మండలి ఆధ్వర్యంలో 2118 మట్టి విగ్రహాలను సిద్ధం చేసి స్థానిక ఎస్ఎస్‌కే హైస్కూల్లో ఉంచినట్లు తెలిపారు. ఈ నెల 24న అన్ని ప్రాంతాల వారికి మట్టి వినాయక ప్రతిమలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

## చేతిపంపు బాగు చేయరూ

**జి.కొండూరు:** మండలంలోని చెవుటూరు గ్రామంలో ముస్లిం బజారులో జాతీయ రహదారి పక్కనే పిచ్చి మొక్కల్లో ఉన్న చేతి పంపు కొంత కాలం క్రితం మరమ్మతులకు గురైంది. అయితే చేతిపంపును బాగు చేయకుండా అలా వదిలేయడంతో దాని చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగాయి. నీటి అవసరాలు తీర్చేందుకు ఉన్న ఒక్క చేతి పంపు మరమ్మతులకు గురైందని, దానిని వెంటనే బాగు చేయాలని ముస్లిం బజారు వాసులు కోరుతున్నారు.



చెవుటూరులో మరమ్మతులకు గురైన చేతి పంపు

## మైలవరం ఆసుపత్రి చైర్మన్‌గా వెంకటేశ్వరరావు



**మైలవరం:** ఏపీ వైద్య విధాన పరిషత్ మైలవరం ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా గొల్లపూడి వెంకటేశ్వరరావు నియమితులయ్యారు. గొల్లపూడి గ్రామంలో శనివారం రాత్రి జరిగిన నియోజకవర్గ టీడీపీ సమన్వయ కమిటీ సమావేశంలో మంత్రి ఉమా ఆసుపత్రి కమిటీ చైర్మన్‌గా గొల్లపూడి పేరును వెల్లడించారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ పదవి మూడున్నర ఏళ్లుగా ఖాళీగా ఉంటోంది. ఎట్టకేలకు చైర్మన్‌ను ఎంపిక చేశారు. పదవీ ప్రమాణ స్వీకారోత్సవానికి సన్నాహాలు జరుగుతున్నట్లు సమాచారం. సెప్టెంబర్‌లో జరిగే ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా చైర్మన్, పాలకవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేపట్టనున్నట్లు చెబుతున్నారు. ఇంకా పూర్తిస్థాయి పాలకవర్గ సభ్యుల పేర్లు ప్రకటించాల్సి ఉంది. గొల్లపూడి వెంకటేశ్వరరావు మొర్సుమిల్లి పీఏసీఎస్ అధ్యక్షుడిగా, టీడీపీ వాణిజ్య విభాగంలో కార్యదర్శిగా, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడిగా, ప్రస్తుతం మైలవరం 18వ వార్డు సభ్యుడిగా కొనసాగుతున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించ తలపెట్టిన అమరావతి - అనంతపురం ఎక్స్‌ప్రెస్ హైవే బాలారిష్టాలను ఎదుర్కొంటోంది. పరిహారంపై రైతులు పట్టు పట్టడం.. బృందాలను అడ్డగిస్తుండడంతో అధికార యంత్రాంగం తాత్కాలికంగా సర్వే నిలిపివేసింది. మరోవైపు భూ సేకరణ ఏ చట్టానికి లోబడి చేయాలో స్పష్టత లేకపోవడంతో కేంద్ర నిర్ణయం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎదురుచూస్తోంది.



# పరిహారంపై పట్టు!

- నిలిచిన ఎక్స్‌ప్రెస్ వే సర్వే
- బృందాలను అడ్డగిస్తున్న రైతులు
- 91 కిలోమీటర్లలో 34.5 సర్వే పూర్తి
- నష్టపరిహారంపై స్పష్టత ఇవ్వాలని కోరుతోన్న రైతులు
- భూసేకరణకు ఎన్‌హెచ్ చట్టమా... 2013 చట్టమా?
- స్పష్టత కోసం ఎదురు చూస్తున్న జిల్లా యంత్రాంగం

**ఆంధ్రజ్యోతి, గుంటూరు:** అమరావతి - అనంతపురం ఎక్స్‌ప్రెస్ హైవే భూసేకరణలో ప్రాథమిక ప్రక్రియ అయిన సర్వే పనులు గుంటూరు జిల్లాలో నిలిచిపోయాయి. సర్వేకు వెళుతున్న బృందాలను రైతులు అడ్డగిస్తూ నష్టపరిహారం తేల్చాల్సిందిగా కోరుతుండటంతో అధికార యంత్రాంగం తాత్కాలికంగా సర్వే నిలిపేసింది. మరోవైపు భూసేకరణ నేషనల్ హైవే యాక్టు ప్రకారం చేపట్టాలా లేక 2013 భూసేకరణ చట్టం కింద సేకరించాలనే దానిపై స్పష్టత లేకపోవడంతో కేంద్ర ప్రభుత్వం నిర్ణయం కోసం ఎదురు చూస్తోంది. జిల్లాలో సుమారు 91 కిలోమీటర్ల పొడవున ఎక్స్‌ప్రెస్ హైవే కోసం భూములను సేకరించాల్సి ఉండగా ఇప్పటివరకు 34.5 కిలోమీటర్ల పొడవునా సర్వే పూర్తి అయింది. మరో 56 కిలోమీటర్ల మేరకు పెగ్ మార్కింగ్ చేసిన భూములను సర్వే చేయాల్సి ఉంది. ప్రధానంగా ఈ భూములు తాడికొండ, మేడికొండూరు, ఫిరంగిపురం మండలాల్లో ఎక్కువగా ఉన్నట్లు సర్వే విభాగం అధికారులు తెలిపారు.

**హైవే రూపం ఇదీ..**

రాయలసీమ ప్రాంతాన్ని అమరావతి రాజధాని నగరంతో అనుసంధానం చేసేందుకు 598.78 కిలోమీటర్ల పొడవునా నాలుగు, ఆరువరుసల ఎక్స్‌ప్రెస్ వే నిర్మించేందుకు కేంద్రం అంగీకారం తెలిపింది. ఇందుకోసం రూ.27,635 కోట్ల నిధులు అవసరమౌతాయని ప్రాథమికంగా అంచనా వేశారు. 120 కిలోమీటర్ల మేరకు వాహనాల వేగాన్ని తట్టుకొనేలా డిజైన్‌లు రూపొందించారు. అనంతపురం నుంచి అమరావతి వరకు నేరుగా ఈ రోడ్డు ఉంటుంది. కర్నూలు, కడప జిల్లాలకు కూడా కనెక్టివిటీని కల్పించేందుకు నాలుగు వరసల రహదారులను నిర్మిస్తారు. గిద్దలూరు వద్ద నుంచి అమరావతి వరకు ఈ రోడ్డు ఆరు వరసలుగా ఉంటుంది. జిల్లాలో నూజెండ్ల, వినుకొండ, చిలకలూరిపేట, నాదెండ్ల, మేడికొండూరు, ఫిరంగిపురం, తాడికొండ, తుళ్లూరు మండలాల మీదగా రోడ్డు నిర్మాణం ఎలైన్‌మెంట్ చేశారు. డిజైన్ ప్రకారం పెగ్ మార్కింగ్ పూర్తి చేసిన రెవెన్యూ శాఖ ఆ వెంటనే భూముల సర్వే ప్రారంభించింది. నూజెండ్ల, వినుకొండ, నాదెండ్ల మండలాల్లో సర్వేని పూర్తి చేశారు. మొత్తం 1,500 ఎకరాల్లో సర్వే జరిగినట్లు జాయింట్ కలెక్టర్ కృతిక శుక్ల తెలిపారు. సర్వే సమయంలో నష్టపరిహారం గురించి రైతులు ప్రశ్నిస్తోన్నందున తాడికొండ నుంచి చిలకలూరిపేట వరకు సర్వేని నిలిపేశారు.

**నష్ట పరిహారంపై ...**

ప్రధానంగా తాడికొండ, మేడికొండూరు, ఫిరంగిపురం, చిలకలూరిపేటల్లో భూముల ధరలు అధికంగా ఉన్నాయి. కొన్ని చోట్ల ఎకరం రూ.కోటికి పైగానే ఉన్నది. ఈ నేపథ్యంలో రైతులు ప్రభుత్వం చెల్లించే నష్టపరిహారం ఎంతో చెప్పాల్సిందిగా ఏ పట్టుబడుతున్నారు. తాడికొండ మండలంలోని అన్ని పార్టీల రైతులు ఏకమై నిరసన కార్యక్రమాలు కూడా నిర్వహించారు. సహజంగా భూముల రిజిస్ట్రేషన్ విలువకు మూడు రెట్లకు తగ్గకుండా నష్టపరిహారం అందుతుంది. అయితే రైతులు రాజధాని ప్యాకేజ్‌ని కోరుతూ ఆందోళనలను నిర్వహిస్తోండటంతో సర్వేని నిలిపేశారు. జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ నుంచి ఇంకా నోటిఫికేషన్ కూడా రాని కారణంగా ఈ నిర్ణయాన్ని తీసుకొన్నట్లు అధికారులు తెలిపారు. భూములను ఏ చట్టం కింద సేకరించాలో తెలియని పరిస్థితి నెలకొన్నది. జాతీయ రహదారుల నిర్మాణం కోసం ప్రత్యేకంగా యాక్టు ఉన్నది. అలానే 2013లో యూపీయే ప్రభుత్వం మరో భూసేకరణ చట్టాన్ని తీసుకొచ్చింది. ఈ రెండింటిలో ఏ చట్టాన్ని అమలు చేయాలో తెలియక కేంద్ర నిర్ణయం కోసం అధికారులు లేఖలు రాశారు. కేంద్రం నుంచి స్పష్టత వచ్చాకే ముందుకు వెళతామని జిల్లా అధికారులు తెలిపారు.

# భూ సేకరణ పునరావాస కార్యాలయం ప్రారంభం



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

**ఆంధ్రజ్యోతి, విజయవాడ:** విజయవాడ ప్రభుత్వ ఆతిథి గృహ ప్రాంగణంలో ఆదివారం భూ సేకరణ పునరావాస కార్యాలయాన్ని ప్రారంభించారు. కలెక్టర్ లక్ష్మీకాంతం, సంస్థ ప్రిసైడింగ్ అధికారి, రిటైర్డ్ జడ్జి జగన్నాథం, విజయవాడ ఆర్డీవో ఎన్ హరీష్, అర్బన్ తహసీల్దార్ ఆర్.శివరావు, డిప్యూటీ కలెక్టర్ శారద, ఆర్ అండ్ బి ఈఈ ఏఎల్ మాధవస్వరూప్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీకాంతం మాట్లాడుతూ, నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాల పరిధిలో భూ సమస్యలను పరిష్కరించడానికి ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. 2013 భూ సేకరణ చట్టం మేరకు అవార్డులు పాస్ అయిన తరువాత సివిల్ కోర్టులకు అధికారాలు ఉండవని స్పష్టం చేశారు. టైటిల్, పరిహారం చెల్లింపు తదితర విషయాలలో ఏవైనా వివాదాలు ఉన్నట్టయితే వాటిని ఈ కార్యాలయం ద్వారా మాత్రమే పరిష్కరించుకోవడానికి వీలుంటుందని తెలిపారు. సంస్థ ప్రిసైడింగ్ అధికారి అటు ప్రభుత్వానికి, ఇటు రైతులకు అనుసంధానంగా వ్యవహరిస్తారని, భూములు, భవన యజమానులకు నష్టం వాటిల్లకుండా చట్టం మేరకు తీర్పులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అమరావతి, విజయవాడ పరిసర ప్రాంతాలలో అభివృద్ధి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. కొత్త రోడ్ల నిర్మాణం, రహదారుల విస్తరణ ఇంకా పలు పనులను చేపట్టడానికి భూమి అవసరం ఉందని తెలిపారు. భూ సేకరణకు సంబంధించి యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలకు ఈ సంస్థ చక్కటి పరిష్కార వేదికగా నిలుస్తుందని తెలిపారు. ప్రిసైడింగ్ అధికారి చక్కని సూచనలు, సలహాలు కూడా ఇవ్వనున్నారని తెలిపారు.

# సకాలంలో గుర్తిస్తే చిన్నపిల్లల్లో గుండెజబ్బుల నివారణ

**డాక్టర్ ఎన్.శ్రీనాథ్‌రెడ్డి**



ప్రసంగిస్తున్న శ్రీనాథ్‌రెడ్డి



సదస్సుకు హాజరైన చిన్నపిల్లల వైద్య నిపుణులు

**విజయవాడ (లబ్బీపేట) :** చిన్నపిల్లల్లో గుండె సంబంధిత వ్యాధులను సకాలంలో గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని ప్రముఖ చిన్నపిల్లల గుండె వైద్య నిపుణుడు ఎన్.శ్రీనాథ్‌రెడ్డి అన్నారు. డాక్టర్ రమేష్ హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో హోటల్ గేట్‌వేలో ఆదివారం కృష్ణా, గుంటూరు, ప్రకాశం, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన చిన్నపిల్లల వైద్య నిపుణులతో చిన్న పిల్లల గుండె సమస్యలపై అవగాహన సదస్సు (కంటిన్యూ మెడికల్ ఎడ్యుకేషన్) జరిగింది. ఈ సదస్సులో డాక్టర్ శ్రీనాథ్‌రెడ్డితో పాటు కొచ్చికి చెందిన వైద్యులు మహేష్, ఎడ్విన్, ముంబాయికి చెందిన శ్రీనివాస్‌లు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నపిల్లల్లో పుట్టుకతో వచ్చే గుండె సమస్యలు ముందే గుర్తిస్తే ప్రస్తుతం సరికొత్త వైద్య విధానాల ద్వారా పూర్తిగా తగ్గించవచ్చని తెలిపారు. భారతదేశంలో లక్షల మంది చిన్నారులు గుండె సమస్యల బారిన పడుతున్నారని ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి సంవత్సరం పది వేల మంది చిన్నారులు గుండె సంబంధిత వ్యాధులకు గురవుతున్నారని, వారిలో కేవలం 2500 మందికి మాత్రమే ఆపరేషన్‌లు చేస్తున్నా మిగిలిన వారిని సరైన సమయంలో గుర్తించలేకపోవడం జరుగుతోందన్నారు. చిన్నారుల్లో ఆయాసం, పాలు సరిగ్గా తాగకపోవడం, బరువు పెరగటం, నీలంగా మారడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. గర్భిణీ సమయంలో స్కానింగ్ పరిక్షల్లో శిశువుకు గుండె సంబంధిత వ్యాధులను కూడా గుర్తిస్తే ముందుగా వైద్యం అందించటం ద్వారా సమస్యలను నివారించవచ్చని తెలిపారు. అనంతరం రమేష్ హాస్పటల్స్ ఎండీ డాక్టర్ రమేష్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుంచి నుంచి తమ ఆసుపత్రిలో దాదాపు వెయ్యి వరకు చిన్నపిల్లలకు వివిధ గుండె సమస్యలపై చికిత్స అందించటం జరిగిందని, వీటిలో 80 శాతం కేసులు ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం అందించినట్టు తెలిపారు. ముందుగానే తల్లిదండ్రులు, డాక్టర్స్ చిన్నారులలో సంభవించే గుండె సమస్యలను గుర్తించినట్లయితే ఎంత క్లిష్టమైన జబ్బునైనా నిర్మూలించవచ్చని తెలిపారు. ఈ సదస్సులో నాలుగు జిల్లాల డాక్టర్లు పాల్గొన్నారు.

# సాంకేతికతపై పట్టు తప్పనిసరి

- డాక్టర్ సుబ్బారావు సూచన
- ముగిసిన ఏపీ ఎసికాన్ వార్షిక సదస్సు
- క్విజ్‌లో జీఎంసీకి ద్వితీయ స్థానం
- పోస్టర్ ప్రజెంటేషన్‌లో కేజీహెచ్ విజేత
- వచ్చే ఏడాది కడపలో రాష్ట్ర సదస్సు



బహుమతులు అందజేస్తున్న ప్రొఫెసర్లు సుబ్బారావు, భాస్కరావు, త్రిమూర్తిరావు

**గుంటూరు (మెడికల్):** వైద్య రంగంలో చోటు చేసుకుంటున్న నూతన శస్త్రచికిత్స పద్ధతులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై వైద్య నిపుణులు అవగాహన పెంచుకోవాలని గుంటూరు వైద్య కళాశాల ప్రిన్సిపాల్, సదస్సు ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ జి.సుబ్బారావు సూచించారు. గుంటూరు వైద్య కళాశాల జింకానా ఆడిటోరియంలో జరుగుతున్న భారతీయ శస్త్రచికిత్స వైద్యనిపుణుల సంఘం (ఏఎస్ఐ) ఆంధ్రప్రదేశ్ శాఖ వార్షిక సదస్సులో ఆదివారం జరిగిన ముగింపు సభలో ఆయన ప్రసంగించారు. మూడు రోజుల సదస్సుకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో వైద్యనిపుణులు హాజరయ్యారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రసిద్ధి చెందిన సర్జన్లు ఈ సదస్సులో వివరించిన అంశాలు, నేర్పిన శస్త్రచికిత్సలు పీజీ విద్యార్థులకు ఎంతగానో ప్రయోజనం కలిగిస్తుందని డాక్టర్ సుబ్బారావు అభిప్రాయం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సదస్సు నిర్వాహణ కమిటీ సభ్యులు డాక్టర్ నూతలపాటి శ్రీనివాసరావు, డాక్టర్ టి.వాసుకిషోర్, డాక్టర్ అత్తోట సతీష్‌బాబు, డాక్టర్ ఉమాశంకర్, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గన్నీ భాస్కరరావు తదితరులు ప్రసంగించారు.

### రాష్ట్ర అధ్యక్షుడిగా త్రిమూర్తిరావు..

భారతీయ శస్త్రచికిత్స వైద్యనిపుణుల సంఘం (ఏఎస్ఐ) ఆంధ్రప్రదేశ్ శాఖ నూతన అధ్యక్షుడుగా డాక్టర్ ఏ త్రిమూర్తిరావు ఎన్నికయ్యారు. ఆదివారం సంఘం రాష్ట్ర నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. ప్రస్తుత ఏపీ చాప్టర్ అధ్యక్షుడు డాక్టర్ జి.భాస్కరరావు పదవీకాలం ముగిసింది. డాక్టర్ కేఆర్‌సీ నాయుడు ప్రెసిడెంట్ ఎలెక్ట్‌గా ఎంపికయ్యారు. భారతీయ శస్త్ర చికిత్స వైద్యనిపుణుల సంఘం ఏపీ శాఖ 41వ వార్షిక సదస్సు వచ్చే ఏడాది కడపలో జరుగుతుందని ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ సుబ్బారావు ప్రకటించారు.

### క్విజ్‌లో జీఎంసీకి ద్వితీయ స్థానం..

పీజీ విద్యార్థులకు నిర్వహించిన క్విజ్ పోటీల్లో రంగరాయ మెడికల్ కళాశాల (కాకినాడ) టీమ్స్ విన్నర్స్‌గా నిలిచింది. గుంటూరు వైద్య కళాశాల రన్నర్స్‌గా రెండో స్థానంలో నిలిచింది. పీజీ పోస్టర్ ప్రజెంటేషన్ విభాగంలో మొత్తం 80 పేపర్లు రాగా, ఇందులో ఆంధ్ర మెడికల్ కాలేజ్ (విశాఖపట్నం)కు చెందిన డాక్టర్ దీపిక సమర్పించిన పోస్టర్ బెస్ట్ పోస్టర్‌గా ఎంపికైంది. ఎన్నారై మెడికల్ కాలేజీ (గుంటూరు)కు చెందిన పీజీ డాక్టర్ హుస్సేన్ సమర్పించిన పోస్టర్ ద్వితీయ బహుమతికి ఎంపికైంది. వ్యాఘ్రేశ్వరుడు బెస్ట్ పేపర్ అవార్డుకు స్విమ్స్ (తిరుపతి)కి చెందిన డాక్టర్ నితీష్ ఎంపికయ్యారు. ఏఎస్ఐ రాష్ట్ర విభాగంలో ఉత్తమ శాఖగా కర్నూలు ఎంపికైంది. ఆ శాఖ తరపున డాక్టర్ రామ్మోహన్ అవార్డు అందుకున్నారు.

### ఆసక్తికరంగా లైవ్ వర్క్‌షాప్..

చివరి రోజు ఆదివారం లైవ్ సర్జికల్ వర్క్‌షాప్ హైలైట్‌గా నిలిచింది. ప్రభుత్వాస్పత్రిలో నిర్వహించిన పలు శస్త్రచికిత్సలను వైద్య కళాశాలలోని ఆడిటోరియంలో భారీ స్క్రీన్‌లపై ప్రత్యక్ష ప్రసారం చేశారు. ల్యాప్రోస్కోపీ శస్త్రచికిత్సలు నిర్వహించిన వైద్యనిపుణులు.. ఆపరేషన్ చేస్తూనే ఆడిటోరియంలో వాటిని తిలకిస్తూ వైద్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. కొలిసిస్టెక్టమీ, పాంక్రియాటిక్ సర్జరీ, రొమ్ము కేన్సర్, పైల్స్ ఆపరేషన్, బేరియాట్రిక్ సర్జరీ వంటి పలు రకాల శస్త్రచికిత్సలు నిర్వహించారు. జింకానా ఆడిటోరియంలో డాక్టర్ ఉమాశంకర్ సంధానకర్తగా వ్యవహరించారు. సాంకేతిక సమస్యలతో స్క్రీన్‌పై ఆపరేషన్ దృశ్యాలు కొద్ది సేపు కనిపించకపోవడంతో తిలకిస్తున్న వైద్యులు అసౌకర్యానికి గురయ్యారు.



ఆడిటోరియంలో ఆపరేషన్ ప్రత్యక్ష ప్రసారం

# పనిభారం తగ్గించాలి



సమావేశంలో మాట్లాడుతున్న సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వైవీడీ ప్రసాద్

## పంచాయతీ కార్యదర్శుల సంఘం డిమాండ్

**మంగళగిరి:** రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న కార్యదర్శులపై పనిభారం తగ్గించి, వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వైవీడీ ప్రసాద్ డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ పంచాయతీ కార్యదర్శుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం మంగళగిరిలోని హోటల్ సరిగమలో ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి ప్రసాద్ అధ్యక్షత వహించి ప్రసంగించారు. పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతులు కల్పించాలని, అధికారుల వేధింపులు ఆపాలని, బయోమెట్రిక్ విధానం సరికాదని, పలు అంశాలపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఇక నుంచి రాష్ట్ర పంచాయతీలలో కార్యదర్శులుగా పనిచేస్తున్న అన్ని క్యాడర్లు, సంఘాలకు సంబంధించి ఒకే యూనియన్‌గా రాష్ట్ర ఆంధ్రప్రదేశ్ కార్యదర్శుల సంఘంగా ఏర్పాటు కావాలని సమావేశంలో నిర్ణయించారు. సమస్యలను వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని తీర్మానించారు. సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.జనార్ధనరెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు కే శ్రీనివాసరావు, నేతలు జీటీవీ రమణ, గల్లా అమరేష్, వివిధ జిల్లాల నుంచి వచ్చిన ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం దృష్టికి ఉద్యోగుల సమస్యలు

- ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు



మాట్లాడుతున్న బొప్పరాజు వెంకటేశ్వర్లు

**గుంటూరు(విద్య):** రాష్ట్రంలో పంచాయితీరాజ్ ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేలా కృషి చేస్తామని ఏపీజేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఆదివారం రెవెన్యూ కల్యాణ మండపంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయితీరాజ్ మినిస్ట్రీరియల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గ ఎన్నికలు సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. హెడ్‌ఆఫ్‌ది డిపార్టుమెంట్ పదోన్నతులు, బదిలీలు 121/2 కోటా కింద సబార్డినేట్ ఆఫీసుల నుంచి పదోన్నతులు వచ్చేలా కృషి చేస్తామని తెలిపారు. ఉద్యోగులు బాధ్యతగా పనిచేసి హక్కుల కోసం పోరాటాలు చేయాలన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా ఎ.వెంకటస్వామి(ప్రకాశం), కార్యదర్శిగా ఎస్‌కె నబి అహ్మద్(పశ్చిమగోదావరి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కె భీమాలింగేశ్వరరావు(కర్నూలు), కె శ్రీనివాసరావు(గుంటూరు) ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ ఎన్నికను ఏపీజేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఫణిపేర్రాజు పర్యవేక్షించారు. నూతన కార్యవర్గం ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. సెప్టెంబరు ఒకటిన తలపెట్టిన మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఏపీజే ఏసీ అమరావతి సంఘం నాయకులు జయధీర్, శ్రీరాములు, కేశవనాయుడు, సంగీతరావు, బ్రహ్మయ్య, రమేష్, నాగేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

# అక్షయపాత్ర సేవలు అభినందనీయం

## హైదరాబాద్ ఐటీ ఉద్యోగులు

**తుళ్లూరు:** అక్షయపాత్ర సేవలు ప్రశంసనీయమని హైద్రాబాద్‌కు చెందిన ఐటీ ఉద్యోగులు పేర్కొన్నారు. మధ్యాహ్న భోజనం పథకంతో ప్రభుత్వ పాఠశాలలకు, ఎన్టీఆర్ క్యాంటీన్లకు రాజధానిలో ఆహార పదార్థాలను సేవా దృక్పథంతో పంపిణీ చేస్తున్న అక్షయపాత్ర పౌండేషన్ వారిని కొనియాడారు. లింగాయపాలెం చీరల కంపెనీలో ఏర్పాటు చేసిన అక్షయపాత్ర వంటశాలను ఆదివారం వారు సందర్శించారు. అందులో కూరగాయలు కడగటం, కోయటం, పాత్రలు కడగటం వంటి పనులను నిర్వహించారు. అత్యాదునికమైన పద్ధతులు అవలంబిస్తూ ఆహారపదార్థాలు రుచికరంగా వండి అందిస్తున్న అక్షయపాత్రను అభినందించారు. కార్యక్రమంలో అక్షయపాత్ర హైద్రాబాద్ ఈవెంటు కోఆర్డినేటర్ లీలాసుజిత, సెక్రటరీ రాఘవేంద్రరావు, లింగాయాలెం అక్షయపాత్ర కోఆర్డినేటర్ ప్రతీప్, పాల్గొన్నారు.



వంట శాలలో కూరగాయాలు కడుగుతున్న ఐటీ ఉద్యోగులు

# ప్రశంసలు అందుకున్న పరిశోధన పత్రం

**గుంటూరు (మెడికల్):** టైఫాయిడ్ జ్వరాల చికిత్సకు వినియోగించే యాంటీబయోటిక్ మందులు రోగులపై అంతగా ప్రభావం చూపలే కపోతున్నట్లు ఇన్‌ఫెక్షన్స్ వ్యాధుల వైద్య నిపుణులు కే కళ్యాణ్‌చక్రవర్తి తెలిపారు. ఆగస్టు 15 నుంచి 17 వరకు మలేషి యా రాజధాని కౌలాలంపూర్‌లో జరిగిన అంతర్జాతీయ ఇన్‌ఫెక్షన్ల సదస్సుకు ఆయన హాజరయ్యారు. ఈ సదస్సులో ఇన్‌ఫెక్షన్లపై తాను చేసిన అధ్యయనంపై పరిశోధన పత్రం ఆయన సమర్పించారు. ఇది వైద్యనిపుణుల ప్రశంసలు అందుకుంది. సదస్సు ముగించుకొని నగరానికి వచ్చిన డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి తన పరిశోధన పత్రం విశేషాలను వివరించారు. అంతర్జాతీయ స్థాయిలో నాలుగేళ్ల కిందట 15-20 శాతం వరకు టైఫాయిడ్‌కు యాంటీబయోటిక్ రెస్టిస్టెన్స్ (నిరోధకత) ఉందని, ఇప్పుడు అది 40-50 శాతానికి పెరిగిందని ఆయన చెప్పారు. కొన్నిరకాల యాంటీబయోటిక్ మందుల సంపూర్ణంగా పని చేయకపోవచ్చని తమ విస్తృత పరిశోధనలో తేలిందన్నారు. సరైన పద్ధతిలో వ్యాధి నిర్ధారణ చేయకపోవడం, యాంటీబయోటిక్ నిరోధక శక్తిని అంచనా వేసే ప్రక్రియను సరిగా పాటించకపోవడం కూడా ఇందుకు ముఖ్య కారణమని డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి తెలిపారు. ప్రతి ఆరునెలలకు ఒకసారి ఆయా ప్రాంతాలకు సంబంధించిన యాంటీ బయోటిక్ మందుల నిరోధకశక్తిని అంచనా వేసే 'యాంటీ బయోగ్రామ్' ప్రక్రియను ప్రారంభించాలని కౌలాలంపూర్ సదస్సు పిలుపునిచ్చినట్లు ఆయన తెలిపారు. దీనివల్ల ఆయా ప్రాంతాల్లో ప్రజలకు వ్యాపించే ఇన్‌ఫెక్షన్లకు ఏ మందులు పని చేస్తున్నాయో తెలుసుకోవచ్చని ఆయన వివరించారు.



డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి

# అక్కడ స్వైన్ ఫ్లూ.. ఇక్కడ అప్రమత్తం

- హైదరాబాద్‌కు-విజయవాడకు రాకపోకలే కారణం
- గమనిస్తున్నామన్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ
- పాముల్లంక, తునికిపాడులలో వైరల్ జ్వరాలు

**ఆంధ్రజ్యోతి, విజయవాడ:** హైదరాబాద్‌లో స్వైన్ ఫ్లూ బాధితులు ఎక్కువగా ఉన్నట్టు వస్తున్న సమాచారంతో విజయవాడతోపాటు జిల్లాలో అప్రమత్త మయ్యారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కూడా ఆస్పత్రుల నుంచి ఎప్పటికప్పుడు సమాచారం సేకరిస్తోంది. హైదరాబాద్‌లో గత మూడు వారాలుగా స్వైన్ ఫ్లూ లక్షణాలతో ఆస్పత్రులలో చేరేవారి సంఖ్య పెరుగుతోంది. వీరి నుంచి శాంపిల్స్ సేకరించి లేబొరేటరికీ పంపించారు. ఇంత పెద్ద సంఖ్యలో రోగులు రావడం ఆందోళన కలిగిస్తోందని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు చెబుతున్నారు. స్వైన్ ఫ్లూ గాలి ద్వారా ఇతరులకు సోకుతుంది. హైదరాబాద్- విజయవాడల మధ్య నిత్యం అనేక వేల మంది ప్రయాణిస్తుంటారు. దీంతో స్వైన్ ఫ్లూ ఉన్న వ్యక్తులు దగ్గినా, తుమ్మినా వైరస్ ఎదుటి వారికి వ్యాప్తి చెందే అవకాశం ఉంది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టివిఎస్ఎన్ శాస్త్రి ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ, హైదరాబాద్‌లో స్వైన్‌ఫ్లూ ఎక్కువగా ఉందన్న సమాచారం తమ వద్ద కూడా ఉందని తెలిపారు. అయితే చలి బాగా ఉన్న సమయంలో ఈ వైరస్ బాగా వ్యాప్తి చెందే అవకాశం ఉందని, అయినా హైదరాబాద్- విజయవాడల మధ్య రాకపోకలు ఎక్కువగా ఉండడంతో ఎక్కడైనా స్వైన్ ఫ్లూ లక్షణాలతో ఎవరైనా చేరినట్లయితే వెంటనే తమకు సమాచారం అందించాలని ఉత్తర్వులు ఇచ్చామని స్పష్టం చేశారు. దగ్గు, జ్వరం, గొంతు నొప్పి, మొద్దుబారిన ముక్కు, ఒళ్ళునొప్పులు, చలి, జ్వరం, వణుకు, తలనొప్పిలతో ఆస్పత్రులకు వచ్చే రోగులను నిశితంగా పరిశీలించాల్సి ఉందని తెలిపారు.

తోట్ల వల్లూరు మండలం పాముల్లంకలో ఎక్కువమందికి జ్వరాలు సోకాయి.



వీరిలో ఐదుగురిని మెరుగైన వైద్యం కోసం విజయవాడ జీజీహెచ్‌కు తరలించారు. గంపలగూడెం వద్ద తునికిపాడులో వైరల్ జ్వరాలు ఎక్కువగా ఉన్నాయని చెబుతున్నారు. జ్వరాల పరిస్థితిపై ఉన్నతాధికారులు సమీక్షిస్తున్నారు.

# పీఆర్సీ అరియర్స్ చెల్లించాలి

- యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ డిమాండ్

**విజయవాడ సెంట్రల్:** స్వయంపోషక స్వతంత్ర పాఠశాలల చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు బకాయి ఉన్న 10 నెలల పీఆర్‌సీ ఆరియర్స్ వెంటనే చెల్లించాలని, పెన్షనర్లకు అదనపు పెన్షన్ మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) రాష్ట్ర మధ్యంతర కౌన్సిల్ సమావేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఆదివారం గవర్నర్‌పేటలోని యూటీఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో అధ్యక్షుడు ఐ. వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర జనరల్ సెక్రటరీ పి.బాబురెడ్డి మాట్లాడుతూ 2018 జూలై నుంచి 11వ పీఆర్‌సీ అమలు చేయాల్సిన నేపథ్యంలో 10వ పీఆర్‌సీ అరియర్స్ వెంటనే చెల్లించాలన్నారు. సీసీఎస్ రద్దు కోరుతూ సెప్టెంబర్ 1వ తేదీన జరగనున్న మిలియన్ మార్చ్‌ని జయప్రదం చేయాలని కోరారు. మధ్యంతర కౌన్సిల్ కార్యదర్శి నివేదికను ప్రధాన కార్యదర్శి బాబురెడ్డి ప్రవేశపెట్టగా కౌన్సిల్ సభ్యులు చర్చించి ఆమోదించారు.




యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ప్రసంగిస్తున్న ప్రధాన కార్యదర్శి పి.బాబురెడ్డి. హాజరైన ఉపాధ్యాయులు, సభ్యులు

విద్యా ముసాయిదా చట్టం-2017 వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా సదస్సులు నిర్వహించాలని, ఎస్‌టీఎఫ్‌ల పిలుపుమేరకు మహిళలు వినియోగించే నాప్‌కిన్స్‌పై వేసిన జీఎస్‌టి పన్ను రద్దు చేయాలని కోరుతూ మహిళలు, బాలికలు ఆగస్టు 31న జిల్లా, డివిజన్ కేంద్రాలలో ర్యాలీలు, ధర్నాలు నిర్వహించాలని కౌన్సిల్ పిలుపునిచ్చింది. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు వై. శ్రీనివాసరెడ్డి, బొడ్డు నాగేశ్వరరావు, రాము సూర్యారావు, యూటీఎఫ్ గౌరవాధ్యక్షుడు ఎన్.నర్సింహుడు, సహాధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర్లు, కోశాధికారి కె. సంజీవరెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు కెఎస్ఎస్ ప్రసాద్, ఎస్‌కె.సాబ్జీ, జిలానీ, ఎస్. జయప్రభ, గొంటి గిరిధర్, లక్ష్మీరాజా, బి.శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# 'టికెట్' పంచాయితీ..!

- ఈవో వర్సెస్ పాలక మండలి ● ముదురుతున్న అభిప్రాయ భేదాలు
- మంత్రి వద్దకు ధరల తగ్గింపు వ్యవహారం ● ప్రతిపాదనను వ్యతిరేకిస్తున్న ఈవో
- మంత్రి మాటతో మెట్టు దిగిన అధికారి ● దేవాదాయశాఖ ముఖ్యకార్యదర్శితో నేడు సమావేశం

(ఆంధ్రజ్యోతి - విజయవాడ)

**దుర్గమ్మ దర్శనానికి అంతరాలయం టికెట్ ధర తగ్గించే విషయంలో పాలకమండలి, ఈవో మధ్య సయోధ్య కుదరక పోవడంతో మంత్రి దేవినేని ఉమా వద్దకు పంచాయితీ చేరింది. మంత్రి కూడా పాలకమండలి నిర్ణయానికే మద్దతు పలకడంతో అధికారి మెట్టు దిగక తప్పలేదు.**

దుర్గా మల్లేశ్వరస్వామి ఆలయ కార్యనిర్వహణాధికారిగా సూర్యకుమారి బాధ్యతలు చేపట్టిన తర్వాత నిర్ణయాలు ఏకపక్షంగా జరిగాయి. ఇటీవలే ప్రభుత్వం పాలక మండలిని నియమించింది. ఇప్పటి వరకు జరిగిన నిర్ణయాలకు, పాలక మండలి ప్రతిపాదనలకు మధ్య ఇప్పుడు సయోధ్య కుదరడం లేదు. ఫలితంగా అటు పాలక మండలి, ఇటు ఈవో మధ్య ఎడబాటు పెరుగుతోంది. చివరికి మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ముందుకు పంచాయితీ వెళ్లింది. పాలక మండలి ఏర్పడిన తర్వాత ఇటీవలే మొదటి సమావేశం నిర్వహిం చారు. 18 అంశాలతో అజెండా రూపొందించినప్పటికీ సభ్యులు మాత్రం టికెట్ ధరల విషయాన్ని ప్రస్తావించారు. అంతరాలయం దర్శనం టికెట్ ధరను రూ.300ల నుంచి రూ.150లు చేయాలని ప్రతిపాదించారు. దీనికి ఈవో సూర్యకుమారి అనేక కారణాలను వివరించినప్పటికీ వచ్చే సమావేశంలో తీర్మానం చేసి ఇస్తే పరిశీలిస్తానని చెప్పారు. ఈ సమాధానం పాలక మండలికి రుచించలేదు. పైగా దసరా ఉత్సవాలకు సమయం దగ్గరపడుతోంది. దీనికి పాలక మండలి సమావేశం ఏర్పాటు చేసినా దాంట్లో ఉత్సవాల నిర్వహణపైనే చర్చించడానికి సమయం సరిపోతుంది. ఫలితంగా టికెట్ ధర తగ్గింపు అంశం కాగితాలకే పరిమిత మయ్యే అవకాశాలు ఉన్నాయి. దసరా ఉత్సవాల నాటికి టికెట్ ధరలను తగ్గించాలన్న ఉద్దేశంతో పాలక మండలి ఉన్నది. ఇప్పటి వరకు ఈవో దీనిపై నిర్ణయం తీసుకోకపోవడంతో పాలక మండలి సభ్యులు ఇక 'పెద్దల' దగ్గరే పంచాయితీ పెట్టాలనుకున్నారు. ఛైర్మన్ యలమంచిలి గౌరంగబాబు, సభ్యులు పద్మాశంకర్, ధర్మారావు, వెలగపూడి శంకర్, ఈవో సూర్యకుమారిలు మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు వద్దకు వెళ్లారు. మరోమాట లేకుండా నేరుగా అసలు విషయాన్ని చెప్పేశారు. "అంతరాలయం దర్శనం టికెట్ ఇప్పుడు రూ.300 ఉంది. దీనివల్ల ఆలయానికి ఆదాయం తగ్గిపోయింది. భక్తులూ పెద్దగా రావడం లేదు. దీన్ని రూ.150కు తగ్గించాలి" అని పాలక మండలి మంత్రికి చెప్పింది. తాను బాధ్యతలు స్వీకరించక ముందు రూ.500లు ఉండేదని, దాన్ని రూ.300కు తగ్గించానని ఈవో సూర్యకుమారి వివరించారు. అంతా విన్నాక మంత్రి... పాలక మండలి మాటకే మద్దతు పలికారు. సభ్యులు చెప్పినట్టు చేయాలని సూచించారు. దీనిపై ప్రతిపాదనలు ఇస్తే పరిశీలిస్తానని సూర్యకుమారి చెప్పారు. "పరిశీలించడం కాదు. ధరను తగ్గించాల్సిందే" అని ఖరాఖండీగా చెప్పారు.

### కొత్త సంస్కృతి ఇప్పుడెందుకు?

దసరా ఉత్సవాలు ముగిసిన తర్వాత భవానీదీక్షల విరమణ జరుగుతుంది. ఈ ఏడాది కొత్తగా అమ్మవారి ఉత్సవాలను నిర్వహించాలని ఈవో సూర్యకుమారి సంకల్పిస్తున్నారు. దీనిపైనా మంత్రి వద్ద చర్చలు జరిగాయి. భవానీదీక్షలతోపాటు అమ్మవారి ఉత్సవాలను నిర్వహించాలన్నది ఈవో భావన. దీనివల్ల భక్తుల మనోభావాలు దెబ్బతింటాయని, అటువంటి ప్రయత్నా లను విరమించుకోవాలని ఉమా సూచించారు. యథావిధిగా భవానీదీక్షల విమరణనే నిర్వహించాలని చెప్పారు.

### గోశాలకు బదులు వసతి ఏర్పాటుచేయాలి

గొల్లపూడి వద్ద సుమారు రూ.7కోట్లతో గోశాలను నిర్మిస్తున్నారు. దీనిపైనా మంత్రి వద్ద స్వల్ప స్థాయిలో చర్చ జరిగింది. "ఇక్కడ గోశాల అవసరమా?" అని ఈవోను ప్రశ్నించారు. దీనికి బదులుగా ఇక్కడ భక్తులకు వసతి సముదాయం నిర్మిస్తే బాగుంటుందని ఉమా, పాలక మండలి సభ్యులు అభిప్రాయపడ్డారు. దేవాదాయ శాఖ రాష్ట్ర కార్యాలయం గొల్లపూడిలోనే ఉన్నందున, ఈ సముదాయం నిర్మించడమే మేలన్నది వారి భావన. అనంతరం ఫ్లైఓవర్ నిర్మాణ పనులు జాప్యం కావడంతో మంత్రి ఉమా ఆయా కాంట్రాక్టర్‌తో మాట్లాడారు. జాప్యం ఎందుకు జరుగుతోందని ప్రశ్నించారు. కొద్దిరోజులపాటు ట్రాఫిక్‌ను మళ్లిస్తే పనులను త్వరితగతిన పూర్తిచేస్తామని కాంట్రాక్టర్ చెప్పారు. ఈ విషయాన్ని పరిశీలించి, తగిన చర్యలు తీసుకోవాలని పశ్చిమ మండల సహాయ కమిషనర్ జి.రామకృష్ణను మంత్రి దేవినేని ఆదేశించారు.

# దిగువకు 'కృష్ణమ్మ'

- మూడు కాలువలకు 12,300 క్యూసెక్కుల నీరు
- 11 అడుగులకు చేరిన నీటిమట్టం
- మున్నేరు నుంచి బ్యారేజ్‌లోకి 8,300 క్యూసెక్కులు
- మరింత ముమ్మరం కానున్న నాట్లు

(ఆంధ్రజ్యోతి - విజయవాడ)

కృష్ణమ్మ కదిలొస్తున్నది. ఖరీఫ్‌ను ఆదుకుంటానంటోంది. ప్రకాశం బ్యారేజ్‌కి ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు జలాశయాలు కళకళలాడుతున్నాయి. వాగులు పొంగి కిందికి ప్రవహిస్తున్నాయి. దీంతో బ్యారేజ్ నీటిమట్టం 11 అడుగులకు చేరింది. మున్నేరువాగు నుంచి 8,300 క్యూసెక్కులు నీరు వస్తుండగా, కీసర వాగు నుంచి మరో 7,500 క్యూసెక్కుల నీరు బ్యారేజ్‌లోకి చేరింది. ఎగువ వాగుల నుంచి నీరు వస్తుండడంతో ప్రస్తుతానికి పట్టిసీమలో పంపింగ్‌ను తాత్కాలికంగా నిలుపుదల చేశారు. బ్యారేజ్ నుంచి కేఈబీ (కృష్ణా తూర్పు కాలువ)కు 1200, బందరు కాలువకు 1200, రైవస్ కాలువకు 3000 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. పశ్చిమ కాలువకు మరో 5500 క్యూసెక్కుల నీటిని వదిలారు. తూర్పు డెల్టాలో ఇప్పటి వరకు 6.45లక్షల ఎకరాలు, పశ్చిమలో 2.5లక్షల ఎకరాల్లో నాట్లు పడ్డాయి. ఎగువ నుంచి నీరు రావడం వల్ల నాట్లు మరింత ముమ్మరమయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇలా నీరు రావడం రైతులకు ఒక శుభసూచికమని ఇరిగేషన్ అధికారులు చెబుతున్నారు నెలఖారు నాటికి మొత్తం నాట్లు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖ అధికారులు, వ్యవసాయాధికారులకు సూచించారు.

## వినాయకుడి పూజ పేరుతో కాలుష్యం చేయొద్దు

- పొల్యూషన్ కంట్రోల్ బోర్డు

**ఆంధ్రజ్యోతి, విజయవాడ:** వినాయకుడి పూజ పేరిట కాలుష్య కారకులు కావద్దని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రంగులు, రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలను ప్రజలు వినియోగించుకుని నీటి వనరులలో కలపవద్దని కాలుష్య నియంత్రణ మండలి సూచనలు చేస్తోంది. ప్లాస్టిక్ కవర్లకు బదులు నార, క్లాత్ సంచీలను వాడాలని సూచిస్తోంది. చవితి పందిర్ల డెకరేషన్, ఇతరత్రా ప్యాకింగ్‌లకు ఉపయోగించే ప్లాస్టిక్ వినియోగం ఆరోగ్యానికి హానికరమని సూచిస్తున్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ సిమెంట్ కన్నా కూడా ఎక్కువగా సెట్ అవుతుందన్న ఉద్దేశంతో వినాయక విగ్రహాలను వాటితో తయారు చేస్తున్నారు. ఈ విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేసినపుడు అవి కరిగి నీటి కాలుష్యం జరుగుతోంది. ఈ నీటిని వినియోగించిన వారికి ఆరోగ్య సమస్యలు వస్తాయి. మట్టి వినాయకుడి విగ్రహాలే అన్నిటికి శ్రేష్టమని, వినాయక పందిర్లలో ధ్వనికాలుష్యాన్ని కూడా నివారించాలని సూచిస్తున్నారు.

## దేవరపల్లిలో ఇసుక మేటల తొలగింపు అనుమతి రద్దు

**ఆంధ్రజ్యోతి, విజయవాడ:** తోట్లవల్లూరు మండలం దేవరపల్లిలో ఇసుక మేటల తొలగింపు అనుమతిని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతం ప్రకటించారు. అక్కడ 3.50 ఎకరాలలో మేటలు తొలగించేందుకు అనుమతులు గతంలో ఇవ్వడమైనదని, అధికారులు విచారణ జరిపి ఇచ్చిన నివేదిక ఆధారంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

## బ్రాహ్మణ కార్పొరేషన్‌కు చట్టబద్ధత కల్పించాలి

**గాంధీనగర్ :** బ్రాహ్మణ కార్పొరేషన్‌కు చట్టబద్దత కల్పించాలని బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కొప్పవరపు వెంకట బలరామకృష్ణమూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హనుమాన్‌పేటలో మారుతీ ప్రసన్న కళ్యాణ మండపంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణ కార్పొరేషన్‌కు గతంలో కేటాయించిన రూ.500 కోట్లను వెంటనే విడుదల చేయాలని కోరారు. నిధుల కొరత వలన పేద బ్రాహ్మణులకు అందాల్సిన స హాయం అందడం లేదని తెలిపారు. బ్రాహ్మణ సంక్షేమం కోసం కృషి చేస్తున్న బ్రాహ్మణ సమాఖ్య సేవలను కార్పొరేషన్ వినియోగించుకోవాలని కోరారు. బీసీ కార్పొరేషన్‌లోకి విలీనం చేసే ప్రయత్నాన్ని వ్యతిరేకిస్తున్నట్టు తెలిపారు. తమ సమాఖ్య త్వరలో రాష్ట్ర, జిల్లాల వారీగా కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో సమాఖ్య కార్యవర్గ సభ్యులు ఎం.శివకృష్ణప్రసాద్, కె.అజయ్‌కుమార్, జి.శ్రీనివాసరావు, జి.వాసుదేవరావు, శ్రీనివాసశాస్త్రి పాల్గొన్నారు.



తుమ్మలపల్లి కళాక్షేత్రం

# అకటా.. అద్దె బాదుడు!

● తుమ్మలపల్లి కళాక్షేత్రం అద్దె రోజుకు రూ.70 వేలు ● కమర్షియల్ కార్యక్రమాలకు రూ.లక్షా 20 వేలు
● భారీ అద్దెతో అటు వైపు కన్నెత్తి చూడని కళా సంస్థలు ● రాజకీయ పార్టీల కార్యక్రమాలతో సరి

**కళలకు పుట్టినిల్లు కృష్ణా జిల్లాలో రోజూ ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. వాటిలో సగం కూడా తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరగడం లేదు. కారణం అద్దె బాదుడే కళాకారులు బావురుమంటున్నారు. కళలను ప్రోత్సహించాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి ఆశయాలకు అనుగుణంగా తీర్చిదిద్దిన కళాక్షేత్రం కేవలం రాజకీయ పార్టీల సభలకు, కార్యక్రమాలకు పరిమితమైంది.**

**(ఆంధ్రజ్యోతి, విజయవాడ) :** విజయవాడ నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రాన్ని పుష్కరాల సమయంలో రూ.8కోట్ల రాష్ట్ర ప్రభుత్వ నిధులతో సకల సౌకర్యాలతో తీర్చిదిద్దారు. అయితే అద్దె భారీగా ఉండడంతో కళాకారులు కళాక్షేత్రానికి దూరంగా ఉంటున్నారు. కళాక్షేత్రంలో ప్రస్తుతం సాంస్కృతిక కార్యక్రమాలకు రూ.70వేలు, కమర్షియల్ కార్యక్రమాలకు రూ.లక్ష 20వేలను అద్దెలుగా నిర్ణయించారు. దీంతో కార్యక్రమాల కోసం నిర్వాహకులు తలెత్తి చూసే ధైర్యం చేయడంలేదు. ఫలితంగా కేవలం రాజకీయ పార్టీ నేతల కార్యక్రమాలకే పరిమితమవ్వాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఇటీవల జరిగిన రెండు కౌన్సిళ్ల ముందు ఈ కళాక్షేత్రానికి సంబంధించి ఒక కమిటీని కూడా వీఎంసీ ఏర్పాటుచేసింది. ఆ కమిటీ సభ్యుల పేర్లను కూడా ఇటీవలే ప్రకటించింది. అయితే ఎప్పటికపుడు అక్కడి పారిశుధ్య నిర్వహణను, సిబ్బంది పనితీరు బాధ్యతలను గుత్తేదారులకు అప్పగించేందుకు ఆలోచనలు చేసే నాయకులే తప్ప, అభివృద్ధి దిశగా నడిపించే నాయకులే కరువయ్యారంటూ విమర్శలు వినవస్తున్నాయి.

వేలకు వేలు ఖర్చు చేసి కార్యక్రమాలను నిర్వహించుకునే స్థాయిలో నేటి కళాకారులు, నిర్వాహకులు లేరు. కార్యక్రమం మొత్తం సుమారు రూ.50వేలలోపు పూర్తి చేసుకునే నిర్వాహకులు రూ.70వేలు కళాక్షేత్రపు అద్దెను ఎలా భరించగలరు? ఒక కార్యక్రమానికి విచ్చేసిన నాటక సమాజానికి అందించే అతిపెద్ద పారితోషికం రూ.పదివేల లోపే ఉంటుంది. ఒక నాటక సమాజంలో సుమారు పదిహేను మంది కళాకారులు ఉంటారు. అందరూ పంచుకోగా ఒక్కొక్కరికి రూ.700 దక్కడమే కనాకష్టం. ఇదీ నేటి కళాకారుల దుస్థితి. కళలంటే ప్రాణమిచ్చే వారు కళలను ప్రోత్సహించడం కోసం జీవితాలను పణంగా పెడుతుండగా, వారిని ప్రోత్సహించే దిశగా అటు ప్రభుత్వం ఇటు విజయవాడ కార్పొరేషన్ ఎందుకు చర్యలు తీసుకోడంలేదని పలువురు ప్రశ్నిస్తున్నారు.

### కన్వెన్షన్ సెంటర్లలో కూడా అధికమే..

నగరంలోని పలు కన్వెన్షన్ సెంటర్లలో ప్రభుత్వ, ప్రభుత్వ శాఖల సంబంధిత కార్యక్రమాలు విరివిగా జరుగుతున్నాయి. ఈ సెంటర్లలో రోజుకు రూ.5-7 లక్షల అద్దెను వసూలు చేస్తున్నారు. నెలకు కనీసం 3-5 తగ్గకుండా ఆ ప్రైవేటు ప్రదేశాల్లో కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అయితే ప్రభుత్వ రంగ కార్యక్రమాలను కూడా కళాక్షేత్రం వైపు మళ్లించడంలో అధికారులు విఫలమవుతున్నారు. రోజుకు లక్షల అద్దెలు చెల్లిస్తూ కమీషన్లకు అలవాటు పడుతున్న పలువురు కళాక్షేత్రం వైపు కన్నెత్తి చూసేందుకు కూడా ఇష్టపడటంలేదు. రాజధాని నగరి దృష్ట్యా, చేసిన ఏర్పాట్ల దృష్ట్యా 13 జిల్లాల్లోని కళాకారులు తుమ్మలపల్లికి క్యూ కట్టాల్సిన నేపథ్యంలో తలెత్తి చూసే వారే కరువయ్యారు. నిత్యం కార్యక్రమాలతో కిటకిటలాడే పరిస్థితి తీసుకువచ్చేందుకు నాయకులు, అధికారులు ఎపుడు ముందుకొస్తారో అంటూ కళాకారులు, కార్యక్రమాల నిర్వాహకులు ఎదురుచూస్తున్నారు.

### సమస్యల్ని పరిష్కరిస్తాం..

తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సాంస్కృతిక కార్యక్రమాలు జరగకపోవడానికి అద్దె కూడా ఒక కారణమయి ఉండొచ్చు. కౌన్సిల్లో కూడా ఈ అంశంపై పలు ప్రతిపాదనలు వచ్చాయి. త్వరలో జరగబోయే కళాక్షేత్రం కమిటీ సమావేశంలో ఈ అంశాలపై చర్చించి తగు నిర్ణయం తీసుకుంటాం.

**- గోగుల వెంకటరమణ, డిప్యూటీ మేయర్**




### రవీంద్ర భారతిలో ఇలా..

హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో పలు భారీ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. జరిగే ప్రతి పది కార్యక్రమాల్లో సుమారు ఐదింటికి రాజకీయ, సినీ పెద్దల ఆహ్వానం తప్పనిసరి. ఇంతటి కార్యక్రమాలు జరుగుతున్నా.. ప్రతి కార్యక్రమానికి అక్కడ వసూలు చేసేది కేవలం రూ.పది వేలు మాత్రమే. అదే కమర్షియల్ కార్యక్రమాలకయితే రూ.15వేలను అద్దె రూపేణా, మరో రూ.15వేలను డిపాజిట్ (రిఫండబుల్)గా వసూలు చేస్తున్నారు. 2017-18 సంవత్సరానికి బడ్జెట్‌లో అక్కడి ప్రభుత్వం రవీంద్ర భారతి అభివృద్ధి నిమిత్తం రూ.2కోట్లను కేటాయించింది. రాష్ట్ర భాషా, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఈ సౌకర్యాలను నిర్వాహకులకు అందిస్తున్నారు. వేదిక రిజర్వేషన్లు అన్నీ ఆన్‌లైన్ పద్ధతినే అనుసరించాల్సి ఉంటుంది.

# నిర్మాణాల్లో లోపాలకు ఇంజనీర్లు బాధ్యులు కారు

● లైసెన్స్‌డ్ టెక్నికల్ పర్సన్స్ అసోసియేషన్



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ బి.శంకర్

**ఆంధ్రజ్యోతి, విజయవాడ:** ప్లాన్ అప్రూవల్ తర్వాత నిర్మాణాలలో లోపాలకు, అక్రమ నిర్మాణాలకు ఇంజనీర్లను బాధ్యుల్ని చేయడం తగదని ఆంధ్రప్రదేశ్ లైసెన్స్‌డ్ టెక్నికల్ పర్సన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.నాగశ్రీనివాస్ అన్నారు. అసోసియేషన్ సర్వసభ్య సమావేశం ఆదివారం విజయవాడలోని హోటల్‌లో జరిగింది. సమావేశం అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీవో 119లోని ఎనగ్జర్-3 విధానం వల్ల లైసెన్స్‌డ్ ఇంజనీర్లు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. భవన నిర్మాణాలలో అక్రమాల నియంత్రణ మునిసిపల్ యంత్రాంగానిదేనన్నారు. అక్రమ నిర్మాణాలకు ఇంజనీర్లను బాధ్యులుగా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆన్‌లైన్ విధానమే లోప భూయిష్టంగా ఉందన్నారు. జీవో 119లోని ఎనెగ్జర్ 3 విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించకపోతే సహాయనిరాకరణ చేపడతామన్నారు. చైర్మన్ బి శంకర్, కార్యదర్శి మనదగోపాల్, కోశాధికారి లలితారామ్. విజయవాడ శాఖ అధ్యక్షుడు వి రామకృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు




# అన్నీ బెజవాడకే..

● ఆర్టీసీ స్లీపర్ బస్సుకూ దిక్కులేదు
● గుంటూరు- విజయవాడ ఏసీ సర్వీసులూ విజయవాడ డిపోలవే
● గుంటూరుపై పాలకులు, ఉన్నతాధికారుల శీతకన్ను

**గుంటూరు:** పేరుకే నవ్యాంధ్ర రాజధాని జిల్లా.. ఆ స్థాయిలో ఆర్టీసీ బస్సుల సౌకర్యం లేదు.. ఆదాయముంటేనే ఏసీ సర్వీసులు నడుపుతామంటూ ఆర్టీసీ ఉన్నతాధికారులు పేర్కొంటున్నారు. దీనికితోడు జిల్లాలోని ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవటంతో ఏసీ సర్వీసులూ, స్లీపర్ బస్సులూ విజయవాడకే తరలిపోతున్నాయి. దీంతో ప్రయాణికులు పండుగలు, సెలవుదినాల్లో ప్రైవేటు ట్రావెల్స్‌ను ఆశ్రమించి జేబులు గుల్ల చేసుకోవాల్సిన దుస్థితి నెలకొంటోంది. గతంలో గుంటూరు నుంచి హైదరాబాద్ రాకపోకలు సాగించేందుకు ఆర్టీసీ వెన్నెల స్లీపర్ బస్సు ఒకటి అందుబాటులో ఉండేది. ఆర్టీసీలో స్లీపర్ కోచ్‌లో అత్యంత అధునాతన బస్సుల్లో వెన్నెల బస్సు ఒకటి. మొదట్లో ప్రయాణికుల నుంచి ఆదరణ బాగానే ఉంది. పండుగ రోజులు, ఆదివారాలు, వరుస సెలవుల సమయాల్లో రెండు వారాలు ముందుగానే స్లీపర్ బస్సుల్లో సీట్లన్నీ రిజర్వేషన్లతో నిండిపోయేవి. సాధారణ సమయాల్లో టికెట్ల బుకింగ్ ఆశించిన స్థాయిలో లేదు. కొన్ని నెలలపాటు పరిస్థితిని పరిశీలించిన ఉన్నతాధికారులు నష్టాల పేరుతో వెన్నెల స్లీపర్ బస్సును విజయవాడ డిపోకు తరలించేశారు. ఓఆర్ రాకపోవటంతో బస్సు నిర్వహణ కష్టంగా మారిందని చెబుతున్నారు. గుంటూరు నుంచి చెన్నైకు సూపర్‌లగ్జరీ బస్సే దిక్కయింది. ఏసీ సర్వీసు కావాలంటే విజయవాడ నుంచి వచ్చే బస్సు కోసం వేచి చూడాల్సిన పరిస్థితి. ఇక్కడనుంచి చెన్నైకు ఆర్టీసీ ఏసీ సర్వీసు లేకపోవటంతో ప్రయాణికులు ప్రైవేటు ట్రావెల్స్‌ను ఆశ్రయిస్తున్నారు. కాగా ప్రస్తుతం గుంటూరు నుంచి హైదరాబాద్‌కు ఏసీ సర్వీసులు అమరావతి, గరుడ, గరుడ ప్లస్, ఇంద్ర బస్సులు ఉన్నాయి. నష్టాల పేరు తో ఏసీ స్లీపర్ కోచ్ తొలగించి దాదాపు రెండేళ్లవుతున్నా పట్టించుకున్న నాథుడు లేడు. నష్టాల పేరుతో స్లీపర్ బస్సును ఎత్తివేయటం సరికాదని ప్రయాణికులు పెదవి విరుస్తున్నారు. రాజధాని జిల్లా కేంద్రం కావటంతో హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, తిరుపతి, విశాఖపట్నం వంటి దూరప్రాంతాలకు రాకపోకలు పెరిగాయని చెబుతున్నారు. మరోవైపు ఉన్న ఏసీ సర్వీసులు కూడా ఆదివారాలు, వరుస సెలవులు, పండుగ సమయాల్లో ఏమాత్రం సరిపోవడం లేదని, తప్పక ప్రైవేటు ట్రావెల్స్‌ను ఆశ్రయించాల్సి వస్తోందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గుంటూరు- విజయవాడ మధ్య రాకపోకలు సాగించే ఏసీ సర్వీసులూ విజయవాడ డిపోలకు చెందినవే. వాటి ద్వారా వచ్చే ఆదాయం కూడా విజయవాడ డిపోలకే తరలిపోతోంది. గుంటూరు రీజియన్‌పై ఉన్నతాధికారులు శీతకన్ను

### ఏసీ సర్వీసులూ విజయవాడవే..

వేసినట్లు పలువురు ప్రయాణికులు విమర్శలు గుప్పిస్తున్నారు. గుంటూరు- విజయవాడ ఏసీ సర్వీసులు గుంటూరు-2 డిపో నుంచి ప్రవేశపెడితే ఆదాయం కూడా పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. విజయవాడ రీజియన్ స్థాయిలో గుంటూరు బస్టాండ్‌ను చూడటంలేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

### సెలవులొస్తే ప్రైవేటు ట్రావెల్స్‌కు పండగే..

గుంటూరులో ఆర్టీసీ ఏసీ బస్సులు రద్దీకి తగిన విధంగా లేకపోవటం ప్రైవేటు ట్రావెల్స్ యాజమాన్యాలకు వరంగా మారింది. వరుస సెలవులు, పండుగ సమయాల్లో ఆర్టీసీ ఏసీ బస్సులు ముందుగానే రిజర్వేషన్ ఫుల్ అవడం, స్పెషల్ బస్సులకు అదనపు చార్జీలు వసూలు చేటయంతో ప్రజలు ప్రైవేటు ట్రావెల్స్ వైపునకు మొగ్గుచూపుతున్నారు. ఏసీ సర్వీసులతో కొన్ని ప్రైవేటు ట్రావెల్స్ యాజమాన్యాలు రెట్టింపు చార్జీలు దండుకుంటున్నాయి.

### రీజియన్ అభివృద్ధిపై దృష్టి పెట్టాలి..

గుంటూరు ఆర్టీసీ రీజియన్ అభివృద్ధిపై జిల్లాలోని ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు చొరవ చూపాలని ప్రయాణికులు కోరుతున్నారు. రాజధాని జిల్లా కేంద్రం గుంటూరుకు అదే స్థాయిలో ఏసీ సర్వీసులు, కొత్త సర్వీసులు అందుబాటులోకి తీసుకురావాలంటున్నారు. ప్రజలకు సౌకర్యవంతమైన బస్సులు అందుబాటులోకి తీసుకొస్తే ప్రైవేటు ట్రావెల్స్ చార్జీల దోపిడీ, ప్రమాద భయాలు కూడా ఉండవని, రద్దీకి అనుగుణంగా సర్వీసులు అందుబాటులో ఉంచాలని కోరుతున్నారు.

# పట్టుకుంటే పంచ్


దాడుల నుంచి తప్పించుకునే క్రమంలో హ్యాండ్‌లాక్ చేయడంపై శిక్షణ ఇస్తున్న నిపుణురాలు

(ఆంధ్రజ్యోతి - విజయవాడ సిటీలైఫ్)

బస్‌స్టాప్‌లో నిలబడితే వెనుక నుంచి వెకిలి చేష్టలు... రోడ్డుపై నడుస్తుంటే మెడలో ఉన్న గొలుసు లాక్కుపోతారు. ప్రేమను తిరస్కరిస్తే దాడులు చేస్తారు ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన అమ్మాయి తిరిగొచ్చే వరకు ఇంట్లో వారికి మనస్సు కుదురు ఉండదు. సమాజంలో అమ్మాయిలకు భద్రత ఎంత అంటే.. జవాబు లేని ప్రశ్న. ఆకతాయిలు వెంట పడినా, ప్రేమ అంటూ పిచ్చిపిచ్చి వేషాలు వేసినా, మెడలో బంగారం గొలుసు బాగుందని చేయి వేసినా యువతులు భయంతో కుమిలిపోకుండా, స్వీయరక్షణ (సెల్ఫ్ డిఫెన్స్) అంశాల్లో వారికి శిక్షణ ఇస్తున్నారు. గన్నవరం మండలం చిన్నఅవుటపల్లిలోని పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కాలేజీలో రెండు రోజులపాటు జరిగిన ఈ శిక్షణా కార్యక్రమాలు ఆదివారం ముగిశాయి. రుద్రమదేవి సెల్ఫ్‌డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు చెందిన కరాటే కోచ్‌లు వి.రవి, ఎన్.లక్ష్మి విద్యార్థినులకు మెళకువలు నేర్పించారు. ముందుగా ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పరిధిలోని వైద్య కళాశాలలు, నర్సింగ్ కళాశాలల విద్యార్థినులకు శిక్షణ ఇచ్చారు. వీరితో పాటు పోలీసుశాఖలోని మహిళా సిబ్బందికీ ఈ మెళకువలు నేర్పుతున్నారు. మొత్తం పది అంశాల్లో వారికి శిక్షణ ఇచ్చారు. వారంతా ఆయా సంస్థల్లో మిగిలిన విద్యార్థులకు శిక్షణ ఇస్తారు. ఈ శిక్షణలో నైపుణ్యం సాధించిన పోలీసులు పలు విద్యాసంస్థల్లో అమ్మాయిలకు అవగాహన కల్పిస్తారు. 'హైదరాబాద్‌లో 15లక్షల మంది శిక్షణ ఇచ్చాం. ఆంధ్రప్రదేశంలో రాబోయే రోజుల్లో మొత్తం 15లక్షల మందికి శిక్షణ ఇవ్వాలనుకుంటున్నాం. అని చెప్పారు కోచ్‌లు రవి, లక్ష్మి.

- విద్యార్థినులకు స్వీయరక్షణలో శిక్షణ
- టెన్ టెక్నిక్స్‌పై అవగాహన
- ఆకతాయిలుకు, ఉన్మాదులకు చేత్తో సమాధానం
- అన్ని విద్యాసంస్థల్లోనూ శిక్షణ
- మహిళా పోలీసులకూ 'స్వీయ' పాఠాలు
- తొలివిడతలో ముగిసిన శిక్షణ

## హగ్ బ్లాక్ అండ్ రిలీజ్

కొంతమంది అమ్మాయిలను బలవంతంగా కౌగిలించుకుంటారు. ముందుగా వారి చేతుల నుంచి విడుదల కావాలి. తర్వాత జుట్టు పట్టుకుని తల కిందికి వంచి మోకాలితో ముఖంపై తన్నితే అవతలి వ్యక్తి క్షణాల్లో కిందపడతాడు. వెనుక నుంచి వచ్చి అమ్మాయిల్ని చేతులతో బంధించినప్పుడు కింది ఒంగిపోవాలి. తర్వాత అతడి కాళ్లు పట్టుకుని లాగితే కిందపడతాడు.


స్వీయరక్షణ శిక్షణలో పాల్గొన్న విద్యార్థినులు

## బ్యాక్ చైన్‌స్నాచింగ్

అమ్మాయిలు నడుచుకుంటూ వెళ్తున్నప్పుడు వెనుక నుంచి వచ్చి మెడలో గొలుసులు లాక్కుపోతుంటారు కొందరు. మెడపై చేయి పడగానే దాన్ని గట్టిగా లాక్ చేసి, మడత పెడితే గొలుసును వదిలేస్తారు. లేకపోతే బైక్ పైనుంచి కింద పడతారు.

## ఫ్రంట్ చైన్‌స్నాచింగ్

ముందు నుంచి గొలుసులను లాక్కుపోయే ప్రయత్నం చేస్తే స్నాచర్ మడమ చేతిని గట్టిగా పట్టుకుని మెలి తిప్పి, మోచేయితో కొడితే దిమ్మ తిరిగిపోతోంది.

## నైఫ్ ఎటాక్

కత్తి, చాకులతో అమ్మాయిలపై ఎవరైనా దాడులు చేసేందుకు వస్తే ముందుగా అవతలి వ్యక్తి చేతులను బ్లాక్ చేస్తే ఆయుధాన్ని వదిలేస్తారు.

## నెక్ టైట్

కొంతమంది ఆయుధాలతో కాకుండా చేతులతో పీక నొక్కి చంపడానికి ప్రయత్నిస్తారు. ఆ సమయంలో చేతులు లాక్ చేసి, మోచేయితో పంచ్ కొట్టాలి

## కిడ్నాప్ చేసేటప్పుడు

కిడ్నాపర్లు చేతులతో నోరు మూసిన వెంటనే బొటన వేలిని వేరిచేస్తే చేతులు తీసేస్తారు. వెంటనే ఆ చేతులను గట్టిగా పట్టుకుని మోచేయితో బలంగా కొట్టాలి.

## కత్తితో ఛాతీపై దాడికి ప్రయత్నిస్తే..

కత్తులతో ఎదురుగా వచ్చి ఛాతీపై పొడుస్తారు కొందరు. ఇలాంటి ఘటనలు ఎదురైనప్పుడు అమ్మాయిలు వాళ్ల చేతులను బంధించి మడమ వద్ద ఉండే నరాలను రెండు వేళ్లతో బలంగా నొక్కాలి. దీంతో ఆయుధాన్ని కింద పడేస్తారు.

### ఈ శిక్షణ మాకొక ఆయుధం



అమ్మాయిలకు స్వీయరక్షణ మంచి ఆయుధం. మొత్తం పది అంశాల్లో శిక్షణ ఇచ్చారు. వాటిలో నాలుగైదు టిప్స్ మాకు ఎంతో ఉపయోగం. వీటిని కాలేజీలో మిగిలిన విద్యార్థినులకు శిక్షణ ఇస్తాం. దాడులు, కిడ్నాప్‌ల నుంచి ఎలా తప్పించుకోవాలో మాకు ఒక అవగాహన వచ్చింది.

- వై.మధువినిత, మారిస్‌స్టెల్లా కళాశాల

### ఈ శిక్షణ చాలా అవసరం



ఈ శిక్షణ తీసుకున్న తర్వాత నాలో ధైర్యం పెరిగింది. ఆకతాయియిలు వెంటపడినా, దాడులు చేయడానికి ప్రయత్నించినా ఎలా గుణపాఠం చెప్పాలో తెలుసుకున్నాను. అమ్మాయిలు ఎదురుతిరగడం మొదలుపెడితే ఆకతాయి కన్నెత్తి చూడడానికి భయపడతాడు.

-: కె.సాయినాథలక్ష్మి, నర్సింగ్ విద్యార్థిని, గుంటూరు

### ఆకతాయిలతో ఇబ్బంది పడ్డాను



నేను ఆకతాయిలతో ఇబ్బంది పడ్డాను. కుటుంబ సభ్యులతో కలిసి శ్రీకాళహస్తి వెళ్లాను. క్యూలో మావాళ్ల నుంచి వేరైపోయాను. నేను ఒక్క దాన్నే వేరుగా లైన్‌లో ఉన్నాను. ఆ సమయంలో ఉత్తరాది యువకులు అయిదు గురు నాపట్ల చాలా దారుణంగా వ్యవహరించారు. అప్పుడు ఏం చేయాలో నాకు తెలియదు.

- జాస్మిని, సెయింట్ జాన్సన్స్ దంతవైద్య కళాశాల

# సకల శుభాలకు నవ గణపతుల పూజ

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)


దేవతాపూజలో తొలిపూజ అందుకునేది గణనాథుడే. ఆయనను చిత్రకారులు, శిల్పులు ఎన్ని రకాలుగా రూపొందిస్తారో లెక్కగట్టలేం. గణనాయకుడు భాద్రపద శుద్ధ చవితి నాడు జన్మించినందున ఆ రోజున ఆబాల గోపాలం ఆయనకు పూజలు చేస్తుంటారు. వినాయక చవితి తరువాత వరుసగా అన్ని పండుగలూ వస్తాయి. సాధారణ పూజల్లో కూడా ముందుగా అవిఘ్నాలు కలగకుండా గణపతిని పూజించడం సంప్రదాయం. ప్రత్యేకించి కొందరు నవ విధ గణపతులను ఆరాధిస్తారు. ఇది మంచిదని కొందరి విశ్వాసం.

**● ఊర్ధ్వగణపతి**



ఈయన శరీరం బంగారు వర్ణంతో ఉంటుంది. ఊర్ధ్వ గణపతికి ఎడమవైపు తొడపైన శక్తిని కూర్చుని ఉంటుంది. ఈయనకు ఎనిమిది చేతులు ఉంటాయి. ఈయనను పూజించడం వల్ల తెలియక చేసిన పాపాలు పోతాయని నమ్మిక.

**● నృత్యగణపతి**



ఈయన వర్ణం కూడా బంగారమే. ఎడమకాలు వంగి ఉండడం వల్ల నాట్య గణపతి అంటారు. ఈయనకు నాలుగు చేతులు. ఈయనను పూజించడం వల్ల సంతృప్తితో పాటు మనస్సు శాంతిగా ఉంటుందని నమ్మిక.

**● విజయ గణపతి**



ఈయన శరీరం ఎర్రని కాంతితో ఉంటుంది. మూషిక వాహనుడు. ఈయనకు నాలుగు చేతులు, విజయ గణపతిని పూజిస్తే వృత్తి, విద్య, ఉద్యోగం, వ్యాపారం అన్నింటా విజయం ప్రాప్తిస్తుందని నమ్మిక.

**● మహాగణపతి**



ఈయన శరీరం కూడా ఎర్రని కాంతితో ఉంటుంది, ఎడమ తొడపై శక్తి ఉంటుంది. మూడు కన్నులు ఉంటాయి, తలపై నెలవంక ఉంటుంది. ఈయనను పూజించడం వల్ల శని ప్రభావం తగ్గుతుందని, ఆటంకాలు తొలగుతాయని నమ్మిక.

**● హేరంబ గణపతి**



ఈయన శరీరం తెల్లగా ఉంటుంది. సింహ వాహనం. పంచముఖుడు. పది చేతులు ఉంటాయి. ఈయనను పూజించడం వల్ల ప్రయాణాలలో ప్రమాదాలు కలగవని నమ్మిక.

**● క్షిప్ర గణపతి**



ఈయన శరీరం మందార పుష్పం రంగులో ఉంటుంది. ఆరుచేతులు ఉంటాయి. తొండంలో రత్నఖచిత కలశం కూడా ఉంటుంది. ఈయనను పూజించడం వల్ల కోరిన కోరికలు నెరువేరుతాయని నమ్మిక.

**● సిద్ధగణపతి**



బంగారు రంగు వర్ణం కలిగి ఉంటాడు. నాలుగు చేతులు ఉంటాయి. ఈయనను ఆరాధించడం వల్ల మంత్ర సిద్ధి విద్యాబుద్ధి కలుగుతాయని నమ్మిక.

**● ఉచ్ఛిష్ట గణపతి**



నల్లని శరీరంతో ఉంటాడు. నాలుగు చేతులుంటాయి. ఈయనను పూజించడం వల్ల వ్యాపారంలో ఎదురయ్యే నష్టాలు పోతాయని నమ్మిక.

**● ద్విజ గణపతి..**



తెల్లని శరీర కాంతితో ఉంటాడు. నాలుగు చేతులతో ఉంటాడు. ఈయనను పూజించడం వల్ల విద్యార్థుల్లో ఆలోచనా శక్తి పెరుగుతుందని నమ్మిక. చదువులో ప్రతిభా పాటవాలు చూపిస్తారట..



# గణనాథులు సిద్ధం


● నగరంలోనే విగ్రహాలు లభ్యం ● వివిధ ఆకృతుల్లో, రంగుల్లో సిద్ధం చేస్తున్న కళాకారులు


వినాయక చవితి వచ్చిందంటే... చిన్నారులు, యువతలో ఎంతో హడావిడి. చాలా రోజుల ముందు నుంచే గణనాథుల విగ్రహాల వేటలో పడతారు. ఎలాంటి విగ్రహాలు కొనాలి? ఎక్కడ కొనాలి? ఎంత ధరలో కొనాలి? అనే ప్రశ్నలు వారిని వెంటాడుతుంటాయి. ఇప్పుడు ఆ సమస్య లేకుండా స్థానికంగానే సరసమైన ధరల్లో, వివిధ ఆకృతుల్లో, రంగుల్లో లభిస్తున్నాయి. వినాయక చవితి పది రోజులు ఉండటంతో యువకుల్లో ఉత్సాహం మొదలయ్యింది. కొందరైతే పండుగకు నెల రోజుల ముందు నుంచే ప్రత్యేకంగా ఆర్డర్లు ఇచ్చి విగ్రహాలు తయారు చేయించుకుంటున్నారు. మరికొందరు పండుగ పది రోజులు మాత్రమే ఉండటంతో పందిళ్లలో అవసరమైన విగ్రహాల కోసం వేట ప్రారంభించారు. గతంలో మాదిరి దూరప్రాంతాలకు వెళ్ళి ఎంతో వ్యయ ప్రయాసలకు ఓర్చుకుని విగ్రహాలు తేవాల్సిన పని ప్రస్తుతం లేదు. నగరంలోని అనేక చోట్ల విగ్రహాలు అందుబాటులో ఉన్నాయి. కావలసిందన్నా నిధులు మాత్రమే. రాజస్థాన్‌కు చెందిన కళాకారులు నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఖార్ఖానాల్లో తయారైన విగ్రహాలు వివిధ ఆకృతుల్లో చూపురులను ఆకర్షిస్తున్నాయి. నాలుగు నుంచి 10 అడుగుల ఎత్తైన విగ్రహాలు అమ్మకాలకు సిద్ధంగా ఉన్నాయి. వీటి ధర ఐదు వేల నుంచి 50 వేల వరకు పలుకుతున్నాయి. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలకు కళాకారులు రంగులద్దుతున్నారు. నగరంలోనే నుండే కాకుండా పరిసర గ్రామాల నుండి సైతం యువకులు వచ్చి విగ్రహాలకు ఆర్డర్లు పెడుతున్నట్లు కళాకారులు చెబుతున్నారు. వినాయక చవితి ఇంకా రెండు రోజులు ఉందనగా పెద్ద మొత్తంలో విగ్రహాలు తరలిపోతాయని, అప్పటి వరకు వాటిని జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన బాధ్యత తమదేనని నిర్వాహకులు తెలిపారు.

- విజయవాడ సెంట్రల్





















# విషజ్వరంతో బాలుడి మృతి

## ●పారిశుధ్య లోపమే కారణం ● న్యూఆర్ఆర్ పేటలో సీపీఎం నిరసన

**అజిత్‌సింగ్‌నగర్:** ముక్కుపచ్చలారని మూడేళ్ల బాలుడు విష జ్వరంతో మృతి చెందాడు. న్యూరాజరాజేశ్వరిపేట కేర్ అండ్ షేర్ స్కూల్ వెనుక రోడ్డులో నివసించే ధనుంజయ్ కేటరింగ్ పనులు చేస్తుంటాడు. ఇతనికి ముగ్గురు కుమారులు. చిన్నకుమారుడు యశ్వంత్‌కు మూడు రోజులుగా జ్వరం ఉండడంతో స్థానికంగా వైద్యం చేయిస్తున్నాడు. శనివారం జ్వర తీవ్రత ఎక్కువగా ఉండడంతో నగరంలోని ప్రయివేట్ హాస్పటల్‌కు తీసుకువెళ్లాడు. అక్కడ చికిత్స పొందుతూ బాలుడు మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సీపీఎం రాష్ట్రకార్యదర్శివర్గసభ్యుడు సిహెచ్ బాబూరావు న్యూఆర్ఆర్ పేట వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మూడు రోజులుగా జ్వరంతో పాటువాంతులు అయినట్లు బాలుడి తల్లిదండ్రులు తెలిపారు. స్థానికంగా పారిశుధ్య లోపంతోనే అనేక మంది జ్వరాలతో బాధపడుతున్నారని, ముఖ్య మంత్రి ఆరోగ్యకేంద్రంలో వైద్య సేవలు నామ మాత్రంగానే ఉన్నాయని స్థానికులు బాబూరావు దృష్టికి తీసుకువచ్చారు. దీంతో బాలుడి మృత దేహంతో న్యూఆర్ఆర్‌పేట రోడ్డుపై సీపీఎం నేతలు, స్థానికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ విష జ్వరంతో బాలుడు చనిపోతే అధికారపార్టీ ప్రజాప్రతినిధులు, కార్పొరేషన్ అధికారులు స్పందించకపోవడం బాధా కరమన్నారు. ఇదే కుటుంబంలో ఏడేళ్ల క్రితం జ్వరంతో ధనుంజయ్ పెద్ద కుమారుడు చనిపో యాడని ఆవేదన వ్యక్తం చేశారు. పారిశుధ్య లోపంతోనే న్యూరాజరాజేశ్వరిపేటలో జ్వరాలు ప్రబలుతున్నాయన్నారు. ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారులు పారిశుధ్య మెరుగుదలకు చర్యలు తీసుకోవడంతో పాటు న్యూఆర్ఆర్ పేటలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు డి.విష్ణువర్ధన్, కరోతి దుర్గారావు, శ్రీను, రమణ తదితరులు పాల్గొన్నారు.



బాలుడి మృతదేహంతో న్యూరాజరాజేశ్వరిపేట రోడ్డుపై నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నేతలు, స్థానికులు





కూచిపూడి శివధృమం నృత్యరూపకంలో సన్నివేశాలు, నాట్యాచార్యుడు ఎం.సురేంద్రను సత్కరిస్తున్న డాక్టర్ డి. విజయభాస్కర్

# కళలు జాతి నాగరికతకు చిహ్నం

**సాంస్కృతిక సమితి సీఈవో డాక్టర్ డి.విజయభాస్కర్**

**విజయవాడ కల్చరల్ :** కళారూపాలే జాతి నాగరికతకు చిహ్నాలని ప్రభుత్వ సృజనాత్మక, సాంస్కృతిక సమితి సీఈవో డాక్టర్ డి.విజయభాస్కర్ అన్నారు. సత్యనారాయణపురంలోని ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత కళాశాలలో సాంస్కృతిక శాఖ నిర్వహించే వారాంతపు కార్యక్రమాలలో భాగంగా ఆదివారం ఎస్‌ఫైన్ ఆర్ట్స్ (హైదరాబాద్) బృందం కూచిపూడి శివధృమం నృత్య రూపకం ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రకాశనం చేసి ప్రారంభించిన విజయభాస్కర్ మాట్లాడుతూ పౌరులకు నిద్ర, ఆహారం, విజ్ఞానం ఎంత అవసరమో వినోదం కూడా అంతే అవసరమన్నారు. జాతి సంస్కృతి, నాగరికత, జాతి కళారూపాల విశిష్టతపై ఆధారపడి ఉంటాయన్నారు. అందుకే తెలుగు సంస్కృతిని మేళవించిన కళారూపాల ప్రదర్శనలు ప్రతివారం నిర్వహిస్తున్నామన్నారు. తెలుగు సంస్కృతికి జీవనాడియైన కూచిపూడికి అధిక ప్రాధాన్యతను కలిగిస్తున్నామన్నారు. కార్యక్రమంలో న్యాయవాది అక్కిపెద్ది రమణ, మృదంగ విద్వాంసులు విజయకుమార్ పాల్గొన్నారు.

**కూచిపూడి వైభవాన్ని చాటిన నృత్యరూపకం**

ప్రముఖ నాట్యాచార్యుడు మురమళ్ల సురేంద్రనాథ్ నృత్య దర్శకత్వంలో హైదరాబాద్‌కు చెందిన ఎస్‌ఫైన్ ఆర్ట్స్ బృందం ప్రదర్శించిన కూచిపూడి శివధృమం నృత్య రూపకం కూచిపూడి నాట్య వైభవాన్ని ఆవిష్కరించింది. కైలాసం నుంచి నటరాజ పాదజనిత కింకణీల నుంచి ఒక కింకణీ జాలువారటం. అది కూచిపూడిగా ఆవిర్భవించటం. కూచిపూడి భాగవతులకు త్యాగరాజస్వామి ఆనంద భైరవిరాగాన్ని దానమివ్వడం, వంటి కథనాలను కళాకారులు అద్భుతంగా ప్రదర్శించారు. దండిభొట్ల వెంకట నారాయణమూర్తి రచనకు డి.శ్రీనివాస వెంకటశాస్త్రి, తేజస్వి, సంగీత గాత్రం అందించారు. గురువుగా ఎం.సురేంద్ర, శివుడుగా లోహిత, పార్వతిగా పెనుకొండ అంజలి, కృష్ణుడుగా మేఘనలు పాత్రలు పోషించారు. చివరిగా కళాకారులను, సీఈవో విజయభాస్కర్ సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.

# దేశానికి బాబు ఆదర్శం

- మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు
- గొల్లపూడిలో ఘనంగా లలితా సహస్రనామ పారాయణం
- నాలుగు వేల మంది భక్తులు

**గొల్లపూడి :** భారతదేశానికే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదర్శం అని, దేశానికే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధికి నిదర్శనం అని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తెలిపారు. గొల్లపూడిలో ఆదివారం సాయంత్రం ఘాట్ వద్ద దుర్గగుడి పాలక మండలి సభ్యులు గూడపాటి పద్మశేఖర్ ఏర్పాటు చేసిన సామూహిక లలిత సహస్రనామ పారాయణలో నాలుగు వేల మంది భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి దేవినేని ఉమా మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా కృష్ణ, గోదావరి నదులను అనుసంధానం చేసి చరిత్ర సృష్టించారని తెలిపారు. గొల్లపూడిలో దైవ కార్యక్రమాలు జరగటం సంతోషంగా ఉందన్నారు. ఒక్క జలవనరుల శాఖలోనే సుమారు 43 వేల కోట్ల ఖర్చు చేసి ప్రాజెక్టులు పూర్తి చేస్తున్నామన్నారు.

**కృష్ణమ్మను గోమాతను సేవిస్తే ఎంతో భాగ్యం: గజల్ శ్రీనివాస్**

సమాజంలో ప్రజలందరూ కృష్ణమ్మను, గోమాతను సేవిస్తే ఎంతో భాగ్యం కలుగుతుందని గజల్ శ్రీనివాస్ తెలిపారు. ముందుగా ఆయన గాన మాధుర్యంతో భక్తి పాటలు వినిపించారు. గొల్లపూడిలో దైవ కార్యక్రమం ఏర్పాటు చేసి కృష్ణమ్మకు హారతులు అర్పించటంతో అమ్మ కటాక్షం భక్తులందరిపైకి వచ్చిందని తెలిపారు. జడ్పీ ఛైర్‌పర్సన్ గద్దె అనురాధ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సంప్రదాయాలు రాష్ట్రంలో ప్రతిచోట కనబడుతున్నాయని తెలిపారు. మహిళలు కృష్ణమ్మకు పెద్ద సంఖ్యలో హారతులు అందించారు. అనంతరం పద్మశేఖర్ అతిథులందరిని అమ్మవారి కండువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో దుర్గగుడి పాలక మండలి అధ్యక్షులు గౌరంగబాబు, కమిటి సభ్యులు, కుమారి సంస్కృతి, రూరల్ ఎంపీపీ వడ్లమూడి జగన్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

## జంబ్లింగ్ వర్డ్స్

1. WLKA ▸ ........................
2. NGKI ▸ ........................
3. DMBU ▸ ........................
4. MEUT ▸ ........................

## జంతర్‌మంతర్

1. ద్భుఅతం ▸ ........................
2. తణంక్ష ▸ ........................
3. త్తిడిఒ ▸ ........................
4. సంవికా ▸ ........................

## చెప్పగలరా?

పాలులో ఉన్నా కానీ వేలులో లేను
యతిలో ఉన్నా కానీ గతిలో లేను
సందులో ఉన్నా కానీ విందులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

## సూక్తి

మనం ఉన్నతంగా ఎదగడానికీ, నష్టపోవడానికీ కారణం మన ఆలోచనలే.



# రోబోల రికార్డ్ బ్రేక్ డ్యాన్స్

**రోబో స్టెప్పు వేస్తే.. అదిరి పోతుంది కదూ! మరి ఒకేసారి వెయ్యికి పైగా రోబోలు కదం తొక్కితే.. డ్యాన్సులు చేసి అదరగొడితే అద్భుతం కదా! ఒకే సైజులోని రోబోలన్నీ కాలంలో ఒకే రీతిలో డ్యాన్స్ చేసి 'గిన్నిస్ పుటల్లో' స్థానం పొందాయి.**

సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి పరిచిన 1069 రోబోలు విభిన్నంగా డ్యాన్స్ చేసి చూపరులను ఆకట్టుకున్నాయి. ప్రపంచ రికార్డును సాధించి గిన్నిస్ పుటలకెక్కాయి. డబ్ల్యు.ఎల్ ఇంటిలెజెంట్ టెక్నాలజీ కంపెనీ లిమిటెడ్ వీటిని రూపొందించింది. 'వన్ గ్రూప్ కంట్రోల్ సిస్టమ్' ప్రోగ్రామ్ ఆధారంగా ఇవి ఏకకాలంలో డ్యాన్స్ చేశాయి. చిందులతో కదం తొక్కిన ఆ రోబోల పేరు 'దోబి'. చైనాలో గతంలో జరిగిన బీర్ ఫెస్టివల్ సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో 1007 రోబోలు బ్రేక్ డ్యాన్స్ చేసి గిన్నిస్ రికార్డు సృష్టించాయి. ఆ రికార్డును 'దోబి' రోబోలు ప్రస్తుతం బద్దలుకొట్టాయి. ఈ దోబి రోబోల ఎత్తు - 47.3 సెంటిమీటర్లు. ఇవి పాటలు పాడటంతో పాటు, ఫుట్‌బాల్ కూడా ఆడతాయి. కుంగ్‌ఫూ కూడా చేయడం విశేషం. వీటి డ్యాన్సింగ్ వీడియోను యూట్యూబ్‌లో గంట వ్యవధిలోనే లక్షల మంది చూశారు.

### మీకు తెలుసా?

షాంగై ఎక్స్‌పో పార్క్‌లో గత సంవత్సరం జరిగిన 'ఫ్రాన్స్ నేషనల్ పెవిలియన్ డే'లో సందర్శకులను అలరించేందుకు నిర్వాహకులు 20 రోబోలతో డ్యాన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతేకాదు వాటితో సాకర్ కూడా ఆడించారు.






### 'రోబో' స్టెప్పుల రికార్డు

ప్రభుదేవా డ్యాన్స్ మెరుపులు, చిరంజీవి స్టెప్పులు అందరికీ తెలుసు. మరి చిందులేసే రోబోలు తెలుసా? చైనా కొత్త సంవత్సర వేడుకల్లో భాగంగా 540 రోబోలు ఒకే వేదికపై డ్యాన్సులు చేసి అలరించాయి. అంతేకాదు ప్రపంచంలోనే అత్యధిక మంది వీక్షించిన టీవీ ప్రోగ్రామ్‌గా అది రికార్డులకెక్కింది. రోబోలు చిందేస్తుంటే 26 డ్రోన్లు ఆ నృత్యాన్ని వీడియో తీశాయి. చైనా సెంట్రల్ టెలివిజన్(సీసీటీవీ) ఈ కార్యక్రమాన్ని ప్రసారం చేయగా 70 కోట్ల మంది వీక్షించటం విశేషం. ప్రపంచంలోనే అత్యధిక ప్రజలు చూసిన కార్యక్రమంగా రోబో డ్యాన్స్ నిలిచింది. సాహిత్యాన్ని, సంగీతాన్ని అనుసరించి కొరియోగ్రాఫర్లు డ్యాన్స్ కంపోజ్ చేస్తారు. అదే విధంగా రోబోలు సంగీతానికనుగుణంగా నృత్యం చేసేలా వీటిని రూపొందించారు. 'ప్రతి రోబోలో 16 స్టీరింగ్ ఇంజిన్లు ఉన్నాయి. మానవుడి తల, కాళ్లు, చేతులు ఏ విధంగా అయితే కదుపుతారో అదే విధంగా రోబోలు కదలడానికి వీలుగా ఈ స్టీరింగ్ ఇంజిన్స్ ఉపయోగపడతాయి.

### రోబోట్ డ్యాన్స్

రోబోలను ఇమిటేట్ చేస్తూ చేసే డ్యాన్సే 'రోబోట్ డ్యాన్స్'. మైఖేల్ జాక్సన్‌తో ఈ డ్యాన్స్ బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. 'డ్యాన్సింగ్ మెషిన్' పాటలో - మైఖేల్, తన సోదరులతో కలిసి 'రోబోట్ డ్యాన్స్' చేశారు. 'బిల్లి జీన్' అనే పాటలో కూడా 'రోబోట్ డ్యాన్స్' చేసి అలరించాడు.


మెల్‌బోర్న్ యూనివర్సిటీలో 'రోబోగాల్స్' అనే బృందం, 318 మంది 'రోబోట్ డ్యాన్స్' చేసి వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం పొందారు.

## ఔనా!




వాసన పసిగట్టే శక్తి శునకాల కన్నా, చీమలకే ఎక్కువ.

## బొమ్మ గీయండి




## దారి కనుక్కోండి





## నవ్వుల్ నవ్వుల్

**అప్పారావు :** ఏరా! వెళ్లినప్పుడు నాలుగు గంటల్లో విజయవాడ వెళ్లావు కదా! వచ్చేటప్పుడు ఎనిమిది గంటలు పట్టిందేం?

**సుబ్బారావు :** కారు తయారు చేసిన వెధవ ఎవడో గానీ, ముందుకు వెళ్లడానికి నాలుగు గేర్లు ఇచ్చాడు. వెనక్కి రావడానికి రెండు గేర్లు మాత్రమే ఇచ్చాడు రా!

**అప్పారావు :** !!!!!!!!!

## టంగ్ ట్విస్టర్స్

1. Upper roller lower roller Upper roller lower roller. ..
2. Swan swam over the sea,
   Swim, swan, swim!
   Swan swam back again
   Well swum, swan!
3. I saw a saw that could out saw any other saw I ever saw.

## చుక్కలు కలపండి



## మీకు తెలుసా?



ప్రపంచంలో రెండు శాతం మందికి మాత్రమే ఆకుపచ్చ రంగు కళ్లు ఉంటాయి.

## జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ : 1. WALK 2. KING 3. DUMB 4. MUTE
జంతర్‌మంతర్ : 1. అద్భుతం 2. తక్షణం 3. ఒత్తిడి 4. వికాసం
చెప్పగలరా? : పాయసం





రాఘవయ్య పార్కు,బందరు రోడ్డు, రాజీవ్‌పార్కులో ఫౌంటెన్

# పచ్చలహారంలా...పార్కులు

ఎండి పోయిన మొక్కలు, జర్రు బుర్రున జారే బురద నేల.. పనికిరాని ఆట వస్తువులు, ఉపయోగంలో లేని బోటింగ్. ఇదీ నిన్న మొన్నటి వరకు నగరంలోని పార్కుల దుస్థితి. ఇపుడు ఆ పరిస్థితికి స్వస్తి పలుకుతూ కార్పొరేషన్ పచ్చదనపు పచ్చలహారాన్ని పార్కులకు అలంకరిస్తోంది. సౌకర్యాల తో సందర్శకులకు ఆహ్వానం పలుకుతోంది. నగర కమిషనర్ జె.నివాస్ ఆధ్వర్యంలో వీఎంసీ అధికారులు పార్కుల అభివృద్ధికి రంగం సిద్ధం చేశారు. అనుకున్నదే తడవుగా ఐదు పార్కుల అభివృద్ధికి ముందడుగు వేశారు.

- పార్కుల అభివృద్ధిపై వీఎంసీ దృష్టి
- లక్షల నిధులతో డెవలప్‌మెంట్
- చిన్నారుల ఆటపాటలకు అనుగుణంగా ప్లే ఐటమ్స్, గ్రీనరీ
- మరో పది పార్కుల అభివృద్ధికి ప్రణాళికలు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

నగరంలోని రాజీవ్‌గాంధీ పార్కు, కేఎల్ రావు, చిట్టి పార్కు, రాఘవయ్య పార్కు అభివృద్ధితోపాటు పాత బస్టాండు ఎదురు మరో నూతన పార్కు అభివృద్ధిని కార్పొరేషన్ చేపట్టింది. దీంతోపాటు బందరు కెనాల్‌ను స్క్రూబ్రిడ్జి వరకు పచ్చదనంతో నింపేసే విధంగా రూ.రెండు కోట్ల వ్యయంతో అభివృద్ధి చేసేందుకు కమిషనర్ కార్యరంగం సిద్ధం చేస్తున్నారు.

నవ్య నగరిలో సందర్శకులను అలరించే ప్రదేశాలే కరువయిన నేపథ్యంలో నగర ప్రజలకు ఆనందం అందించే విధంగా పార్కుల అభివృద్ధికి వీఎంసీ నడుం బిగించింది. నిన్న మొన్నటి వరకు అందుబాటులో ఉన్న కొద్దిపాటి పార్కులు కూడా దీనస్థితికి చేరడంతో చిన్నారులకు, పెద్దలకు సెలవు సమయాల్లో మల్టీప్లెక్స్‌లే వినోద ప్రదేశాలుగా మారాయి. ఇపుడు ఆ పరిస్థితిని మారుస్తూ ప్రజలను పార్కుల వైపు అడుగులు వేయించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు.

### నవ్య శోభలో రాఘవయ్యపార్కు

ఐదేళ్ల నుంచి నిరుపయోగంగా మారిన రాఘవయ్య పార్కుకు మళ్లీ నవ్య శోభ రూపుదిద్దుకుంది. విద్యుద్దీపాలంకరణ, వాటర్ ఫౌంటేన్లు, గ్రీనరీతో పాత కళను కొత్తగా పరిచయం చేస్తోంది. ఇటీవల పలుమార్లు ఆ పార్కును పరిశీలించిన నగర కమిషనర్ ఆ పార్కు వివరాలను సేకరించి అభివృద్ధికి అధికారులను ఆదేశించగా, యుద్ధ ప్రాతిపదికన ఆ పార్కును అందంగా తీర్చిదిద్దారు. నగరంలోని ఏకైక బోటింగ్ పార్కుగా పేరెన్నికగన్న కేఎల్ రావు పార్కు కొన్నేళ్లుగా మూలనపడింది. ఏడాదిన్నర క్రితం హడ్కో నుంచి రూ.30లక్షల 30వేలు మంజూరైనా అభివృద్ధి పనులు ముందుకు సాగలేదు. దీనిపై వీఎంసీ అధికారులు చేతివాటం ప్రదర్శిస్తున్నారంటూ పలు అనుమానాలు కూడా వెలువడ్డాయి. అయితే ప్రస్తుత కమిషనర్ రాకతో ఆ పార్కుకు అభివృద్ధి దశ పట్టింది. బోటింగ్‌తో పాటు, గ్రీనరీ, చిన్నారుల ఆట వస్తువుల మరమ్మతులు, పలు సౌకర్యాలు కల్పించడంతో ఆ పార్కుకు సందర్శకుల తాకిడి పెరిగింది.

### ఇతర పార్కులు

చిట్టి పార్కులో గ్రీనరీ, కాంపౌండ్ వాల్, ఫౌంటేన్, ప్లే ఐటమ్స్ ఏర్పాటుచేశారు. మట్టి లెవల్స్ తక్కువగా ఉన్న కారణంగా మరో 2-3 ట్రాక్టర్ల మట్టిని ఏర్పాటు చేస్తున్నట్లుగా అధికారులు వివరిస్తున్నారు. రూ.ఎనిమిది లక్షలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు చెబుతున్నారు. పాతబస్టాండు ఎదురుగా నిన్న మొన్నటి వరకు ఆటో, రిక్షా స్టాండ్లకు ఆలవాలంగా మారి, నిరుపయోగంగా ఉన్న స్థలాన్ని అభివృద్ధి చేసి అందమైన పార్కుగా తీర్చిదిద్దారు. సుమారు 20.5లక్షల అంచనాలతో వాటర్ ఫౌంటేన్, వాల్ క్లోడింగ్ బుద్ధ విగ్రహం, గ్రీనరీతోపాటు సివిల్ వర్కులను కూడా ఆ పార్కులో పూర్తి చేశారు.

### రెండు కోట్లతో బందరు కెనాల్

నగరానికి రాకపోకల సాగించే మధ్యలో వారధి నుంచి స్క్రూబ్రిడ్జి వరకు ఉన్న బందరు కెనాల్‌ను రూ.2కోట్ల వ్యయంతో సుందరంగా పచ్చదనంతో నింపాలని కార్పొరేషన్ ఉద్యానవన శాఖ అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఇందుకోసం నాలుగు నెలల నుంచి ఆ ప్రాంతాన్ని ప్రజారోగ్యశాఖ ఆధ్వర్యంలో చెత్త నిర్మూలన నిర్వహించి, పారిశుధ్యాన్ని ఏర్పాటు చేస్తున్నారు. కార్పొరేషన్ ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా అభివృద్ధికి అవసరమయ్యే రెండు కోట్ల నిధులను టూరిజం శాఖ నుంచి తీసుకునేందుకు మునిసిపల్ కమిషనర్ ప్రయత్నిస్తున్నారు. అనంతరం కొద్ది నెలల్లోనే ఆ పనులను ప్రారంభించే అవకాశాలున్నట్లుగా అధికారులు స్పష్టం చేస్తున్నారు.



పాతబస్తీ చిట్టి పార్కు



ఎంజీ రోడ్డు కేశినేని భవన్ వద్ద పార్కు

## రాఘవయ్య పార్కులో ఏర్పాట్లపై కమిషనర్ ఆరా



పార్కులో ప్రత్యేక ఆకర్షణగా సెల్ఫీ పాయింట్

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

పనిచేయడమే కాదు, నిర్వహణ తీరును కూడా నిర్లక్ష్యం చేయకూడదన్న నిబంధనతో పనిచేస్తున్న నగర కమిషనర్ జె.నివాస్ రాఘవయ్య పార్కును ఆదివారం సాయంత్రం ఆకస్మికంగా పరిశీలించారు. వీఎంసీ సిబ్బందితో కలిసి పర్యటించిన ఆయన ఏర్పాట్ల పనితీరుపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పార్కుకు వచ్చిన సందర్శకులతో మాట్లాడిన ఆయన ఏర్పాట్లపట్ల వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సందర్శకులు హర్షం వ్యక్తం చేస్తూ తాము 25 ఏళ్ల కిందట ఇక్కడకు వచ్చేవాళ్లమని అప్పటి నుంచి ఇప్పటి వరకు ఇలాంటి ఏర్పాట్లు ఈ పార్కులో లేవని కమిషనర్‌తో చెప్పారు. పార్కులో ఏర్పాటుచేసిన సెల్ఫీ పాయింట్ పార్కుకే ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుండగా, మరి కొన్ని పాయింట్లు ఏర్పాటుచేస్తే బాగుంటుందన్న స్థానికుల కోరిక మేరకు స్పందించిన కమిషనర్ మరో రెండు సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేయాల్సిందిగా సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చారు. పార్కులో ఎలాంటి అసాంఘిక సంఘటనలు జరిగినా వెంటనే అందుబాటులో ఉండే అధికారులకు తెలియజేయాలని లేదా 103 ద్వారా ఫిర్యాదులు అందిస్తే తక్షణమే చర్యలు తీసుకుంటామని కమిషనర్ నివాస్ తెలిపారు.



పార్కును పరిశీలిస్తున్న కమిషనర్

## జలక్రీడల అకాడమీ నిర్మాణానికి స్థల పరిశీలన

**నాగాయలంక :** కొద్దిరోజుల్లో నాగాయలంకకు తాత్కాలిక జలక్రీడల అకాడమీని స్థాపించి ఒక ఈవెంట్‌ను ప్రారంభిస్తామని కైటింగ్ సొసైటీ రాష్ట్ర కార్యదర్శి సాంబశివారెడ్డి చెప్పారు. ఆదివారం పుష్కరఘాట్ సమీపంలోని జలక్రీడల అకాడమీ నిర్మాణానికి అనువైన 70 సెంట్ల స్థలాన్ని సాంబశివారెడ్డి పరిశీలించారు. జలక్రీడలకు ఈ ప్రాంతం అనుకూలంగా ఉంటుందని ఆయన వెల్లడించారు. అనంతరం తహసీల్దార్ ఎస్.నరసింహారావు, ఎంపీపీ సజ్జా గోపాలకృష్ణ, గ్రామ ప్రముఖులు మండవ బాలవర్ధిరావు తదితరులతో జలక్రీడల స్థాపన గురించి చర్చించారు.

## భక్తులతో పోటెత్తిన సుబ్బారాయుడి ఆలయం

**మోపిదేవి :** మోపిదేవిలోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయం అధిక సంఖ్యలో విచ్చేసిన భక్తులతో కిటకిటలాడింది. ఆదివారం ప్రత్యేకత కావటంతో పలు ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు స్వామి దర్శనం కోసం బారులు తీరారు. నాగపుట్టలో పాలుపోసి స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈవో ఎం.శారదాకుమారి ఆధ్వర్యంలో ఆలయ సహాయకులు మధుసూదనరావు, నాగమల్లేశ్వరరావులు భక్తులకు అవసరమైన ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## రైతుబజార్ ధరలు



(నిన్నటివి)

టమాటో 39-00, వంకాయ (గులాబీ) 26-00,వంకాయ(గుండ్రం) 22-00, బెండ కాయలు16-00, పచ్చిమిర్చి-సన్నం 20-00, కాకరకాయలు 10-00, బీర నాటు 14-00, క్యాబేజీ 19-00, క్యారెట్ 44-00, దొండకాయలు 22-00, బంగాళా దుంపలు 13-00/10-00, ఉల్లిపాయలు 21-00, గోరుచిక్కుళ్ళు 20-00, దోస 12-00, సొరపెద్ద/చిన్న 10-00/8-00, పొట్ల 10-00 /8-00, అరటి1కి 8-00/7-00, చిక్కుళ్లు నాటు 38-00, చిక్కుళ్లు హైబ్రిడ్ 22-00, చామదుంప 25-00, మునగ పెద్దది/ చిన్నది 6-00/5-00, ఆకుకూరలు 2-00, కంద కేజీ 24-00, బీట్‌రూట్ 22-00, కాప్సికం 47-00, కీర దోస 18-00, ఫ్రెంచ్ బీన్స్ 58-00, ఆ కాకర-120, పెండలం- 20, నిమ్మకాయలు డజను 14-00/12-00, బొప్పాయి 22-00, కొత్తిమీర కట్ట 10-00/5-00, పొదీన 3-00/ 7-00, ముల్లంగిదుంప (ఒకటికి)8-00

## గరుడ, ఇంద్ర బస్సు రిజర్వేషన్



విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ నుంచి దూర ప్రాంతాలకు వెళ్లు ఆర్టీసీ సర్వీసులు

| సర్వీసు | సమయం | బస్సు | 21 | 22 | 23 | 24 |
|---|---|---|---|---|---|---|
| 35105 | ఉ.04.30 | (మియాపూర్,గ) | 25 | 45 | 42 | 45 |
| 3565 | ఉ.05.30 | (మియాపూర్,గ) | 27 | 46 | 38 | 47 |
| 3567 | ఉ.06.30 | (మియాపూర్,గ+) | 32 | 42 | 43 | 47 |
| 3581 | ఉ.07.30 | (బీహెచ్ఈఎల్,గ) | 36 | 46 | 45 | 47 |
| 3657 | ఉ.10.30 | (మియాపూర్,గ) | 44 | 47 | 41 | 44 |
| 3858 | ఉ.11.30 | (ఆర్‌జీఐఏ-గరుడ) | 16 | 32 | 22 | 31 |
| 3559 | మ.13.00 | (ఏఎస్‌రావు,గ) | 38 | 39 | 37 | 39 |
| 3571 | మ.13.30 | (బీహెచ్ఈఎల్) | 39 | 44 | 43 | 39 |
| 35117 | మ.14.15 | (ఆర్‌జీఐఏ,గ) | 35 | 39 | 39 | 29 |
| 3583 | మ.14.30 | (మియాపూర్,గ+) | 44 | 43 | 46 | 40 |
| 3886 | మ.15.00 | (ఆర్‌జీఐఎపి,గ) | 21 | 27 | 30 | 29 |
| 3573 | మ.15.30 | (మియాపూర్,గ+) | 40 | 47 | 47 | 43 |
| 3585 | సా.4.30 | (మియాపూర్,గ) | 45 | 45 | 43 | 34 |
| 35133 | సా.5.00 | (మియాపూర్,గ) | 44 | 46 | 45 | 43 |
| 35135 | సా.05.30 | (మియాపూర్,గ) | 45 | 40 | 47 | 38 |
| 35085 | సా.06.30 | (మియాపూర్,గ) | 47 | 45 | 46 | 37 |
| 35189 | రా.9.00 | (ఆర్‌జీఐ,గ) | 26 | 24 | 33 | 40 |
| 35155 | రా.10.00 | (మియాపూర్,గ) | 20 | 22 | 22 | 22 |
| 35179 | రా.10.00 | (ఆర్‌జీఐ, ఏపీ,వె) | 08 | 16 | 17 | 18 |
| 3938 | రా.10.00 | (మధురవాడ,గ) | 31 | 38 | 33 | 20 |
| 9377 | రా.11.15 | (మియాపూర్,గ) | 37 | 39 | 38 | 38 |
| 3575 | రా.10.15 | (మియాపూర్,ఏసీ) | 46 | 47 | 37 | 39 |
| 3599 | రా.10.45 | (మియాపూర్,గ) | 42 | 46 | 44 | 45 |
| 3633 | రా.10.30 | (మియాపూర్,గ+) | 45 | 40 | 45 | 46 |
| 3579 | రా.10.45 | (ఏఎస్‌రావు, గ) | 39 | 37 | 37 | 34 |
| 3838 | రా.11.00 | (మియాపూర్,గ+) | 45 | 46 | 46 | 44 |
| 3569 | రా.11.15 | (మియాపూర్,గ) | 31 | 35 | 39 | 36 |
| 3545 | రా.11.30 | (బీహెచ్ఈఎల్) | 38 | 45 | 42 | 40 |
| 3872 | సా.5.00 | (బెంగళూర్, గ) | 33 | 32 | 25 | 23 |
| 3874 | సా.6.00 | (బెంగళూర్, గ) | 23 | 37 | 35 | 20 |
| 35115 | రా.8.30 | (వీజేఏ-సీఎన్ఐ,గ) | 32 | 37 | 36 | 35 |
| 3918 | రా.9.30 | (వీజేఏ-సీఎన్ఐ, గ) | 35 | 32 | 36 | 37 |
| 3876 | రా.8.00 | (కుప్పం, గ) | 34 | 30 | 28 | 20 |
| 47140 | రా.10.00 | (తిరుపతి,ఏసీ) | 41 | 46 | 43 | 39 |
| 47138 | రా.10.30 | (తిరుపతి,ఏసీ) | 36 | 39 | 45 | 31 |
| 35103 | రా.10.30 | (విశాఖ, ఇంద్ర) | 37 | 38 | 34 | 36 |
| 6058 | రా.9.45 | (కడప ఇంద్ర) | 32 | 34 | 25 | 04 |
| 6727 | రా.6.15 | (విజయ-ఏటీపీ) | 31 | 31 | 36 | 08 |

వివరాలకు ఫోన్ : 0866- 2523928లో సంప్రదించవచ్చు



అడ్వాన్స్‌డ్ ఫౌండేషన్ కోర్సు కోసం నూతనంగా నిర్మించిన భవనం

**సర్కారీ స్కూళ్లంటే నిర్లక్ష్యం అన్నది నిన్నటి మాట. కార్పొరేట్ యాజమాన్యం కంటే మేలన్నది నేటి భావన. విద్యారంగం అభివృద్ధి నేపథ్యంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన సంస్కరణలు క్రమంగా సర్కారీ పాఠశాలలకు సరికొత్త ఇమేజ్‌ను తెచ్చి పెడుతోంది. మున్సిపల్ పాఠశాలల్లో తెలుగు మీడియాన్ని ఎత్తివేసి, ఇంగ్లీషు మీడియం కొనసాగించడం, ప్రతిష్ఠాత్మకంగా గురుకులాలు ప్రారంభించడంతో ప్రైవేట్ యాజమాన్యాలు ఆందోళన చెందుతున్నాయి. ఈ పాఠశాలల్లో ఆరు నుంచి పదో తరగతి వరకు కెరీర్ ఫౌండేషన్ కోర్సు (సీఎఫ్‌సీ), వారి నుంచి ఎంపిక చేసిన విద్యార్థులకు ఐఐటీ సంస్థల్లో సీట్లు సాధించడమే లక్ష్యంగా అడ్వాన్స్‌డ్ ఫౌండేషన్ కోర్సు (ఏఎఫ్‌సీ) నిర్వహిస్తుండడంతో ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని ఉపాధ్యాయ వర్గాలు చెబుతున్నాయి. మున్సిపల్ పాఠశాల విద్యార్థుల తలరాతను మార్చే ఏఎఫ్‌సీపై ప్రత్యేక కథనం.** - విజయవాడ సెంట్రల్

# కార్పొరేట్ సొగసు

● నాణ్యమైన విద్య అందించేందుకు చర్యలు ● ప్రతిష్ఠాత్మకంగా అడ్వాన్స్‌డ్ ఫౌండేషన్ కోర్సు
● దూసుకుపోతున్న ప్రభుత్వ పాఠశాలలు ● ఆందోళనలో కార్పొరేట్ యాజమాన్యాలు

కేజీ నుంచి పీజీ వరకు నాణ్యమైన విద్య నందించే లక్ష్యంతో పనిచేస్తున్న ప్రభుత్వం మున్సిపల్ పాఠశాలల విద్యార్థులకు ఐఐటీ శిక్షణ అందించాలన్న లక్ష్యంతో అడ్వాన్స్‌డ్ ఫౌండేషన్ కోర్సును నగరంలో ప్రారంభించింది. ప్రభుత్వ ఆలోచనకు ఏఎఫ్‌సీలో పనిచేస్తున్న గవర్నర్‌పేటలోని సీవీఆర్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో గత ఏడాది చివరిలో ప్రారంభించిన ఏఎఫ్‌సీ ప్రథమ బ్యాచ్ విజయవంతమయింది. ఆ అనుభవంతో మరిన్ని వనరులు సమకూర్చుకుని 2017-18 విద్యా సంవత్సరానికి సమర్థవంతంగా తరగతులు కొనసాగిస్తోంది.

కార్పొరేట్‌కు దీటుగా విద్యార్థుల్ని తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయ బృందం కఠోర శ్రమతో ముందుకు సాగుతోంది. ఏఎఫ్‌సీ విద్యార్థుల కోసం ప్రత్యేక సిలబస్‌ను డిపార్ట్‌మెంట్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ రూపొందించింది. ప్రత్యేక పాఠ్య పుస్తకాలు కూడా ముద్రించింది.




### ప్రతిభావంతులైన ఉపాధ్యాయుల ఎంపిక...

నగర పాలక సంస్థ ఉన్నత పాఠశాలల్లో చేస్తున్న ప్రతిభావంతులైన 11మంది టీచర్లను ఏఎఫ్‌సీ ఇన్‌స్టిట్యూట్‌కు కేటాయించారు.

### ఇబ్బందులున్నా సవ్యంగానే ఉంది
**మస్తాన్‌రావు, అడ్మినిస్ట్రేటివ్ అధికారి**



ఏర్పాటు చేసి ఏడాది కూడా కాని కారణంగా కొన్ని ఇబ్బందులున్నప్పటికీ విద్యాపరంగా ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటివరకు పది వీక్లీ టెస్ట్‌లు జరిగాయి. రాష్ట్ర వ్యాప్తంగా 16 సెంటర్లలో కోర్సు నడుస్తోంది. ఫలితాల్లో టాప్ 5లో ఈ సెంటర్ విద్యార్థులున్నారు. వారిలో ఎంతో ఆసక్తి కనబడుతోంది.

### వెంటాడుతున్న సమస్యలు

పాఠశాలల్లో మంచినీటి సమస్య ఉంది. ఉపాధ్యాయులే సొంత ఖర్చుతో ఏర్పాటు చేస్తున్నారు. క్యాంపస్‌కు అటెండర్, వాచ్‌మెన్ లేరు. కూర్చోడానికి స్టాఫ్ రూం, విద్యార్థులు చదువుకోడానికి లైబ్రరీ లేదు. తరగతి గదులకు ఫ్లోరింగ్ చేయని కారణంగా పిల్లలకు గాయాలవుతున్నాయని ఉపాధ్యాయులు వాపోతున్నారు. తరగతి గదులు మినహా మరో గది లేని కారణంగా మెటీరియల్ భద్రపర్చుకునే అవకాశం లేకుండా ఉంది.

### ఇంటిగ్రేడెడ్ విధానంలో వారాంతపు పరీక్షలు

ఏఎఫ్‌సీలో ప్రవేశం పొందిన విద్యార్థులకు ప్రతి సోమవారం పరీక్ష ఉంటుంది. నెలకు నాలుగు విడతలుగా మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, సోషల్, ఇంగ్లీషు సబ్జెక్టులు కలిపి ఇంటిగ్రేడెడ్ విధానంలో 80 ప్రశ్నలతో వారాంతపు పరీక్షలు ఏర్పాటు చేశారు. మొత్తం ప్రశ్నలకు మార్కులు 320. ప్రతి ప్రశ్నకు 4 మార్కులు ఉంటాయి. తప్పు జవాబుకు మైనస్ మార్కులుంటాయి. రాష్ట్ర వ్యాప్తంగా 16 ఏఎఫ్‌సీ పాఠశాలల్లో ఒకేరోజు పరీక్ష నిర్వహించి సబ్జెక్టుల వారీగా ర్యాంకులు ప్రకటిస్తారు.

### ఏఎఫ్‌సీలో ప్రవేశం ఎలా...

నగరంలోని 28 మున్సిపల్ ఉన్నత పాఠశాలల్లో ఆరు నుంచి పదో తరగతి చదివే విద్యార్థులకు ఐదు కామన్ ప్రాక్టీసు పరీక్షలు నిర్వహించి, అందులో ప్రతిభ చూపిన వారిని ఏఎఫ్‌సీకి ఎంపిక చేస్తారు. ఈ ఏడాది మొత్తం 980 మంది పాల్గొనగా, అందులో 150మందిని ఎంపిక చేశారు. క్లాసుకు 30మంది చొప్పున 150 మంది 6, 7, 8, 9, 10 తరగతులకు ఎంపిక చేసి ఏఎఫ్‌సీకి తరలించారు. ప్రస్తుతం ఆరో తరగతిలో 22 మంది, ఏడులో 30, ఎనిమిదిలో 30, తొమ్మిదిలో 31, పదో తరగతిలో 32 మంది విద్యార్థులున్నారు. వారిని వారు చదివే ప్రధాన పాఠశాల నుంచి రోజూ కార్పొరేషన్ వారి వ్యాను, షీ ఆటోల్లో ఫౌండేషన్ కోర్సు బోధిస్తున్న సీవీఆర్ స్కూల్‌కు తీసుకువచ్చి, సాయంత్రం వారి స్కూల్స్ వద్ద విడిచిపెడతారు. పాఠ్య పుస్తకాలు, దుస్తులు, మధ్యాహ్న భోజనం అందజేస్తారు. ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు బోధన సాగుతోంది.

### ఇప్పటి నుంచే పోటీ పరీక్షలకు సమాయత్తం
**ఎస్.రమేష్, కెమిస్ట్రీ టీచర్**



వారం వారం పరీక్షలు నిర్వహిస్తున్న కారణంగా విద్యార్థుల్లో పోటీ తత్వం పెరుగుతోంది. ఈ పరీక్షలకు కావలసిన ప్రాథమిక అంశాల్లో వారు ఆసక్తి చూపుతున్నారు. వారికి అందిస్తున్న మెటీరియల్‌తో వారిలో చదువు పట్ల ఆసక్తి పెరుగుతోంది.

### ఉపాధ్యాయులంతా సీనియర్లే
**బి.రాంబాబు, మ్యాథ్స్ లెక్చరర్**



కోర్సు చెప్పేందుకు ముందుకు వచ్చిన ఉపాధ్యాయులంతా సీనియర్లే. పదేళ్ల పైబడి సబ్జెక్టుల్లో బోధన చేస్తున్నారు. 8మంది ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే టీచర్ల పిల్లలు ఇక్కడ చదువుతున్నారంటే ఇది ఎంత మంచి కోర్సు అన్నది అర్థమౌతుంది.

### ల్యాబ్‌ను అభివృద్ధి చేస్తే బాగుంటుంది
**ఆర్.ఏ.గణపతిరావు, మ్యాథ్స్ టీచర్**

ప్రభుత్వం అన్ని మౌలిక సదుపాయాలూ కల్పించింది. విద్యార్థులకు ల్యాబ్, లైబ్రరీ సదుపాయం కూడా కల్పిస్తే బాగుంటుంది.

విద్యార్థులు కూడా స్టాండర్డ్స్‌ను అందుకుంటున్నారు. ఇంటి వద్ద కూడా వర్క్ చేస్తున్నారు. ప్రభుత్వ కృషికి ఉపాధ్యాయుల పూర్తి సహకారం అందుతోంది.



### టాప్ ఫైవ్‌లో ఉన్నా
**కె.గీతిక, ఆరో తరగతి, వన్‌టౌన్**



ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్ బాగా చెబుతున్నారు. ప్రతి వారం జరిగే పరీక్షల్లో టాప్ ఫైవ్‌లో ఉన్నా. గతంలో కన్నా ఎక్కువ చదవాలనిపిస్తోంది. దుస్తులు, భోజనం, పుస్తకాలు వారే సమకూరుస్తారు.

### మ్యాథ్స్, సైన్స్ బాగా చెబుతున్నారు
**డి.భాగ్యవతి, ఏడో తరగతి, పీఎస్ఎం స్కూల్**



స్టడీ బాగుంది. రీజనింగ్ నేర్పుతున్నారు. పోటీపరీక్షలకు కావల్సిన అన్ని టిప్స్ బోధిస్తున్నారు. సైన్స్, మ్యాథ్స్ సబ్జెక్టుల్లో బోధన బాగుంది.

### ఇంట్రెస్ట్ పెరిగింది
**మనోజ్, ఎనిమిదో తరగతి, ఎస్ఎన్‌పురం**



ఏకేటీపీఎంలో చదువుతున్నా. ఫౌండేషన్ కోర్సుకు ఎంపికయ్యా. సబ్జెక్టులతోపాటు కోర్సుపై ఆసక్తి పెరుగుతోంది. కార్పొరేట్ స్కూల్స్ కన్నా బాగా చెబుతున్నారు.

### బేసిక్స్ బాగా వస్తున్నాయి
**పావని, తొమ్మిదో తరగతి, ఎస్ఎన్‌పురం**



రోజూ షీ ఆటోలో వస్తున్నా. సబ్జెక్టుల్లో బేసిక్స్ బాగా వస్తున్నాయి. ఇక్కడకు వచ్చాక సబ్జెక్టులో ఇంప్రూవ్ అయ్యా. అనుభవజ్ఞులైన టీచర్లు రూపొందించిన పేపర్లతో వీక్లీ టెస్ట్‌లు పెడుతున్నారు.

### బాగా చెబుతున్నారు
**సిహెచ్.వర్ధని, పదో తరగతి, పటమట**



టీచర్లు బాగా చెబుతున్నారు. రెగ్యులర్ టెన్త్ సబ్జెక్టులతోపాటు ఫౌండేషన్ కోర్సు బోధిస్తున్నారు. ప్రతివారం పరీక్షలు పెట్టి రిజల్ట్ ఇస్తున్న కారణం గా బాగా చదవాలనే ఆసక్తి పెరుగుతోంది.


యలమంచిలి గౌరంగబాబును సత్కరిస్తున్న సంఘం నేతలు

## గౌరంగబాబుకు సత్కారం

**ఆంధ్రజ్యోతి, విజయవాడ :** దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం ఛైర్మన్‌గా నియమితులైన యలమంచిలి గౌరంగబాబును కమ్మ విద్యార్థి సహాయ సంఘం ఘనంగా సత్కరించింది. విజయవాడలోని సిద్ధార్థ ఆడిటోరియంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో సంఘ నాయకులు పర్వతనేని ప్రభాస్, చనుమోలు కృష్ణారావు, నల్లూరి వెంకటేశ్వరరావు తదితరులు ఆయనకు జ్ఞాపికను అందజేసి, శాలువా కప్పి సత్కరించారు.

### సబ్ జూనియర్ బేస్‌బాల్ చాంపియన్ షిప్‌లో
## జిల్లా బాలికలకు ద్వితీయ స్థానం

**లబ్బీపేట స్పోర్ట్స్ :** కడప జిల్లా జమ్మలమడుగులో జరుగుతున్న రాష్ట్ర అంతర్ జిల్లాల సబ్ జూనియర్ బేస్‌బాల్ చాంపియన్ షిప్‌లో జిల్లా బాలుర జట్టు చాంపియన్ షిప్‌ను, బాలికల జట్టు ద్వితీయ స్థానాన్ని గెలుపొందారు. జమ్మలమడుగులో మూడు రోజులుగా జరుగుతున్న ఈ చాంపియన్ షిప్ ఆదివారంతో ముగిసింది. బాలుర విభాగంలో కృష్ణా మొదటి స్థానం, కడప ద్వితీయ స్థానం, ప్రకాశం తృతీయ స్థానాల్లో నిలువగా బాలికల విభాగంలో కడప ప్రథమం, కృష్ణా ద్వితీయ, గుంటూరు తృతీయ స్థానాల్లో నిలచాయి. బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కడప జిల్లా క్రీడాభివృద్ధి అధికారి, శాప్ పరిశీలకుడు ఎం.ఎస్.ఉమాశంకర్ పాల్గొని విజేతలకు ట్రోఫీలు అందజేశారు. కార్యక్రమంలో కడప జిల్లా బేస్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు సి.సుధీర్‌రెడ్డి, రాష్ట్ర సంఘం కార్యదర్శి ఎం.వి.సత్యప్రసాద్, అధ్యక్షుడు డి.సజ్జనరావు, ఎస్.సాంబశివరావు, నవీన్ కుమార్ పాల్గొన్నారు.




అర్బన్ పెవిలియన్ నమూనా చిత్రాలు రాత్రి, పగలు



ఆంధ్రరత్న పార్కు పక్కన నిర్మాణ పనులు

# పట్టణాల్లోనూ రచ్చబండలు

● నిరుపయోగం, దుర్వాసన వెదజల్లే ప్రభుత్వ స్థలాల్లో అర్బన్ పెవిలియన్ల నిర్మాణం
● రీసైక్లింగ్ వస్తువులను వినియోగించి... ● స్క్రాప్ పార్కే స్ఫూర్తిగా...

**సత్యనారాయణపురం :** చేయి చేయి కలిపారు... సృజనకు పదును పెట్టారు... ఉపయోగపడని సామగ్రి (రీసైక్లింగ్)తో, నగరంలో వినియోగంలో లేని స్థలాలను సుందరీకరించడానికి వారు ముందడుగు వేశారు. నిడమానూరులోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ (స్పా) కళాశాల విద్యార్థులు వినూత్న ఆలోచనలతో నగర వాసులకు ఆహ్లాదం కలిగించడానికి భాగస్వాములై గ్రామాల్లో రచ్చబండల మాదిరి అర్బన్ పెవిలియన్ నిర్మాణాలు చేస్తున్నారు. అవి అందుబాటులోకి వస్తే ప్రజలకు ఆహ్లాదంతోపాటు డంపర్‌బిన్ల నుంచి వచ్చే దుర్వాసనకు కూడా స్వస్తి చెప్పవచ్చని అంటున్నారు.

### ఏమిటీ అర్బన్ పెవిలియన్లు...

ఆర్కిటెక్చర్ విద్యార్థులు ఫెస్ట్ కోసమే కాక పర్యావరణం కాపాడాలనే ఆలోచనతో నగరంలో చెత్తాచెదారం వేసే ప్రాంతాలను ఆహ్లాదకరంగా మార్చడానికి 34మంది భాగస్వాములై కొంతమంది పని వారితో కలిసి అర్బన్ పెవిలియన్లను నిర్మిస్తున్నారు. సత్యనారాయణపురంలో ఆంధ్రరత్న పార్కు పక్కన డంపర్ బిన్లు ఉన్నా యి. చెత్తాచెదారం రోడ్లపై చేరడంతో దుర్వాసన వెదజల్లి అధ్వానంగా కనిపించేది. వాటి నిర్మాణానికి ఈ ప్రాంతాన్ని (సుమారు 64 చదరపు మీటర్లు) ఎంచుకున్నారు. చెత్త బయటకు కనిపించకుండా ఈ ప్రాంతాన్ని సుందరీకరిద్దామనుకున్నారు స్పా విద్యార్థులు. అధికారుల అనుమతితో కార్పొరేషన్ స్థలంలో అర్బన్ పెవిలియన్ నిర్మాణం మొదలుపెట్టారు. ముందుగా డంపర్‌బిన్లు తీయించి శుభ్రం చేశారు. స్థలాన్ని చదును చేసి అరుగులు, మెట్లు కట్టారు. వాటి నిర్మాణానికి సైకిల్ రిమ్ములు, ఇటుకలు, మెటల్ స్క్రాప్ (రీసైక్లింగ్ సామగ్రి) ఉపయోగిస్తున్నారు. ఎండ, వాన నుంచి రక్షణగా పైన షెల్టర్ అమరుస్తున్నారు. సిమెంట్ బల్లలు, బ్లాకులు సిద్ధం చేస్తున్నారు. వాటి మధ్య పచ్చదనం పెంచే ఏర్పాట్లు చేశారు. సుమారు 120మంది ఒకేసారి కూర్చునేలా, కమ్యూనిటీ సమావేశాలు నిర్వహించుకునేలా ట్రాన్స్‌ఫార్మింగ్ ప్లేసుల్లా మారుస్తున్నారు. సైకిల్ రిమ్ములు, వెదురు కర్రలు ఉపయోగించి వివిధ ఆకృతులతో అందమైన డిజైన్లను ఏర్పాటుచేస్తున్నారు.

### ఆహ్లాదభరిత నిర్మాణం

నాసా (నేషనల్ అసోసియేషన్ ఆఫ్ స్టూడెంట్స్ ఆర్కిటెక్చర్ ఫెస్ట్)లో భాగంగా స్పా కళాశాల విద్యార్థులు అర్బన్ పెవిలియన్ల నిర్మాణాలు చేపట్టారు. నగరంలోని సత్యనారాయణపురం, రైల్వేస్టేషన్ సౌత్ ఎంట్రన్స్ వద్ద, బృందావన్ కాలనీ పరిసరాల్లో నిరుపయోగంగా వదిలేసిన స్థలాలను, చెత్త నిండి దుర్వాసన వెదజల్లుతున్న ప్రాంతాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు.

### చెత్త కనిపించదు.. వాసన రాదు..

పెవిలియన్ల సమీపంలో స్మార్ట్‌బిన్లు ఏర్పాటు చేస్తున్నారు. వాటిల్లో చెత్తవేస్తే బయటకు కనిపించదు. స్థానికులు కూడా వచ్చి చెత్త వేయొచ్చు. దాని నుంచి వచ్చే దుర్వాసన బయటకు రాదు.

### పెవిలియన్ల వద్దకొస్తే సంతోషమే

చక్కని గ్రీనరీ, వివిధ వస్తువులతో చేసిన కళాకృతులు, రాత్రి వేళ దీపాల కాంతులతో పెవిలియన్ వద్ద కొస్తే సంతోషమే. ఏ సమయంలోనైనా పిన్న, పెద్ద ఇక్కడకొచ్చి సరదాగా గడపొచ్చు. వీకెండ్‌లో ఇదొక పిక్నిక్ స్పాట్‌గా మారుతుంది.



స్పా విద్యార్థుల బృందం



శ్రమదానం చేస్తూ...

### స్క్రాప్ పార్కే స్ఫూర్తి

నగరంలో పాతబస్టాండ్ పక్కన స్క్రాప్ పార్కే వారికి స్ఫూర్తినిచ్చింది. అక్కడి బొమ్మలు చూడడం, స్థలం కూడా నిరుపయోగం గా ఉండడంతో.. వినియోగంలో లేని ప్రభుత్వ ఖాళీ స్థలాలను సమాజానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దాలనే ఆలోచన మొదలైంది. 'చెత్త', నిరుపయోగంగా మారిన స్థలాల్లో రీసైక్లింగ్ వస్తువులను ఉపయోగించి అందంగా తీర్చిదిద్ది ప్రజలకు ఆహ్లాదం కలిగించడమే వారి ఉద్దేశం. ప్రభుత్వం చేయూతనిచ్చి ఇలాంటి నిర్మాణాలను ప్రోత్సహిస్తే తక్కువ ఖర్చుతో నగర రూపురేఖలే మారే అవకాశముంది.

### నిరుపయోగ స్థలాలు వినియోగంలోకి

**నోనికారాజ్, టీంలీడర్, స్పా విద్యార్థిని**



వినియోగంలో లేని స్థలాలు, చెత్తతో నిండిన ప్రాంతం సమాజానికి ఉపయోగపడేలా తీర్చిదిదద్దడమే ప్రాజెక్టు లక్ష్యం. కార్పొరేటర్ జి.మహేష్, సత్యనారాయణపురం వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సహకారంతో నిర్మాణం చేస్తున్నాం. ఇందుకు రూ.50 వేలు ఖర్చవుతుంది. కళాశాలలోని టెస్టింగ్ కాంక్రీట్ బ్లాక్స్, మట్టిని వినియోగిస్తున్నాం. పాకెట్ మనీతోపాటు 34 మంది విద్యార్థులు శ్రమదానం చేస్తున్నారు. ఈ ప్రాంతీయులు ఉదయం, సాయంత్రం ఇక్కడకొచ్చి ఆహ్లాదంగా గడపవచ్చు, చిన్నపాటి సమావేశాలు కూడా నిర్వహించుకోవచ్చు.

### ఇలాంటివి ఎక్కడాలేవు..

**విశ్వనాథం రాచకొండ**



ఇలాంటివి ఎక్కడా లేవు. బస్టాండ్ ఎదురుగా ఏర్పాటు చేసిన స్క్రాప్ పార్కునే స్ఫూర్తిగా తీసుకొన్నాం. అది చూడడానికే పనికి వస్తుంది. ఎవరూ ఉపయోగించని, నిరుపయోగంగా ఉన్న స్థలంలో అందరూ ఆనందంగా గడపాలనే ఉద్దేశంతో ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టాం.

### ప్రభుత్వం ముందుకొస్తే..

**ప్రఖర్ మహేశ్వరి, స్పా విద్యార్థి**



నగరం రాజధాని అయిన సందర్భంగా కొత్త సొబగులు అద్దుకుంటోంది. ఇలాంటి నిర్మాణాలతో పర్యావరణ పరిరక్షణతోపాటు, వినియోగంలోలేని స్థలాలు సుందరీకరణ అవుతాయి. ప్రభుత్వం ప్రోత్సహిస్తే నగరంలో ఇలాంటి ప్రాజెక్టులు చేయడానికి సిద్ధంగా ఉన్నాం.

### ఆహ్లాదకర వాతావరణమే..

**సుచిత్ర, స్పా విద్యార్థి**



ఇలాంటి వాటి నిర్మాణంతో నగరం ఆహ్లాదకరంగా ఉంటుంది. గతంలో ఇక్కడ డంపర్ బిన్లు ఉండి చెత్తతో దుర్వాసన వచ్చేది. వాటి స్థానంలో స్మార్ట్‌బిన్లు ఏర్పాటు చేస్తున్నాం. వాటితో చెత్త బయటకు కనపడదు. దుర్వాసన రాదు.

# వసతి గృహాలు ఆహ్లాదకర వాతావరణంలో ఉండాలి

● కలెక్టర్ లక్ష్మీకాంతం

**అజిత్‌సింగ్‌నగర్ :** వసతి గృహాలు అహ్లాదకర వాతావరణం లో, పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ లక్ష్మీకాంతం సాంఘిక సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. గుణదల గంగిరెద్దుల దిబ్బలోని బీసీ బాలుర వసతి గృహాన్ని ఆదివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి అక్కడి వసతులపై ఆరా తీశారు.

వసతి గృహ ఆవరణలో చెత్త ఉండడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, నాలుగు రోజుల వ్యవధిలో మళ్లీ వస్తానని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. వంటశాలలను పరిశీలించి సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. వసతి గృహాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు నాణ్యమైన సన్నబియ్యం సరఫరా చేస్తునట్లు తెలిపారు.



తెలుగు కళావాహిని, ఆంధ్రా ఆర్ట్స్, శ్రీకళా భారతి సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన సినీ సంగీత విభావరి అలరించింది. సినీ గాయకుడు రామకృష్ణ జయంతిని పురస్కరించుకుని ఆదివారం గాంధీనగర్ వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో గాయనీ గాయకులు డి.చంద్రశేఖర్, బాలాజీ, కుటుంబరావు, రత్నకుమారి, శుభశ్రీ, శోభారాణి, కామేశ్వరి మధుర గానం చేశారు.

# కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

## రాష్ట్ర గాండ్ల తెలికుల యువజన సంఘం డిమాండ్



గాండ్ల తెలికుల సామాజిక వర్గ యువజన విభాగం సమావేశంలో సమైక్యతను చాటుతున్న వివిధ జిల్లాల నేతలు

**విజయవాడ సెంట్రల్ :** గాండ్ల తెలికుల సామాజిక వర్గం అభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అఖిల గాండ్ల తెలికుల యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ గాండ్ల వెంకటసుబ్బయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అఖిల గాండ్ల తెలికుల కులస్తుల రాష్ట్ర సమావేశం గవర్నర్‌పేటలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో ఆదివారం జరిగింది. 13 జిల్లాల నుంచి తెలికుల పెద్దలు, యువజన నాయకులు సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో భవిష్యత్తు కార్యాచరణపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి ఇన్నాళ్లయినా గాండ్ల తెలికుల కులస్తుల, ఆర్థిక, సామాజిక, రాజకీయస్థితుల్లో మార్పు రాలేదన్నారు. చట్టపరంగా పొందాల్సిన రాయితీలు పొందలేకపోతున్నారని, అందుకు నిరక్షరాస్యతే కారణమని ఆయన వాపోయారు. 2014 ఎన్నికల్లో తమ కులస్తులు టీడీపీకి ఓట్లు వేశారని, కానీ ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని వాపోయారు. సమస్యలు విన్నవించుకునేందుకు ముఖ్యమంత్రి వద్దకు వెళితే కనీసం అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. గాండ్ల తెలికులను బీసీ (బి) నుంచి బీసీ (ఏ)లో చేర్చాలని, ప్రతి జిల్లా కేంద్రంలోనూ ప్రత్యేక వసతి గృహాలు నిర్మించాలని, గ్రామీణ యువతకు రుణ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న దేవాలయాలకు నూనె సరఫరా చేసే అవకాశం కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో రుద్ర గోపి, ఒరుగొండ సురేష్, ముత్యాలపాటి రాంబాబు, చంద్రశేఖర్, వంశీకృష్ణ, పారేపల్లి రమేష్, గార్లదిన్నె రాజబాబు, జయదేవ్ పాల్గొన్నారు.

## అమిత్ షా పర్యటన ఏర్పాట్లకు

# 12 సబ్ కమిటీలు

### అంతర్గత సమావేశంలో బీజేపీ నేతలు



**(ఆంధ్రజ్యోతి , విజయవాడ)** బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా ఈ నెల 28 నుంచి మూడు రోజుల పాటు నగరంలో పర్య టించనున్నారు. సుమారు 12 కార్య క్రమాలలో ఆయన పాల్గొంటు నున్నందున 12 కమిటీలను ఏర్పాటు చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం జరిగిన అగ్రనేతల సమావేశంలో ఈ కమిటీలను నియ మించారు. ఈ కమిటీలు ఆయా కార్యక్రమాలకు సంబంధించి ఏర్పాట్లు చూస్తాయి. జన సమీకరణ, సమావేశ వేదికల నిర్ణయం, అక్కడ ఏర్పాట్లు, షెడ్యూల్ మేరకు సమయానుసారం కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలను ఈ కమిటీలు చూసుకుంటాయి. అమిత్‌షా గన్నవరం విమానాశ్రయంలో దిగిన తరువాత విజయవాడ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించాలని నిర్ణయించారు. తన పర్యటనలో భాగంగా గన్నవరం సమీపంలోని ఎస్సీ కాలనీకి వెళ్ళి అక్కడ సహపంక్తి భోజనం చేస్తారు. అక్కడే ఆయన ఒక బూత్ స్థాయి కమిటీతో కూడా ఇంటరాక్ట్ అవనున్నారు. ప్రకాశం బ్యారేజీ అవల కరకట్టపై ఉన్న గోకరాజు గంగరాజు గెస్ట్‌హౌస్‌లో బస చేయనున్నారు. పదాధికారులు, ఎస్సీ, ఎస్టీలు, వివిధ మోర్చాలతో సమావేశాలు నిర్వహించనున్నారు.ఈనెల 25వ తేదీన మరోసారి సమావేశమై అమిత్‌షా పర్యటనకు సంబంధించి తుది నిర్ణయం తీసుకోనున్నారు.

# కోర్టుల్లో సీసీ కెమెరాలు

● సుప్రీం కోర్టు నిర్ణయం హర్షణీయం ● రికార్డు అయిన ఆడియో, వీడియో ఫుటేజీలను మూడు నెలలు భద్రపరచాలి
● వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలగదు ● న్యాయవాదుల హర్షం



**కృష్ణలంక :** దేశంలోని అన్ని కింది కోర్టులు, ట్రిబ్యునల్స్‌లో సీసీ కెమెరాలను దశలవారీగా అమర్చి కోర్టు ప్రొసీడింగ్స్ ఆడియో, వీడియో రికార్డు అయ్యేటట్లు చూడాలని సుప్రీం ఆదేశాలపై న్యాయవాదులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రద్యుమన్ బిషత్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసు సందర్భంగా ఈ నెల 14న సుప్రీం కోర్టు పై విధంగా ఆదేశాలు జారీ చేసింది. సీసీ కెమెరాల ద్వారా రికార్డు అయిన వీడియో పుటేజీలను మూడు నెలల పాటు భద్రపరచాలని, కోర్టు ప్రొసీడింగ్స్ సీసీ కెమెరాలో రికార్డు చేయడం వల్ల జ్యుడీషియల్ అధికారుల వ్యక్తిగత స్వేచ్ఛకు ఎటువంటి భంగం కలగదని సుప్రీం కోర్టు అభిప్రాయపడింది.

### కోర్టులపై నమ్మకం పెరుగుతుంది



కోర్టుల్లో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల ప్రజలకు కోర్టులపై నమ్మకం, విశ్వాసం బలపడుతుంది. విదేశాల్లో కొన్ని సంచలనాత్మక, ముఖ్యమైన కేసుల విచారణలో ప్రత్యక్ష ప్రసారాలకు అనుమతిస్తున్నారని, మనదేశంలో కూడాఅవకాశం కల్పిస్తే ప్రజలకు మరింత నమ్మకం బలపడుతుంది

**బైరా రామకోటేశ్వరరావు,**
**జాయింట్ డైరక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్**

### పనితీరు పరిశీలనకు దోహదపడుతుంది



కోర్టుల్లో న్యాయవాదులు, కక్షిదారుల పనితీరు పరిశీలనకు సీసీ కెమెరాల ఏర్పాటు ఎంతగానో దోహదపడతాయి. సాక్షులను క్రాస్ ఎగ్జామిన్ చేస్తున్నపుడు కొన్ని కొన్ని సందర్భాలలో సాక్షి చెప్పిన కచ్చితమైన వాంగ్మూలం నమోదు కావడం లేదు. దీనివల్ల కొన్ని సందర్భాల్లో కేసులు వీగిపోతున్నాయి. కోర్టుల్లో ఆడియో రికార్డింగ్ కూడా వుండటం వల్ల ఇటువంటి పొరపాట్లను సవరించడానికి, సరిచేసుకోవడానికి అవకాశం వుంటుంది. న్యాయవ్యవస్థ పనితీరు సక్రమంగా వుండేందుకు అవకాశం కలుగుతుంది.

**సోము కృష్ణమూర్తి, (బెజవాడ బార్ అధ్యక్షుడు)**

### పారదర్శకతను పెంచుతుంది



సీసీ టీవీ కెమెరాలు అమర్చడం, దృశ్యాలను, మాటలను కూడా రికార్డు చేయడం న్యాయవ్యవస్థ పారదర్శకతను మరింత పెంచుతుంది. న్యాయమూర్తులు, న్యాయవాదులు, కక్షిదారులు న్యాయస్థానాలలోప్రవర్తన ఏ విధంగా వుంటుంది, ఏ భాష ఉపయోగించి ప్రవర్తిస్తున్నారనే విషయం రికార్డు కావడంతో అందరూ వారి వారి ప్రవర్తనను సక్రమమార్గంలో వుంచుకొనేందుకు ఉపయోగపడుతుంది.

**సుంకర రాజేంద్రప్రసాద్,**
**బార్ కౌన్సిల్ రాష్ట్ర సభ్యుడు**

# మాకు రక్షణ కల్పించండి

● ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నచిల్డ్రన్స్ స్కూల్స్ ట్యుటోరియల్స్ నిర్వాహకులు
● నిరసనగా ర్యాలీ




ర్యాలీ చేస్తున్న విజయవాడ చిల్డ్రన్స్ స్కూల్స్ ట్యుటోరియల్స్ అసోసియేషన్ నాయకులు

**గుణదల :** చిల్డ్రన్స్ స్కూల్స్ ట్యుటోరియల్స్ నిర్వాహకులకు రాష్ట్ర ప్రభుత్వం రక్షణ కల్పించాలని అసోసియేషన్ అధ్యక్షుడు పి.కె.సాంబశివ రావు డిమాండ్ చేశారు. కర్నూలులో ఆత్మహత్య చేసుకున్న ఓ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థిని తల్లిదండ్రులను ఓదార్చేందుకు వెళ్ళిన ఏపీ ప్రైవేట్ పాఠశాలల కార్యదర్శి పుల్లయ్య, కర్నూలు జిల్లా ప్రైవేట్ పాఠశాలల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డిలపై ఆదివారం విద్యార్థి సంఘాల నాయకులు దాడికి పాల్పడటం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. విజయవాడ చిల్డ్రన్స్ స్కూల్స్ ట్యుటోరియల్స్ అసోసియేషన్ సర్వసభ్యసమావేశం విజయవాడ రూరల్ మండలంలోని ప్రసాదంపాడులో గల వివేకానంద కాన్సెప్ట్ స్కూల్‌లో ఆదివారం జరిగింది. సర్వసభ్యసమావేశంలో పాల్గొనేందుకు హాజరైన నాయకులకు కర్నూలులో జరిగిన ఘటన విషయం తెలిసింది. దీంతో ఆగ్రహానికి గురైన అసోసియేషన్ నాయకులంతా నల్లబాడ్జీలు ధరించి జాతీయరహదారిపై ర్యాలీ నిర్వహించి ప్రభుత్వం తమకు రక్షణ కల్పించాలని కోరుతూ నినాదాలు చేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు పి.కె. సాంబశివ రావు మాట్లాడుతూ... ఎంతో ఓర్పుతో పిల్లలకు విద్యను బోధిస్తున్న తమకు ఇటువంటి అనుభవాలు ఎదురైనపుడల్లా ఆందోళన చెందాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అసోసియేషన్ కార్యదర్శి హబీబుల్లా, కోశాధికారి గణేష్‌బాబు, వివేకానంద కాన్సెప్ట్ స్కూల్ కరస్పాండెంట్ హరికృష్ణ పాల్గొన్నారు.

# అథ్లెటిక్ క్రీడాకారులకు సత్కారం




పతకాలు సాధించిన క్రీడాకారులతో జాయింట్ కమిషనర్ రమణకుమార్, అసోసియేషన్ సభ్యులు

**లబ్బీపేట స్పోర్ట్స్ :** మలేషియాలో జూలై 22 నుంచి 23 వరకు జరిగిన ఇంటర్నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్‌లో పతకాలు సాధించిన రాష్ట్ర క్రీడాకారులను సత్కరించారు.

వీరికి జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ స్టేడియంలోని అసోసియేషన్ హాల్‌లో ఆదివారం అభినందన సభ జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన నగర జాయింట్ పోలీసు కమిషనర్ బి.వి. రమణకుమార్ మాట్లాడుతూ రాష్ట్రం తరపున అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించటం గర్వకారణమన్నారు. పతకాలు సాధించిన పార్థసారథి (5కె రన్‌లో బంగారం, 1500 మీటర్ల విభాగంలో రజతం), ఎ.వి.సుబ్బలక్ష్మి (400 మీటర్ల విభాగంలో బంగారు పతకం 200 మీటర్ల జావలిన్‌త్రోలో రజతం), పి.వి.పద్మజ (ట్రిపుల్ జంప్ 4 ఇంటూ 400 రిలేలో కాంస్య పతకం), ఎస్‌కె.నబీ (అథ్లెటిక్స్ చాంపియన్ షిప్‌లో బెస్ట్ ఆల్ రౌండర్, ఫైరింగ్‌లో మొదటి స్థానం) ఘనంగా సన్మానించారు. ఏపీ అసోసియేషన్ అధ్యక్షుడు టి.వి.రావు, జిల్లా అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఎన్.ఎస్.ప్రసాద్, సోహైల్‌ఖాన్ సంయుక్త కార్యదర్శులు ఎం.వి.భాస్కరరావు, కె.పి, కార్యనిర్వహణ కార్యదర్శి వి.వ.సుబ్బారావు, అధ్యక్షుడు ముసునూరు రవి తదితరులు పాల్గొన్నారు.

# దినఫలాలు

## అదృష్టసంఖ్యలు : 2, 3

**మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20):** విద్యా విషయాల్లో ఆటంకాలు ఎదురవుతాయి. ప్రేమ జెడిసి కొట్టే అవకాశం ఉంది. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. పొదుపు పథకాలు, పెట్టుబడుల విషయంలో ఆచితూచి ముందడుగు వేయండి.

**వృషభరాశి: (ఏప్రిల్21-మే20):** కుటుంబ వ్యవహారాలు మనస్తాపం కలిగిస్తాయి. బదిలీ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. కార్యాలయంలో కొంత అసౌకర్యానికి గురవుతారు. వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు.

**మిథునరాశి: (మే21-జూన్21):** విద్యార్థులు లక్ష్య సాధనకు పట్టుదలతో కృషి చేయాల్సి ఉంటుంది. వాహనాల కారణంగా అసౌకర్యానికి గురవుతాయి. రిప్రజెంటేటివ్‌లు, ఏజెంట్లకు శ్రమాధిక్యం. సమావేశాల్లో మాటపడాల్సి వస్తుంది.

**కర్కాటకరాశి: (జూన్22-జూలై 23):** బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులకు అటంకాలు కలిగే అవకాశం ఉంది. డిపాజిట్లపై మంచి ప్రతిఫలం అందుకుంటారు. రుణప్రయత్నాలు ఫలించకపోవచ్చు. ఖర్చులు అదుపులో పెట్టుకోవాలి.

**సింహరాశి: (జూలై24-ఆగస్ట్23):** మనసును ఏదో వెలితి బాధిస్తుంది. చేపట్టిన పనులకు ఆటంకాలు ఎదురవుతాయి. కొత్తగా చేపట్టే పనుల ప్రారంభాన్ని వాయిదా వేయండి. అన్ని విషయాల్లో శ్రమాధిక్యం తప్పకపోవచ్చు.

**కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23):** ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో అవాంతరాలు ఎదురవుతాయి. దీర్ఘకాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. రహస్య సమాచారం అందుకుంటారు.

**తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23):** మ్యూచువల్ ఫండ్స్, బ్యాంక్ డిపాజిట్లు, పొదుపు పథకాల వ్యవహారాలకు అనుకూల సమయం కాదు. సన్నిహితుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. స్నేహసంబంధాలు బలపడతాయి.

**వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22):** ఉద్యోగ, వ్యాపారాల్లో అనుకోని చికాకులు ఎదురవుతాయి. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. గౌరవ, ప్రతిష్ఠలకు భంగం కలిగే అవకాశం ఉంది. సంకల్ప సాధనకు పట్టుదలతో కృషి చేస్తారు.

**ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21):** ప్రణాళిక లోపించడం వల్ల లక్ష్యాలు సాధించలేకపోతారు. న్యాయపరమైన వివాదాలకు ఆస్కారం ఉంది. సమావేశాలు, చర్చలు, వ్యూహారచనలకు అనుకూలం. విద్యార్థులకు శుభప్రదం.

**మకరరాశి(డిసెంబర్22-జనవరి21):** ఆస్పత్రులు, బ్యాంకులు, చిట్‌ఫండ్‌లు, మ్యూచువల్ ఫండ్ రంగాల వారికి ఆర్థికంగా నిరుత్సాహకరం. గ్రాట్యుటీ, బీమా, పింఛన్ వ్యవహారాలు కొలిక్కి వస్తాయి. బాధాకరమైన సమాచారం అందుకుంటారు.

**కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18):** ఆర్థిక విషయాల్లో భాగస్వామి వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వేడుకల్లో ఖర్చులు అంచనాలు మించుతాయి. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నష్టాలు తప్పకపోవచ్చు. సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు.

**మీనరాశి:(ఫిబ్రవరి19-మార్చి20):** వ్యవసాయం, పరిశ్రమలు, హోటల్ రంగాల వారు లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. విందుల్లో పరిమితి పాటించాలి. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు. ఆస్పత్రులు సందర్శించాల్సి రావచ్చు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

# సినిమా గైడ్

| | |
|---|---|
| అలంకార్ | ఆన్‌బెలి |
| అన్నపూర్ణ | నేనేరాజు నేనేమంత్రి |
| అప్సర | జయ జానకి నాయక |
| శ్రీదుర్గాకళామందిర్ | చంటి |
| జయరామ్ | నక్షత్రం |
| కళ్యాణచక్రవర్తి | దండుపాళ్యం-2 |
| కపర్ది | ఫిదా |
| నవరంగ్ | ఆన్‌బెలి |
| నీలిమ | జయ జానకి నాయక |
| రాజ్ | ఆనందోబ్రహ్మ, జయ జానకి నాయక, నేనేరాజు నేనేమంత్రి |
| రామ్‌గోపాల్ | ఆనందోబ్రహ్మ |
| రాజకుమారి | ఆనందోబ్రహ్మ |
| రాఘవేంద్ర | ఆనందోబ్రహ్మ |
| స్వర్ణప్యాలెస్ | ప్రతిక్షణం |
| శకుంతల | నిన్నుకోరి |
| శైలజ | లై |
| శ్రీనివాసమహల్ | నేనేరాజు నేనేమంత్రి |
| స్వాతి | ఆనందోబ్రహ్మ |
| సౌమ్య | జయ జానకి నాయక |
| వెంకటేశ్వరప్యాలెస్ | ఆనందోబ్రహ్మ |
| వెంకటస్వర్ణ ప్యాలెస్ | దర్శకుడు |
| యువరాజ్ | ఆనందోబ్రహ్మ, జయ జానకి నాయక, నేనేరాజు నేనే మంత్రి |

**పాయకాపురం**

| | |
|---|---|
| రవీంద్ర సినిమాస్ | ఆనందోబ్రహ్మ, నేనేరాజు నేనే మంత్రి, జయ జానకి నాయక |
| స్వర్ణలక్ష్మి | జయ జానకి నాయక |
| శ్రీవెంకటేశ్వరడీలక్స్ | ప్రతిక్షణం |

**పటమట**

| | |
|---|---|
| దుర్గామహల్ | నేనేరాజు నేనేమంత్రి |
| రామకృష్ణ | లై |
| వినాయక్ | జయ జానకి నాయక |
| విజయలక్ష్మి (కానూరు) | జయ జానకి నాయక |

**పోరంకి**

| | |
|---|---|
| బాలాజీ సినీవిల్లా | ఆనందోబ్రహ్మ |
| వెంకటకృష్ణ | నేనేరాజు నేనేమంత్రి |
| శ్రీనివాస | జయ జానకి నాయక |

**కంకిపాడు**

| | |
|---|---|
| శ్రీవిజయలక్ష్మి | ఆనందోబ్రహ్మ |
| శ్రీచంద్ర | జయ జానకి నాయక |
| శ్రీరామచంద్ర | నేనేరాజు నేనేమంత్రి |

**గన్నవరం**

| | |
|---|---|
| శాంతి | జయ జానకి నాయక |
| శ్రీవెంకటేశ్వర | నేనేరాజు నేనేమంత్రి |

**ఇబ్రహీంపట్నం**

| | |
|---|---|
| బాలాజీ | జయ జానకి నాయక |
| శ్రీవెంకటేశ్వరడీలక్స్ | నేనేరాజునేనేమంత్రి |
| శివకృష్ణ(కొండపల్లి) | జయ జానకి నాయక |

**ఊర్వశి ఐనాక్స్:** ఆనందోబ్రహ్మ, నేనేరాజు నేనేమంత్రి, జయ జానకి నాయక, లై, ఆన్‌బెలి

**మీరజ్ సినిమాస్:** ఆనందోబ్రహ్మ, నేనేరాజు నేనేమంత్రి, ఆన్ బెల్, జయ జానకి నాయక

**వైస్క్రీన్స్:** ఆనందోబ్రహ్మ, జయ జానకి నాయక, నేనేరాజు నేనేమంత్రి, లై

**పీవీఆర్ సినిమాస్:** ఆనందోబ్రహ్మ, జయ జానకి నాయక, నేనేరాజు నేనేమంత్రి, లై, ఆన్ బెల్, ఫిదా

**క్యాపిటల్ సినిమాస్:** ఆనందోబ్రహ్మ, జయ జానకి నాయక, నేనేరాజు నేనేమంత్రి, లై, ఆన్ బెల్, ఫిదా, టాయ్‌లెట్, డన్‌కిర్క్, విక్టరీ హౌస్

**ఎల్ఈపీఎల్ఐనాక్స్:** ఆనందోబ్రహ్మ, జయ జానకి నాయక, నేనేరాజు నేనేమంత్రి, లై, ఆన్ బెల్, ఫిదా

## బ్రాయిలర్ ధరలు

**అమరావతి** (రూపాయల్లో)

| | |
|---|---|
| బ్రాయిలర్ బర్డ్ | 95, 103, 114 |
| చికెన్ విత్ స్కిన్ | 184 |
| చికెన్ స్కిన్‌లెస్ | 194 |

**వెన్‌కాబ్** (రూపాయల్లో)

| | |
|---|---|
| ఫారం ధర | 88 |
| రిటైల్ ధర | 103 |
| చికెన్ విత్ స్కిన్ | 144 |
| చికెన్ స్కిన్‌లెస్ | 170 |

## నెక్ కోడిగుడ్ల ధర

విజయవాడ జోన్ రైతు ధర
రూ. 3.59

## బులియన్

| | |
|---|---|
| బిస్కెట్ (100 గ్రా) | రూ.3,01,000 |
| బిస్కెట్ బంగారం22 క్యారెట్లు(10గ్రా) | రూ.27,900 |
| వెండి (కిలో) | రూ.40,200 |
| వెండి (10 గ్రా) | రూ.402 |



మాట్లాడుతున్న సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్తా శ్రీనివాసరావు

## సర్వీస్ రెగ్యులరైజేషన్‌లో తాత్సారం వద్దు

### పంచాయతీ కార్యదర్శులు, ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కొత్తా

**విజయవాడ రూరల్:** జిల్లాలో పని చేస్తున్న పంచాయతీ కార్యదర్శుల సర్వీస్ రెగ్యులరైజేషన్‌లో తాత్సారం చేయవద్దని ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కొత్తా శ్రీనివాసరావు కోరారు. గ్రేడ్ 3 కార్యదర్శుల సీనియార్టీ జాబితాపై తమకు పూర్తి సమాచారం ఇవ్వాలన్నారు. జిల్లాలోని పంచాయతీలలో హ్యాపీ సండే కార్యక్రమాన్ని నిర్వహించలేమంటూ సంఘం నాయకులు ఆదివారం కలెక్టర్ లక్ష్మీకాంతంను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం విజయవాడ రూరల్ మండల కార్యాలయంలో జిల్లా కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలో కొంతమంది ఎంపీడీవోలు ఉద్దేశపూర్వకంగా కార్యదర్శులను ఇబ్బంది పెడుతున్నారని, ఆ విధానాన్ని మానుకోవాలన్నారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టర్‌కు వివరించామని, త్వరలోనే వాటిని పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు. లేని పక్షంలో భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని చెప్పారు.

# సిటీ డైరీ

**ధర్నా**
**విషయం:** భారతీయ మజ్దూర్ సంఘ్ ప్రదర్శన ధర్నా
**సమయం:** ఉదయం 9.30 గంటలకు
**వేదిక:** రైల్వేస్టేషన్, ధర్నా చౌక్

**సమావేశాలు**
**విషయం:** గిరిజన సమాఖ్య నూతన కార్యవర్గ సమావేశాలు
**సమయం:** ఉదయం 10 గంటలకు
**వేదిక:** ప్రెస్‌క్లబ్

**రిలేదీక్షలు**
**విషయం:** వ్యవసాయ కార్మిక సంఘం రిలే దీక్షలు
**సమయం:** ఉదయం 11 గంటలకు
**వేదిక:** ధర్నా చౌక్

# ధ్రువ పత్రాలతో హాజరుకండి

● 23, 24, 28 తేదీల్లో అభ్యర్థుల ఎంపిక
● నగర కమిషనర్ జె.నివాస్

**(ఆంధ్రజ్యోతి, విజయవాడ)**

ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి పథకం కింద రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ వివరాలను నగర కమిషనర్ జె.నివాస్ శనివారం ప్రకటించారు. ఈ నెల 23, 24, 28 తేదీల్లో జరగనున్న ఈ ఎంపిక ప్రక్రియకు అభ్యర్థులను స్క్రీనింగ్ కం సెలక్షన్ కమిటీ ద్వారా జరుగుతుందని ఆయన తెలిపారు. 2015-16, 16-17 సంవత్సరాల్లో రుణం కోసం దరఖాస్తు చేసుకుని మంజూరు కానివారు, 2017-18 సంవత్సరానికి దరఖాస్తు చేసుకున్న వారు దరఖాస్తుతో జతపరచిన డాక్యుమెంట్లను ఒరిజినల్స్ నకళ్లతో హాజరుకావాల్సిందిగా తెలియజేస్తున్నారు.

**ఎంపిక వివరాలు**

23న గాంధీ మునిసిపల్ హైస్కూల్(వన్‌టౌన్),10 గంటల నుంచి 1 గంట వరకు, 24న మంటపాల సంగీత కళాశాల(సత్యానారాయణపురం) 10 గంటల నుంచి 1 గంట వరకు, 28న ఐజీఎంసీ స్టేడియం, ఎంజీరోడ్డు10 గంటల నుంచి 1 గంట వరకు



చిన్నారి హాసినికి జ్ఞాపిక అందిస్తున్న జాయింట్ కమిషనర్ బి.వి.రమణకుమార్

# శభాష్...హాసిని

● చిన్న వయసులోనే అద్భుత ప్రతిభ

**గాంధీనగర్:** ఆ చిన్నారి ప్రతిభను చూసిన ఎవరైనా ఔరా అని అనకుండా ఉండలేరు. నిండా ఏడేళ్ల కూడా లేని ఆ చిన్నారి 193 దేశాలు, వాటి రాజధానుల పేర్లను చక చక చెప్పేస్తోంది. 2020 సంవత్సరం... ఏప్రిల్ 4న ఏ వారం వస్తుంది అని అడిగితే ఠక్కున జవాబు చెప్తుంది. ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం చిన్నారి మున్నంగి హాసిని తన ప్రతిభను ప్రదర్శించి జాయింట్ పోలీసు కమిషనర్ బి.వి.రమణకుమార్ నుంచి అభినందనలు అందుకుంది. పోలీస్ కమిషనర్ కార్యాలయం పరిపాలనా విభాగంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న మున్నంగి ఉమాశంకర్, జ్యోతి దంపతుల కుమార్తె మున్నంగి హాసిని 2వ తరగతి చదువుతోంది. సాధారణ జ్ఞానం, గణితం తదితర విషయాలు తెలుసుకోవటానికి ఇంటర్నెట్‌పై ఆధారపడుతున్న ప్రస్తుత పరిస్థితిలో గణితంలో డబుల్ డిజిట్స్ మల్టిప్లికేషన్, డబుల్, ట్రిబుల్ డిజిట్స్ ఎడిషన్స్, 150 వరకు స్క్వేర్ రూట్స్ మూడు అక్షల వరకు స్క్వేర్ రూట్స్ చేయగలుగుతుంది. వీటితో పాటు బేసి సంఖ్య మ్యాజిక్ స్క్వేర్స్, పిరియాడిక్ టేబుల్స్‌లో 118 మూలకాల పేర్లు, వాటి ఎలక్ట్రాన్ల అమరికలు చేయడంతో పాటు 64 పదాలు జ్ఞాపకం ఉంచుకుని అదే వరసలో రిపీట్ చేయకలుగుతుంది.

**చిన్నారి ప్రతిభ అద్భుతం**

**జాయింట్ పోలీస్ కమిషనర్ బి.వి.రమణకుమార్**

ప్రతి మనిషికి జ్ఞాపకశక్తి లెవల్స్ ఉంటాయి. చిన్నారి హాసిని జ్ఞాన సంపద మాత్రం అద్భుతంగా ఉందని కొనియాడారు. ఇప్పటి నుంచే తీర్చిదిద్దితే పెద్దయిన తరువాత నోబుల్ ప్రైజు అందుకున్నా ఆశ్చర్య పోనక్కరలేదని అన్నారు. ఈ సందర్భంగా ఆయన నాలుగు సింహాలు కలిగిన జ్ఞాపికను హాసినికి బహుకరించారు. సౌత్‌జోన్ ఏసీపీ శ్రీనివాసరావు మాట్లాడుతూ చిన్నారి హాసిని పోలీసు కుటుంబంలో సభ్యురాలు కావడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐలు ముత్యాల సత్యనారాయణ, పవన్‌కుమార్‌రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# దివ్యాంగుల్లో మానసిక ధైర్యాన్ని నింపాలి

## ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు

**విజయవాడ సెంట్రల్:** రోడ్డు ప్రమాదాల్లో కాళ్లు పోగొట్టుకున్న వారికి కృత్రిమ అవయవాలు అమర్చడం ద్వారా వారిలో మానసిక ధైర్యం, స్థైర్యం లభిస్తుందని ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం సూర్యారావుపేటలోని శ్రీ కర్నాటి రామమోహనరావు మున్సిపల్ ఉన్నత పాఠశాల ఆవరణలో సుధీక్షన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రమాదాల్లో కాళ్లు పోగొట్టుకున్న 32 మంది చిన్నారులు, యువకులకు రూ. 3 లక్షల విలువైన కృత్రిమ అవయవాలు ఉచితంగా అందజేసే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బొడ్డు నాగేశ్వరరావు వీరికి కృత్రిమ అవయవాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది ఎంతో మంచి కార్యక్రమమని, భవిష్యత్తులో మరింత మందికి వీటిని అందజేయాలని నిర్వాహకులను కోరారు. సుధీక్షన్ ఫౌండేషన్ వ్యవస్థాక అధ్యక్షురాలు చిగురుపాటి విమల మాట్లాడుతూ 2007 నుంచి తమ సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు 500 మంది ప్రమాద బాధితులకు వీటిని ఉచితంగా అందజేశామన్నారు. సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు సతీమణి బొండా సుజాత మాట్లాడుతూ కృత్రిమ అవయవాలు అందుకున్న వారు రెట్టింపు ఉత్సాహంతో కొత్త జీవితం ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో 19వ డివిజన్ కార్పొరేటర్ వీరమాచినేని లలిత, డివిజన్ టీడీపీ అధ్యక్షుడు తిరుమలశెట్టి ఉదయభాస్కర్, డీవైఈవో (కార్పోరేషన్) దుర్గాప్రసాద్, ఎస్టీయు ఉపాధ్యాయ సంఘం రాష్ట్రనాయకులు మూకల అప్పారావు, ఏఈ రాజశేఖర్, డాక్టర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



కృత్రిమ కాళ్లు అందజేస్తున్న ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు

# మహిళా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బృందాలు

## జాయింట్ పోలీస్ కమిషనర్ రమణకుమార్




మాట్లాడుతున్న జాయింట్ పోలీస్ కమిషనర్ బి.వి.రమణకుమార్

**అజిత్‌సింగ్‌నగర్:** మహిళా సమస్యల పరిష్కారం, వారి హక్కుల పరిరక్షణ, సమానత్వం కోసం ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళా మిత్ర, మహిళా రక్షక్ బృందాలను ఏర్పాటు చేసినట్లు జాయింట్ పోలీస్ కమిషనర్ బివి.రమణకుమార్ చెప్పారు. సమాజంలో మహిళల స్వీయ రక్షణ, జీవన నైపుణ్యాలు, విద్య విలువలపై నగర పోలీస్ శాఖ, వాసవ్య మహిళా మండలి, విజయవాడ విన్నర్ వీల్ క్లబ్, డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ, ఎన్ఎస్ఎస్ యూనిటల్‌ల సంయుక్త ఆధ్వర్యంలో నాలుగు రోజుల పాటు నిర్వహించిన శిక్షణా కార్యక్రమాలు ఆదివారం ముగిశాయి. వాసవ్య మహిళా మండలిలో నిర్వహించిన క్యాక్రమంలో జాయింట్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా సమాజంలో పిల్లలు, వృద్ధులు, మహిళల కోసం ప్రత్యేక రక్షణ చర్యలు తీసుకుంటునట్లు వివరించారు. ఈ క్రమంలో మహిళా మిత్ర, వృద్ధ మిత్ర, బాలమిత్రల ద్వారా పలు కార్యక్రమాలను అమలు పరుస్తూ సమాజంలో మార్పు తీసుకువచ్చే దిశగా ముందుకు నడుస్తునట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో చెన్నుపాటి విద్య, డాక్టర్, కీర్తి, జి.రేవతి, వి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సూర్యనారాయణస్వామికి ప్రత్యేక పూజలు

**అవనిగడ్డ రూరల్:** మండల పరిధిలోని వేకనూరులో ఉన్న సూర్యనారాయణస్వామికి పలువురు భక్తులు మొక్కుబడులు తీర్చుకున్నారు. దీవి నరసింహమూర్తి అర్చకత్వంలో స్వామికి ప్రత్యేక పూజలు, అలంకారాలు నిర్వహించగా భక్తులు పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్త తుంగల వీరవసంతరావు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

# చీరలు, బ్లౌజ్‌లపై అందమైన డిజైన్లు

● 23 నుంచి సూరంపల్లి ఎలీప్ మహిళా పారిశ్రామికవాడలో ఉచితశిక్షణ

**ఆంధ్రజ్యోతి, విజయవాడఫీచర్స్:** సూరంపల్లి ఎలీప్ మహిళా పారిశ్రామిక వాడలో ఈనెల 23నుంచి నెల రోజుల పాటు ఔత్సాహిక మహిళలకు డిజైనర్ డ్రస్సులు, బ్లౌజ్‌ల తయారీపై ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభిస్తున్నామని అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్‌ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా(ఎలీప్) చైర్‌పర్సన్ కె.రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణలో భాగంగా మగ్గంవర్క్(ఆర్యా వర్క్) నేర్చుకోవడం ద్వారా చీరలు, డ్రస్సులు, బ్లౌజ్‌లపై వివిధ రకాల పూసలు, అద్దాలు, దారాలు, లేసులతో అందమైన డిజైన్లు కుట్టుకోవచ్చని వివరించారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారు ఇంటి వద్దే ఉండి ఆదాయాన్ని సంపాదించుకునే స్థాయికి చేరతారని వివరించారు. శిక్షణ తీసుకోవాలని ఆసక్తి ఉన్నవారు ఫోన్ నెం. 9490716487లో సంప్రదించాలని సూచించారు.




# పటమటలో హ్యాపీ హ్యాపీ

చిన్నా పెద్దా అంతా ఆటపాటలు

● హ్యాపీసండేకు భారీ స్పందన ● విరివిగా పాల్గొన్న స్థానికులు
● కలెక్టర్, కమిషనర్ ఆశ్చర్యం, ఆనందం ● వాలీబాల్ ఆటలో నగర కమిషనర్ ● ఆకట్టుకున్న చిన్నారుల నృత్య విన్యాసాలు


మట్టి వినాయకులే ముద్దు.. అంటున్న కలెక్టర్


స్థానికులతో కలిసి చిందేస్తున్న నగర కమిషనర్ నివాస్, మేయర్ శ్రీధర్

**ఆంధ్రజ్యోతి, విజయవాడ :** పటమటలో తొలి ప్రయత్నానికి బ్రహ్మాండమైన స్పందన వచ్చింది. ఆనంద ఆదివారం అట్టహాసంగా జరిగింది. ఆటపాటల్లో పాల్గొన్న స్థానికులు ఆనందోత్సాహాల్లో తేలియాడారు. కార్యక్రమానికి విచ్చేసిన అధికారులు ఆటపాటలతో జనాన్ని ఉర్రూతలూగించారు. ప్రజల నుంచి వచ్చిన స్పందనకు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. పటమట హైస్కూల్ రోడ్డు వద్ద ఆదివారం నిర్వహించిన 'హ్యాపీసండే' విజయవంతమైంది. ప్రజలు విరివిగా పాల్గొని ఆటపాటల్లో మునిగిపోయారు. చిన్నారుల నృత్యాలు, నాంచాక్ విన్యాసాలు, రింగ్ డ్యాన్సులు చూపరులను కట్టిపడేశాయి. చిన్నారులతో పోటీపడుతూ నగర కమిషనర్ జె.నివాస్ గాల్లోకి ఎగురుతూ వాలీబాల్ ఆడిన తీరు అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. తానేమీ తక్కువ కాదంటూ మేయర్ కోనేరు శ్రీధర్ కూడా వాలీబాల్ ఆటలో పాలుపంచుకున్నారు. కాసేపు యువతతో కలిసి నృత్యాలు చేశారు.

కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ బి.లక్ష్మీకాంతం, నగర కమిషనర్ నివాస్ స్థానికుల ఆనందాన్ని చూసి ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ మొట్టమొదటిసారిగా ప్రారంభించిన నేపథ్యంలో స్పందన తక్కువ గా ఉంటుందనుకున్నామని, కానీ ఇక్కడి పరిస్థితి చూసి నమ్మలేకపోయామన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మొట్టమొదటిసారి ప్రారంభించిన హ్యాపీసండే జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి ఆటపాటల్లో పాల్గొని ఆనందించడం అభినందనీయమన్నారు. వారం పాటు పనుల్లో నిమగ్నమై ఆనంద ఆదివారం కోసం రెండు గంటలు వెచ్చిస్తున్న వారి ఉత్సాహాన్ని మెచ్చుకున్నారు. అనంతరం నగర కమిషనర్ నివాస్ మాట్లాడుతూ మొట్టమొదటిసారి ఈ ప్రాంతంలో చేపట్టినా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారని, నగర వాసుల ఉత్సాహంతో విజయవంతమైన ఈ కార్యక్రమం నేడు జిల్లాలోని అన్ని గ్రామాల్లో, మునిసిపాలిటీల్లో నిర్వహిస్తున్నారని, ఆ ఘనత నగర వాసులకే చెందుతుందని పేర్కొన్నారు. పలు స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఎంజీరోడ్డు, బీఆర్టీఎస్‌రోడ్డుపై నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం నగర మొత్తం నిర్వహించాలనే లక్ష్యంతోనే ఈ ప్రాంతంలో ఏర్పాటు చేశామన్నారు. మేయర్ శ్రీధర్ మాట్లాడుతూ పలు సంస్థలు ముందుకు వచ్చి హ్యాపీ సండేలో పరోక్షంగా భాగస్తులై ప్రోత్సహిస్తే, మరిన్ని కార్యక్రమాలు నిర్వహించవచ్చన్నారు. ఆనంద కర వాతావరణం ఏర్పాటుచేయడంతోపాటు ట్రాఫిక్‌ను మళ్లించి రోడ్లపై కబడ్డీ, వాలీబాల్, క్రికెట్ వంటి క్రీడాలను, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.

'పర్యావరణాన్ని కాపాడాలంటే.. మట్టి వినాయక విగ్రహాలు వాడడమే మార్గం' అన్న నినాదంతో మార్గమ్ సంస్థ చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. మద్ది సుబ్బారావు స్కూలు విద్యార్థులు, డీప్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.



## గతానికి, వర్తమానానికి మధ్య సంభాషణే చరిత్ర

● ప్రజానటుడు కర్ణాటి లక్ష్మీనరసయ్య


సాహిత్య తోరణాలు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కర్నాటి లక్ష్మీనరసయ్య, ఈమని శివనాగిరెడ్డి, గోళ్ల నారాయణరావు తదితరులు

**విజయవాడ కల్చరల్ :** గతానికి, వర్తమానానికి మధ్య జరిగే సంభాషణే చరిత్ర అని ప్రజానటుడు కర్ణాటి లక్ష్మీనరసయ్య అన్నారు. జయంతి ప్రచురణ సంస్థ వ్యవస్థాపకులు పెరుమాళ్ల 93వ జయంతి సందర్భంగా విజయవాడ కల్చరల్ సెంటర్‌లో ఆదివారం జరిగిన మువ్వల సుబ్బరామయ్య రాసిన 'సాహిత్య తోరణాలు' పుస్తకావిష్కరణ సభలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. చరిత్రను సాహిత్యకారుల జీవిత సంఘటనలతో కలిపి జ్ఞాపకాలుగా చెప్పటమే మువ్వల రచన ఉద్దేశమన్నారు. చినుకు సంపాదకులు నండూరి రాజగోపాల్, సాహితీవేత్త దాసరి చంద్రశేఖర్ మాట్లాడుతూ పలు పత్రికల్లో వ్యాసాలకు శాశ్వతత్వం కల్పించటానికి చేసిన చిన్న ప్రయత్నమే ఈ పుస్తకమన్నారు. కల్చరల్ సెంటర్ సిఈవో ఈమని శివనాగిరెడ్డి మాట్లాడుతూ అలనాటి సాహితీమూర్తులు, ప్రచురణ సంస్థలు, సాహిత్య సమాజాల గురంచి లోతుగా పరిశోధించి సుబ్బరామయ్య ఈ పుస్తకం ద్వారా ఈ తరానికి తెలియజేశారన్నారు. సాహితీ రంగంలో ఉన్న ప్రతి వ్యక్తి ఈ పుస్తకాన్ని చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రా ఆర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గోళ్ల నారాయణరావు, ప్రముఖ కవి బండ్ల మాధవరావు, సీనియర్ పాత్రికేయులు సి.రాఘవచారి పాల్గొన్నారు.

## నవరస భరితం త్రయంబక

● అలరించిన భరతనాట్య రూపకం



**విజయవాడ కల్చరల్ :** చెన్నైకి చెందిన షీలా ఉన్నికృష్ణన్ శిష్య బృందం ప్రదర్శించిన 'త్రయంబక' నృత్య రూపకం నవరసభరితంగా సాగింది. ఋగ్వేదము, యజుర్వేదం, సామవేదం ఈ మూడింటిలోనూ త్రై అనే నామానికి సంబంధించి వైశిష్ట్యాన్ని తెలుపుతూ, త్రిమూర్తులను, త్రిశక్తిని, సృష్టి, స్థితి, లయలను, త్రిగుణాల వైభవాన్ని వివరిస్తూ అద్భుత భరతనాట్య రూపకాన్ని ప్రదర్శించారు. మొగల్రాజపురంలోని సిద్ధార్థ ఆడిటోరియంలో ముమ్మినేని సిద్ధార్థ కళాపీఠం ఆధ్వర్యంలో ఆదివారం ఈ రూపకం ప్రదర్శించారు. హరిణి జీవిత, భైరవి వెంకటేష్, కామేశ్వరి గణేష్, ఎం.శివకుమార్, మృణాలిని, రాజదర్శిని, సితార, సంజనా రమేష్, అద్వైతల బృందం అభినయ నవరస నర్తనంతో రమణీయంగా రూపకాన్ని ప్రదర్శించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు. పుష్పాంజలి అంశంతో నృత్య రూపకానికి అంజలి ఘటించి, వర్ణంతో వివరించి, కామాక్షి స్తుతితో అమ్మవారిని స్తుతించి, అష్టలక్ష్మి స్తోత్రంతో అమ్మవారికి భజనా ప్రక్రియను మేళవించి, మధురమైన సంగీత గాత్రాలకు లయబద్ధమైన నాట్యాన్ని ప్రదర్శించారు. నృత్య దర్శకత్వం, నట్టువాంగం షీలా ఉన్నికృష్ణన్, గాత్రం చిత్రాంబరి కృష్ణకుమార్, మృదంగం గురుభరద్వాజ్, వయోలిన్ సుబ్రహ్మణ్యరాజు, ఫ్లూట్ ఎస్.కుమార్‌బాబు సహకారం అందించారు.

## కాపు కార్పొరేషన్ దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు

**గన్నవరం:** ఎస్సీ, ఎస్టీ, కాపు కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఈ నెల 23, 24 తేదీలలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వై.ఇందిరా ప్రియదర్శిని తెలిపారు. 23వ తేదీన పట్టణంలోని అన్ని బ్యాంకులకు సంబంధించిన అభ్యర్థులకు, 24న గ్రామాల్లోని బ్యాంకులలో దరఖాస్తు చేసుకున్న వారికి ఇంటర్వూలు నిర్వహించటం జరుగుతుందన్నారు. స్థానిక మండల పరిషత్ ఆవరణలో జరిగే ఇంటర్వ్యూలకు ఆన్‌లైన్ అప్లికేషన్, కుల, విద్యార్హత సర్టిఫికెట్లతో హాజరుకావాలన్నారు.


రోడ్డు వెంబడి పేరుకుపోతున్న చెత్త


వ్యర్థాలలో సంచరిస్తున్న వరాహాలు


పూర్తి కాని వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్

# గన్నవరాన్ని వెంటాడుతున్న డంపింగ్ సమస్య

● చెత్త వేసేందుకు స్థలం లేని వైనం ● రోడ్డు వెంబడే వేస్తున్న చెత్త
● పేరుకుపోతున్న చెత్తతో ఇబ్బందిపడుతున్న ప్రజలు

**గన్నవరం:** గన్నవరాన్ని డంపింగ్ యార్డు సమస్య వెంటాడుతోంది. ప్రతి రోజు 6 టన్నుల వరకూ చెత్తను పంచాయతీ వారు సేకరిస్తున్నారు. గత నెల వరకూ చెత్తను మర్లపాలెం రోడ్డులోని క్వారీ గోతుల్లో వేసేవారు. అయితే అక్కడ చెత్త వేయవద్దని చెప్పటంతో ఎక్కడ వేయాలో అయోమయ స్థితిలో పంచాయతీ ఉంది. తాత్కాలికంగా కోనాయి చెరువు నుంచి శ్మశాన వాటిక వరకూ రోడ్డు వెంబడి వేస్తున్నారు. దీంతో అటుగా రాకపోకలు సాగించేవారు ఇబ్బందులు పడుతున్నారు. మండల పరిషత్ నుంచి రెవెన్యూ శాఖకు డంపింగ్ యార్డు ఏర్పాటుకు స్థలం చూపాలని కోరారు. చెత్త నుంచి కంపోస్టు ఎరువులు తయారు చేసేందుకు పంచాయతీ, ఎన్ఆర్ఈజీఎస్ ఆధ్వర్యంలో నిర్మించే వేస్ట్ మేనేజ్‌మెంట్ కేంద్రం చివరి దశలో ఉంది. ఇది పూర్తయితే కొంత మేర చెత్త సమస్య తీరే అవకాశం ఉంది. అధికారులు సమన్వయంతో పని చేసి డంపింగ్ యార్డు ఏర్పాటు చేసి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

### డంపింగ్ యార్డు ఏర్పాటు చేయాలి



**జాస్తి తాతారావు, న్యాయవాది**

డంపింగ్ యార్డు లేకపోవటం వలన ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. చెత్త సేకరణ చేసినప్పటికీ రోడ్డు వెంబడి వేస్తున్నారు. శ్మశానాల వైపు వెళ్ళే వారు దుర్గంధాన్ని భరించలేకపోతున్నారు.సమస్యకు వెంటనే పరిష్కారం చూపాలి.

### ప్రతిపాదనలు పంపాం



**టి.విజయసారథి, పంచాయతీ కార్యదర్శి**

డంపింగ్ యార్డుకు స్థల సమస్య ఉంది. ఇప్పటికే రెవెన్యూ వారికి ప్రతి పాదనలు నివేదించటం జరిగింది. వారు చూపగానే చెత్త సమస్య తీరుతుంది. ఇంతకు ముందు మర్లపాలెం క్వారీ గోతులలో చెత్తను డంప్ చేసేవారు. అక్కడ అభ్యంతరం రావటంతో ప్రస్తుతం కోనాయి చెరువు వద్ద వేయాల్సి వస్తోంది.

# కాలుష్యానికి చెక్ చెబుదాం

● మట్టి వినాయకుడి బొమ్మల తయారీలో హేమంత్‌సాయికుమార్
● ఐదేళ్లుగా బొమ్మలు చేస్తూ అవగాహన కల్పించే యత్నం
● ఈ ఏడు ఆరున్నర అడుగుల విగ్రహం తయారీ

**నున్న (విజయవాడ రూరల్):** వాతావరణ కలుషితం కాకుండా ఉండాలనే మట్టితో తయారు చేసిన గణేష్ విగ్రహాలనే వాడాలని ప్రభుత్వం, సామాజికవేత్తలు చెబుతున్నా వ్యాపారులు ప్లాస్టర్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలనే తయారు చేసి విక్రయిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఒక కామర్స్ గ్రాడ్యుయేట్ ఐదేళ్లుగా మట్టితో వినాయకుడి బొమ్మలు చేసి చవితి నిర్వాహకులకు అవగాహన కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. మరో నెల రోజులలో ఇటలీలో ఉన్నత విద్యాభ్యాసం కోసం వెళ్తున్న విజయవాడ రూరల్ మండలం నున్నకు చెందిన బొమ్మిన హేమంత్ సాయికుమార్ స్వయంగా మట్టి విగ్రహాలను తయారు చేసి, రంగులు అద్ది కాలుష్యానికి చెక్ చెప్పేందుకు చవితి నిర్వాహకులకు ఉచితంగా అందజేస్తున్నారు. ఐదేళ్ల నుంచి హేమంత్ మట్టి విగ్రహాలను తయారుచేసి స్థానికులకు బహూకరిస్తున్నారు. గత ఏడాది రెండు అడుగుల విగ్రహాన్ని చేసి స్థానిక రవీంద్ర భారతి పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు అందచేశారు. ఈ ఏడాది రెండున్నర, ఆరున్నర అడుగుల విగ్రహాలను తయారు చేశారు. ఇందుకోసం పూర్తిగా మట్టి,వరిగడ్డిని వినియోగించినట్లు హేమంత్ చెప్పారు. బొమ్మకు రంగులు వేసి షైనింగ్ వచ్చేందుకు కొబ్బరినూనె వాడుతున్నట్లు తెలిపారు. వృత్తిరీత్యా శాలివాహన కుటుంబంలో జన్మించిన హేమంత్ తండ్రి శ్రీనివాసరావు ప్రోత్సాహంతోనే మట్టి బొమ్మలను తయారు చేస్తున్నట్లు చెప్పాడు. సమాజాన్ని కాలుష్యం నుంచి కాపాడేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలంటాడు హేమంత్.


ఆరున్నర అడుగుల మట్టి విగ్రహాలను తయారు చేసి రంగులు వేస్తున్న బొమ్మిన హేమంత్ సాయికుమార్.

## పంచాయతీ కార్యదర్శులను నియమించండి

**ఉంగుటూరు:** పంచాయతీ కార్యదర్శుల కొరతతో గ్రామాభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉంది. మండలంలో 27 పంచాయతీలకు 11మంది కార్యదర్శులు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. ఇంటి పన్ను, నీటి పన్ను వసూలు, పించన్ల పంపిణీ, పారిశుద్ధ్యం మెరుగుదల, అంగన్‌వాడి స్కూల్ పర్యవేక్షణ, జనన మరణ నమోదు, ఉపాధిహామీపనులు, మరుగుదొడ్లు, తాగునీటి వసతి వంటి పనుల్లో పంచాయతీ కార్యదర్శుల పాత్ర తప్పనిసరి. మండల పరిధిలో ఐదు మేజర్, 22 మైనర్ పంచాయతీలు ఉన్నాయి. మండలంలో సుమారు 54వేల జనాభాకు వీరి సేవలు అందడం ప్రశ్నార్ధకంగా మారింది. ప్రధానంగా పింఛన్ల పంపిణీ సమయంలో సర్వర్లు మొరాయించినప్పుడు వీరి కష్టాలు అన్ని ఇన్నికావు. తేలప్రోలు, మానికొండ, ఆత్కూరు, పెద్దఅవుటపల్లి, ఉంగుటూరు, నందమూరు, ఇందుపల్లి, పొట్టిపాడు, నాగవరప్పాడు, ఆముదాలపల్లి పంచాయతీలకు మాత్రమే శాశ్వత కార్యదర్శులు ఉన్నారు. ఐదు మేజర్ పంచాయతీలకు ఐదుగురు కార్యదర్శులు ఉండగా మిగిలిన 22 పంచాయతీలను 5వేల జనాభా ప్రాతిపదిన ఆరు క్లస్టర్లుగా ఏర్పాటు చేసి ఆరుగురు కార్యదర్శులు రెండు, మూడు పంచాయతీలల్లో విధులునిర్వహిస్తున్నారు. దీంతో పనిభారం పెరగడం, పంచాయతీ కార్యదర్శి ఏ గ్రామంలో ఉన్నాడో తెలుసుకొని ఆ గ్రామానికి వెళ్లి మరీ సమస్య పరిష్కరించుకోవాల్సిన పరిస్థితి గ్రామస్తులకు ఏర్పడింది. ఇప్పటికైన ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు గ్రామ పరిపాలనలో పంచాయితీ కార్యదర్శుల ప్రాముఖ్యతను గుర్తించి భర్తీ చేయాల్సిన అవసరం ఎంతైన ఉంది.




మంత్రి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దళిత సంఘ నాయకులు

## మంత్రి ఆదినారాయణరెడ్డిపై ఎట్రాసిటీ కేసు పెట్టాలి

**గన్నవరం:** దళితులను అవమానపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణరెడ్డిపై ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ కేసు నమోదు చేసి మంత్రి పదవి నుంచి తొలగించాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మువ్వల అనేష్ డిమాండ్ చేశారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం మంత్రి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని, దీనిపై సీఎం స్పందించాలన్నారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలతో ఎస్సీ, ఎస్టీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. నియోజకవర్గ అధ్యక్షులు మెండెం శ్రీనివాసరావు మాట్లాడుతూ దళితులపై దాడి చేసిన వారు రాణించిన చరిత్ర లేదన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి వి.చిట్టిబాబు, మండల అధ్యక్షులు గంజి రాజ్‌కుమార్, బొడ్డు బాబూరావు, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.


రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

## రాజీవ్‌గాంధీ చిరస్మరణీయుడు

**గన్నవరం:** భారతదేశ ఐటీ రంగ పితామహుడు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చిరస్మరణీయుడని పలువురు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. తొలుత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కొమ్మినేని మల్లిఖార్జునరావు మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ పుణ్యమే దేశంలో ఐటీ రంగం అభివృద్ధి చెందిందన్నారు. ఆయన చేసిన ఆర్థిక సంస్కరణల ఫలితంగా కనీస వసతులు ప్రజలకు సమకూరాయన్నారు. పార్టీ నాయకులు సుంకర వీరభద్ర ప్రసాద్, పాగోలు సురేష్, అప్పయ్య, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.


నియామక పత్రం అందజేస్తున్న పడమట సురేష్

## బూత్ కమిటీల బలోపేతానికి కృషి చేయాలి

**కేసరపల్లి(గన్నవరం):** బూత్ కమిటీల బలోపేతానికి కృషి చేయాలని టీడీపీ మండల అధ్యక్షులు పడమట సురేష్ అన్నారు. మండల పరిధిలోని కేసరపల్లిలో ఆదివారం పార్టీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలుచేసే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. ప్రతి బూత్‌కు కమిటీ ఏర్పాటు చేయాలని చెప్పారు. అనంతరం కమిటీ కన్వీనర్‌గా గండికోట శంకర్‌ను నియమిస్తూ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు రాజులపాటి శ్రీనివాసరావు, తెలుగు యువత మండల ఇన్‌చార్జి చిల్లా జ్ఞానేంద్రనాయుడు, ఉపాధ్యక్షులు దొప్పలపూడి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి

**హనుమాన్‌జంక్షన్ రూరల్:** హనుమాన్‌జంక్షన్‌లో రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్‌నాయకులు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా రాజీవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతలవెంకటశివఅప్పారావు, కాంగ్రెస్‌నేతలు సుంకరసుభాష్‌చంద్రబోస్, చలమలశెట్టిరమేష్‌బాబు, వల్లభనేనిత్రివేది, సిహెచ్‌ఎన్ మూర్తి, కాంగ్రెస్‌నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆనంద ఆదివారంలో చిన్నారులు ఆటా... పాట

## పెద అవుట్‌పల్లిలో ఆనంద ఆదివారం

**ఉంగుటూరు:** మండలంలో ఆనంద ఆదివారం వేడుకలు పెద అవుటపల్లి సెయింట్ జార్జి బాలికోన్నత పాఠశాలలో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు చూపరులను అలరించాయి. కార్యక్రమంలో హెచ్‌ఎం సిస్టర్ బొనంజా, పంచాయతీ కార్యదర్శి పూర్ణచందర్‌రావు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కొండా వీరాస్వామి

## అగ్రిగోల్డ్ బాధితుల్ని ఆదుకోవాలి

**గన్నవరం:** అగ్రిగోల్డ్ బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని ఏజెంట్స్, ఖాతాదారుల అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కొండా వీరాస్వామి డిమాండ్ చేశారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో ఆదివారం అసోసియేషన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20లక్షల మంది అగ్రిగోల్డ్ బాధితుల గోడు సీఎం చంద్రబాబుకు కనిపించటం లేదా అని ప్రశ్నించారు. గోడు వినపడేలా ఉద్యమాలను తీవ్రతరం చేయాల్సి ఉందన్నారు. ఈ మూడేళ్ళలో 150మంది ఏజెంట్‌లు గుండె పోటుతో, ఆత్మహత్యలు చేసుకుని మృతి చెందారని చెప్పారు. ఎంతమంది ప్రాణాలర్పించిన ప్రభుత్వానికి చలనం లేకపోవటం దుర్మార్గమన్నారు. అగ్రిగోల్డ్ సంస్థకు టీడీపీ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. అగ్రిగోల్డ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 16న బస్సు యాత్ర ప్రారంభమైందని, సెప్టెంబర్ 17న హిందూపురంలో ముగుస్తుందని చెప్పారు. అక్కడ బహిరంగ సభ జరుగుతుందని అందరు పాల్గొన్నారు. కార్య క్రమంలో సిపిఐ నాయకులు పెద్దు వెంకటరత్నం, పటారి శ్రీనివాసరావు , ప్రకాష్, అసోసియేషన్ నాయకులు కె.జోషి, పటమట నరేష్, కె.విజయరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌బీఐ తీరుతో వినియోగదారుల ఇక్కట్లు

**కంకిపాడు:** స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖాధికారులు వ్యవహరిస్తున్న తీరుతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారని దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ యలమంచిలి కిషోర్‌బాబు ఆరోపించారు. స్థానిక విలేకరులతో ఆదివారం ఆయన మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ శాఖకు సంబంధించిన లావాదేవీలను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా నిర్వహించాలన్న ప్రభుత్వ నిబంధనల కారణంగా క్రయవిక్రయాలు జరిపే వినియోగదారులు ఎస్‌బీఐను ఆశ్రయిస్తున్నారన్నారు. దీంతో కేవలం రూ.1200 నగదు లోపే నగదు స్వీకరిస్తున్నారని ఆపై స్వీకరించకపోవడంతో రిజిస్ట్రేషన్లకు వచ్చే వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆధార్, లేదా పాన్ ద్వారా ఎంత వరకైనా నగదు బ్యాంకుల్లో స్వీకరిస్తున్నారని ఒక్క కంకిపాడు ఎస్‌బీఐలో మాత్రమే ఆ శాఖ అధికారులు ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.



స్థానిక నూజివీడు రోడ్డులో డ్రైనేజ్ పూడికతీసి రహదారిపైనే వదిలేసిన మురుగు



పాదాచారులు సైతం నడవలేని స్థితిలో హనుమాన్‌జంక్షన్‌లో జాతీయరహదారి

# పూడిక తీశారు.. తరలించడం మరిచారు

● కంపుకొడుతున్న రహదారులు ● మురుగు తరలించాలంటే డబ్బులు డిమాండ్
● స్థానికులు, వ్యాపారుల ఆరోపణ ● పట్టించుకోని అధికారులు
● పైకమిస్తేనే డ్రైనేజీ పూడికతీత

**హనుమాన్‌జంక్షన్ రూరల్:**
**పూడికతీశారు....ఆ మురుగును తరలించటం మరిచారు. పూడికతీయాలన్నా, మురుగుతరలించాలన్నా పైసలివ్వనిదే చేసేదిలేదంటూ హుకుం జారీ చేశారు. ఇది హనుమాన్‌జంక్షన్ సెంటర్లో రహదారుల పరిస్థితి.**

కృష్ణా-పశ్చిమగోదావరిజిల్లాల సరిహద్దు హనుమాన్ జంక్షన్ రహదారి వెంబడి డ్రైనేజీల్లో మురుగుతీయటం గత 20 రోజుల క్రితం ప్రారంభించారు. తీసిన మురుగును రహదారుల పైనే వదిలేయడంతో రోడ్లు అధ్వాన్నంగా మారాయి. బాపులపాడు పంచాయతీలోని జాతీయరహదారి వెంబడి పశ్చిమ గోదావరిజిల్లా అప్పనవీడు, ఏలూరురోడ్డులోని జాతీయ రహదారి, నూజివీడు రోడ్డులోని ఎమ్ఎన్‌కె రహదారిపక్కనే తీసినమురుగు వేయడంతో ప్రయాణికులు, పాదచారులు ప్రయాణించాలంటే నరకప్రాయమే అవుతోంది. ఇటీవల కురిసినవర్షాలకు ఆ మురుగుమొత్తం రహదారిని పూర్తిగా కమ్మేసి కనీసం నడవలేని స్థితికి చేరడంతో వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే మురుగుతొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

బాపులపాడు పంచాయతీపరిధిలో పైసలిస్తేనే పూడికతీత పనులు జరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రపంచాయతీ రాజ్‌శాఖ మంత్రి డ్రైనేజీల పూడికతీత, తొలగింపునకు ప్రత్యేక నిధులు కేటాయించారు. ఆ నిధులతో జిల్లాలో పూడికతీత పనులు వేగంగా సాగుతున్నాయి. బాపులపాడు పంచాయతీలో మాత్రం డ్రైనేజి సమీపంలోవున్న దుకాణదారుడు సొమ్ముచెల్లించనిదే పూడికతీయమంటూ భీష్మించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పూడికతీయాల్సిన పరిస్థితి వస్తే కాలువపైన దుకాణదారులు ఏర్పాటుచేసుకున్న సిమెంట్ చప్టాలను పగులకొట్టడం పనికిరాకుండా చేయటం, కాలువలోని మురుగుతీసి దుకాణంముందే వేసి ఆ మురుగును తొలగించకుండా రోజులతరబడి వదిలేస్తున్నారని దుకాణయజమానులు చెప్తున్నారు.

ఒక్కొక్క దుకాణానికి రూ.2వేలు చొప్పున వసూలు చేశారని, ఆ సొమ్ము ఇవ్వని దుకాణదారుడిముందు డ్రైనేజిలో పూడికతీసిన వ్యర్థాలను గుట్టగాపోసి ఉంచుతున్నారని ఆరోపించారు. స్థానిక విజయవాడ రోడ్డులోని జాతీయబ్యాంకుముందు డ్రైనేజి పూడిక తీసేందుకు సొమ్ము చెల్లించాలని ఆ బ్యాంకు మేనేజరును అడగడంతో ఆ మేనేజరు నాకు సంబంధం లేదు భవనయజమాని చెల్లిస్తారని చెప్పారు. దీంతో డ్రైనేజిపైనవున్న సిమెంట్‌బల్లలను ఎక్సకవేటర్‌తో ధ్వంసం చేసినట్లు స్థానికులు వివరించారు. సొమ్ము చెల్లించిన వారికి రాళ్లను, సిమెంట్‌బల్లలను జాగ్రత్తగా తీసి డ్రైనేజిపూడికతీత పనులు చేపట్టారని స్థానికులు వివరించారు. అదేరీతిలో మరో జాతీయబ్యాంకు ముందు వినియోగదారుడు బ్యాంకులోకి వెళ్ళేందుకు కూడా దారిలేకుండా మురుగుపోసేశారని ఆరోపించారు. అధికంగా సొమ్ముచెల్లించిన వారికి ముందుగానే ట్రాక్టర్‌పెట్టి మురుగును నేరుగా ట్రాక్టర్‌లోకి ఎత్తారని దుకాణయజమానులు, స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# అరకొర సిబ్బందితో అగచాట్లు

• ఉయ్యూరు సర్కిల్ పరిధి పోలీస్ స్టేషన్ల సిబ్బంది సతమతం • పలు ప్రాంతాలకు ప్రత్యేక డ్యూటీలతో అదనపు భారం

**ఉయ్యూరు:** అసలే సిబ్బంది కొరత, ఆపై పలు ప్రాంతాలకు ప్రత్యేక డ్యూటీలపై పంపడంతో ఉయ్యూరు సర్కిల్ పరిధిలోని పోలీసులు విధులు నిర్వర్తించలేక సతమతమవుతున్నారు. పోలీస్ కమిషనరేట్ తూర్పు విభాగం పరిధిలోని ఉయ్యూరు సర్కి ల్ పరిధిలో ఉయ్యూరు పట్టణం, రూరల్, పమిడిముక్కల, తోట్లవల్లూరు పోలీస్‌స్టేషన్లు ఉన్నాయి. ఈ స్టేషన్లలో పలు హోదాల్లో సిబ్బంది కొరత ఉంది. స్థానిక స్టేషన్ల పరిధిలో విధులేకాక కొన్నిసందర్భాల్లో కమిషనరేట్ పరిధిలో పలుచోట్ల బందోబస్తు, పికెట్, ప్రత్యేక విధులకు పంపుతున్నారు. స్టేషన్లలో అవసరమైన వారి కంటే తక్కువగా ఉన్న సిబ్బంది తరచూ ఇతర సర్కిళ్ల పరిధిలోని వేర్వేరు ప్రాంతాల్లో డ్యూటీలు చేయాల్సి వస్తుంది. దీంతో స్థానికంగా ఉన్న వారిపై భారం పె



రుగుతుందని ఆవేదన వ్యక్తమవుతోంది. ఉయ్యూరు సర్కిల్‌లో ఇద్దురు సీఐలు, ఐదుగురు ఎస్సైలు, పది మంది ఏఎస్సైలు, 17 మంది హెడ్‌కానిస్టేబుళ్లు, 106 మంది కానిస్టేబుళ్ల కలిపి 140 మందిని ప్రభుత్వం కేటాయిం చగా ప్రస్తు తం 109 మంది ఉండటంతో 31 మంది సిబ్బంది కొరత ఉంది. స్టేషన్ల వారీగా ఉయ్యూరు పట్టణంలో సీఐ పోస్టు ఖాళీగా ఉండగా ఇద్దరు ఎస్సై లకు ఒక్కరు, నలుగురు ఏఎస్సైలకు ఒక్కరు, ఆరు గురు హెడ్‌కానిస్టేబుళ్లకు ముగ్గురు, 43 మంది కాని స్టేబుళ్లకు 24 మంది ఉన్నారు. మొత్తం 23 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఉయ్యూరు రూరల్‌లో ఇద్దరు ఏఎస్సైలు, ఒక హెడ్‌కానిస్టేబుల్, ఇద్దరు కానిస్టేబుళ్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. పమిడిముక్కల స్టేషన్‌లో ఇద్దరు ఏఎస్సైలు, తోట్లవల్లూరులో ఒక హెడ్‌కానిస్టేబుల్ పోస్టు ఖాళీగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో సర్కిల్‌లోనే కాకుండా తూర్పువిభాగం స్టేషన్ల పరిధిలో బందోబస్తులు, పికెట్‌లు, ఇతర అవసరాలకు ఉయ్యూరు నుంచే సిబ్బంది తరచూ వెళ్లడంతో ఇక్కడ ఉన్న వారిపై భారం పెరుగుతుందని సిబ్బందిలో ఆవేదన వ్యక్తమవుతోంది.

## జగన్ ఒక సైకో.. అప్రమత్తంగా ఉండాలి

### టీడీపీ వాణిజ్య విభాగపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**కంకిపాడు:** వైసీపీ అధ్యక్షుడు జగన్ సైకో అని, నంద్యాల ప్రజలు అప్రమత్తంగా ఉండా లని టీడీపీ వాణిజ్య విభాగపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, దుర్గగుడి కమిటీ డైరెక్టర్ వెలగపూడి శంకర్‌బాబు అన్నారు. స్థానిక టీడీపీ మండల కార్యాలయంలో ఆదివారం సమావేశం జరి గింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రాష్ట్రాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న సీఎం చంద్రబాబును కాల్చి చంపాలంటూ ప్రచారం చేస్తున్న జగన్.. నంద్యాల ఉప ఎన్నికల్లో ఓట్లు వేయని ఓట ర్లను ఏం చేస్తాడోనన్న అనుమానం వ్యక్తమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న జగన్‌పై ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నంద్యాల ఉప ఎన్నికల్లో అధికార పార్టీ 25 వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందటం ఖాయమని జోస్యం చెప్పారు. సీహెచ్‌సీ చైర్మన్ యలమంచిలి కిషోర్ బాబు, ఏఎంసీ చైర్మన్ కొణతం సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## పోరంకి ఎలక్ట్రికల్ షాపులో చోరీ

### రూ.లక్ష సొత్తు మాయం

**పోరంకి (పెనమలూరు):** పోరంకిలోని ఎలక్ట్రికల్ షాపులో చోరీ జరిగినట్లు అందిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం పోరంకికి చెందిన మంతెన సుధాకర్ సిద్ధార్థ ఎలక్ట్రికల్ షాపు నిర్వహిస్తున్నాడు. శనివారం రాత్రి షాపు మూసివేసి మరుసటి రోజు వచ్చి చూడగా గుర్తు తెలియని వ్యక్తులు షాపులో ప్రవేశించి రూ.లక్ష సొత్తు మాయం చేసినట్లు గుర్తించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# అరకొర సిబ్బందితో అగచాట్లు

**• ఉయ్యూరు సర్కిల్ పరిధి పోలీస్ స్టేషన్ల సిబ్బంది సతమతం • పలు ప్రాంతాలకు ప్రత్యేక డ్యూటీలతో అదనపు భారం**



**ఉయ్యూరు:** అసలే సిబ్బంది కొరత, ఆపై పలు ప్రాంతాలకు ప్రత్యేక డ్యూటీలపై పంపడంతో ఉయ్యూరు సర్కిల్ పరిధిలోని పోలీసులు విధులు నిర్వర్తించలేక సతమతమవుతున్నారు. పోలీస్ కమిషనరేట్ తూర్పు విభాగం పరిధిలోని ఉయ్యూరు సర్కిల్ పరిధిలో ఉయ్యూరు పట్టణం, రూరల్, పమిడిముక్కల, తోట్లవల్లూరు పోలీస్‌స్టేషన్లు ఉన్నాయి. ఈ స్టేషన్లలో పలు హోదాల్లో సిబ్బంది కొరత ఉంది. స్థానిక స్టేషన్ల పరిధిలో విధులేకాక కొన్నిసందర్భాల్లో కమిషనరేట్ పరిధిలో పలుచోట్ల బందోబస్తు, పికెట్, ప్రత్యేక విధులకు పంపుతున్నారు. స్టేషన్లలో అవసరమైన వారి కంటే తక్కువగా ఉన్న సిబ్బంది తరచూ ఇతర సర్కిళ్ల పరిధిలోని వేర్వేరు ప్రాంతాల్లో డ్యూటీలు చేయాల్సి వస్తుంది. దీంతో స్థానికంగా ఉన్న వారిపై భారం పెరుగుతుందని ఆవేదన వ్యక్తమవుతోంది. ఉయ్యూరు సర్కిల్‌లో ఇద్దరు సీఐలు, ఐదుగురు ఎస్సైలు, పది మంది ఏఎస్సైలు, 17 మంది హెడ్‌కానిస్టేబుళ్లు, 106 మంది కానిస్టేబుళ్లు కలిపి 140 మందిని ప్రభుత్వం కేటాయించగా ప్రస్తుతం 109 మంది ఉండటంతో 31 మంది సిబ్బంది కొరత ఉంది. స్టేషన్ల వారీగా ఉయ్యూరు పట్టణంలో సీఐ పోస్టు ఖాళీగా ఉండగా ఇద్దరు ఎస్సైలకు ఒక్కరు, నలుగురు ఏఎస్సైలకు ఒక్కరు, ఆరుగురు హెడ్‌కానిస్టేబుళ్లకు ముగ్గురు, 43 మంది కానిస్టేబుళ్లకు 24 మంది ఉన్నారు. మొత్తం 23 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఉయ్యూరు రూరల్‌లో ఇద్దరు ఏఎస్సైలు, ఒక హెడ్‌కానిస్టేబుల్, ఇద్దరు కానిస్టేబుళ్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. పమిడిముక్కల స్టేషన్‌లో ఇద్దరు ఏఎస్సైలు, తోట్లవల్లూరులో ఒక హెడ్‌కానిస్టేబుల్ పోస్టు ఖాళీగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో సర్కిల్‌లోనే కాకుండా తూర్పువిభాగం స్టేషన్ల పరిధిలో బందోబస్తులు, పికెట్‌లు, ఇతర అవసరాలకు ఉయ్యూరు నుంచే సిబ్బంది తరచూ వెళ్లడంతో ఇక్కడ ఉన్న వారిపై భారం పెరుగుతుందని సిబ్బందిలో ఆవేదన వ్యక్తమవుతోంది.



రాజీవ్‌గాంధీకి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

## రాజీవ్ గాంధీకి నివాళి

**కంకిపాడు:** దేశ వ్యాప్తంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని తీసుకువచ్చిన ఘనత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకే దక్కుతుందని వక్ఫ్ బోర్డు వైస్ చైర్మన్, పీసీసీ రాష్ట్ర కార్యదర్శి షేక్ చిన్నా అన్నారు. స్థానిక మూడు సింహాల బొమ్మ సెంటర్‌లో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ త్యాగాలకు పెట్టింది పేరన్నారు. ఎంత మంది మోదీలు వచ్చినా కాంగ్రెస్ పార్టీ ని ఏమీ చేయలేరన్నారు. వచ్చే ఎన్నికల్లో ఇటు రాష్ట్రంలో అటు దేశంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు చాట్ల విలాసరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శనగల శ్రీనివాసరావు పాల్గొన్నారు.



రోడ్డు అభివృద్ధి పనులు పరిశీలిస్తున్న టీడీపీ నాయకులు

## కోమటిగుంట అభివృద్ధే ధ్యేయం

**కోమటిగుంట (కంకిపాడు):** తెన్నేరుతో పాటు గ్రామ శివారు కోమటిగుంట అభివృద్ధే ధ్యేయంగా స్థానిక ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పనిచేస్తున్నారని టీడీపీ నాయకుడు యార్లగడ్డ రాజాబాబు అన్నారు. తెన్నేరు శివారు కోమటిగుంట చెరువు రోడ్డు అభివృద్ధి పనులను ఆదివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెన్నేరు గ్రామాభివృద్ధికి రూ.1.50 కోట్లు ఎమ్మెల్యే మంజూరు చేయించారన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నుంచి మరో రూ.30 లక్షలు ప్రతిపాదనలు పెట్టినట్లు తెలిపారు. తెలుగు రైతు నాయకులు గద్దె నాగేశ్వరరావు, కిలారు అరవింద్ చౌదరి, యలమంద, కవిలికట్ల మోక్షానందం పాల్గొన్నారు.



గ్రంథాలయం రోడ్డులో ప్రాథమిక పాఠశాల ప్రహరీ ఎదుట అపరిశుభ్రత

## పాఠశాల పరిసరాల్లో అపరిశుభ్రత

**ఉయ్యూరు:** స్థానిక గ్రంథాలయం, ప్రాథమిక పాఠశాల రోడ్డులో పేరుకుపోయిన చెత్త కుప్పలు, పొంగుతున్న మురుగు కాల్వతో అపరిశుభ్రత నెలకొంది. ప్రధాన రహదారి నుంచి సుందరమ్మపేట, గ్రంథాలయం, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లే రహదారి పక్క చెత్తకుప్పలు పేరుకుపోయాయి. మురుగు కాల్వ పూడుకుపోవడంతో పాఠశాల పరిసర ప్రాంతం అపరిశుభ్రతకు ఆనవాలుగా నిలుస్తోంది. దీంతో మురుగు కాల్వ నుంచి వచ్చే దోమలు కుట్టి పిల్లలు అనారోగ్యం పాలవుతారేమోనని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఆ ప్రాంతంలో నివసించే వారు కూడా చెత్త అక్కడే వేస్తున్నారు. దీంతో చెత్తకాల్వలోపడి పూడుకుపోయి దుర్గంధం వ్యాపిస్తోంది. గ్రంథాలయానికి వెళ్లే వారు, ఏజీ అండ్ ఎస్‌జీఎస్ కళాశాల విద్యార్థులు అసౌకర్యానికి గురవుతున్నారు.

## ఎస్‌బీఐ తీరుతో వినియోగదారుల ఇక్కట్లు



మాట్లాడుతున్న కిషోర్‌బాబు

**కంకిపాడు:** స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖాధికారులు వ్యవహరిస్తున్న తీరుతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారని దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ యలమంచిలి కిషోర్‌బాబు ఆరోపించారు. స్థానిక విలేకరులతో ఆదివారం ఆయన మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ శాఖకు సంబంధించిన లావాదేవీలను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా నిర్వహించాలన్న ప్రభుత్వ నిబంధనల కారణంగా క్రయవిక్రయాలు జరిపే వినియోగదారులు ఎస్‌బీఐను ఆశ్రయిస్తున్నారన్నారు. దీంతో కేవలం రూ.1200 నగదు లోపే నగదు స్వీకరిస్తున్నారని ఆపై స్వీకరించకపోవడంతో రిజిస్ట్రేషన్లకు వచ్చే వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆధార్, లేదా పాన్ ద్వారా ఎంత వరకైనా నగదు బ్యాంకుల్లో స్వీకరిస్తున్నారని ఒక్క కంకిపాడు ఎస్‌బీఐలో మాత్రమే ఆ శాఖ అధికారులు ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

## కన్నుల పండువగా శివపార్వతుల కల్యాణం



**గండిగుంట (ఉయ్యూరు):** శ్రావణమాస మాస శివరాత్రిని పురస్కరించుకుని గండిగుంట శ్రీగణపతి సచిదానంద జ్ఞానబోధ సభ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ అనఘా దేవి సమేత దత్తదిగంబరస్వామి ఆలయంలో ఆదివారం 108 దంపతులచే శ్రీ శివ పార్వతీ కళ్యాణం కన్నుల పండువగా జరిపారు. ఈ సందర్భంగా గణపతి పూజ, పుణ్యావహచనం, రక్షాబంధనం, రుద్ర సహిత మృత్యుంజయహోమం, శివకల్యాణం వైభవంగా జరిపారు. అనంతరం భక్తులకు అన్నసమారాధన చేశారు. గండిగుంట, పరిసర గ్రామాల భక్తులు స్వామి వారి కల్యాణంలో పాల్గొన్నారు.

## మోసగించిన ఇద్దరిపై కేసు

**కానూరు (పెనమలూరు):** స్నేహితులుగా నమ్మించి వ్యక్తి వద్ద పాన్, ఆధార్ కార్డు తీసుకొని అతని పేరిట లోన్‌లో టీవీ తీసుకొని మోసగించిన ఇద్దరిపై పోలీసులకు ఫిర్యాదు అందింది. పోలీసుల కథనం ప్రకారం కానూరుకు చెందిన గుడిపాటి నవీన్‌కుమార్ ఇంజనీరింగ్ పూర్తి చేసి ఉద్యోగ అన్వేషణలో ఉన్నాడు. ఇతని స్నేహితుడైన తలిశిల రాజేష్, జి.శ్రీనివాస్ వారం రోజుల క్రితం ఇంటికి వచ్చారు. శ్రీనివాస్ ఒక ఫైనాన్స్ కంపెనీలో పని చేస్తుంటాడు. ఫ్రిజ్, టీవీ ఫైనాన్స్‌పై ఇప్పిస్తాడని చెప్పారు. దీంతో నవీన్‌కుమార్ ఆధార్, పాన్ కార్డులు ఇచ్చాడు. దీంతో రాజేష్, శ్రీనివాస్ కలిసి నవీన్‌బాబు పేరిట షోరూమ్‌లో టీవీని ఫైనాన్స్‌పై తీసుకొని వేరే వారికి విక్రయించారు. విషయం తెలిసిన బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఇద్దరిపై చీటింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వెలగపూడి శంకరబాబు

## జగన్ ఒక సైకో.. అప్రమత్తంగా ఉండాలి

### టీడీపీ వాణిజ్య విభాగపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**కంకిపాడు:** వైసీపీ అధ్యక్షుడు జగన్ సైకో అని, నంద్యాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని టీడీపీ వాణిజ్య విభాగపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, దుర్గగుడి కమిటీ డైరెక్టర్ వెలగపూడి శంకర్‌బాబు అన్నారు. స్థానిక టీడీపీ మండల కార్యాలయంలో ఆదివారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రాష్ట్రాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న సీఎం చంద్రబాబును కాల్చి చంపాలంటూ ప్రచారం చేస్తున్న జగన్.. నంద్యాల ఉప ఎన్నికల్లో ఓట్లు వేయని ఓట ర్లను ఏం చేస్తాడోనన్న అనుమానం వ్యక్తమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న జగన్‌పై ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నంద్యాల ఉప ఎన్నికల్లో అధికార పార్టీ 25 వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందటం ఖాయమని జోస్యం చెప్పారు. సీహెచ్‌సీ చైర్మన్ యలమంచిలి కిషోర్‌బాబు, ఏఎంసీ చైర్మన్ కొణతం సుబ్రహ్మణ్యం, డైరెక్టర్ మారం అయోధ్యరామారావు, ఎంపీటీసీ సభ్యుడు కొండా నాగేశ్వరరావు, శివాలయం చైర్మన్ రోహిణి, బొప్పూడి శివరామకృష్ణ, అన్నే రామారావు, బాయిన మల్లేశ్వరరావు, తట్టుకూటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



గండిగుంటలో నిర్మాణంలో ఉన్న సాలిడ్ వేస్ట్‌మేనేజ్‌మెంట్ భవనం

## చురుగ్గా సాలిడ్ వేస్ట్‌మేనేజ్‌మెంట్ భవన నిర్మాణ పనులు

**ఉయ్యూరు:** గండిగుంట పంచాయతీ పరిధి బైపాస్ రోడ్డు సమీపంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.5.50 లక్షలతో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ కేంద్రం భవన నిర్మాణ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. గ్రామంలోని చెత్త, వ్యర్థాలు వేసేందుకు డంపింగ్ యార్డులేని నేపథ్యంలో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ సెంటర్ ఏర్పాటు ద్వారా చెత్తను వేరు చేసి సేంద్రియ ఎరువుగా తయారు చేసేందుకు భవనం నిర్మిస్తున్నట్లు సర్పంచ్ జి.రాంబాబు తెలిపారు.

ఆంధ్రజ్యోతి
పెనమలూరు
5
విజయవాడ • సోమవారం 21 ఆగస్టు 2017
• పెనమలూరు • కంకిపాడు • ఉయ్యూరు

## భార్యను హింసిస్తున్న భర్తపై కేసు

**పెనమలూరు:** భార్యను హింసిస్తున్న భర్తపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం పెనమలూరుకు చెందిన సయ్యద్ సరిఫాను రెండేళ్ల క్రితం షేక్ రహీమ్ అనిల్ ప్రేమ వివాహం చేసుకున్నాడు. వివాహమైన తరువాత కొద్ది నెలలు బాగానే ఉండి ఆ తరువాత భార్యను అనవసరంగా పెళ్లి చేసుకున్నానంటూ వేరే చేసుకుంటే కట్న కానుకలు వచ్చేవని హింసిస్తున్నాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.


# శిథిల భవనమే ఆసరా!



శిథిలావస్థకు చేరిన ప్రొద్దుటూరు జిల్లా పరిషత్ పాఠశాల భవనం

- బిక్కుబిక్కుమంటున్న విద్యార్థులు
- చినుకు పడితే చిత్తడవుతున్న ప్రాంగణం
- మరుగుదొడ్లు ఉన్నా నిరుపయోగం
- పట్టించుకోని విద్యాశాఖాధికారులు

**ప్రొద్దుటూరు (కంకిపాడు):** ప్రొద్దుటూరు జడ్పీ హైస్కూల్ భవనం శిథిలావస్థకు చేరింది. విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ విద్యనభ్యసిస్తున్నారు. భవనం ఎప్పుడు కూలుతుందోనన్న భయాందోళనలో ఉన్నారు. సుమారు 1962లో దాతల సహకారంతో ఈ పాఠశాలను నిర్మించారు. ప్రస్తుతం సుమారు 145 మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రొద్దుటూరు గ్రామంతో పాటు తోట్లవల్లూరు మండలం బొడ్డపాడుకు చెందిన విద్యార్థులు కూడా ఇక్కడే విద్యనభ్యసిస్తున్నారు. చిన్న పాటి వర్షం కురిస్తే పాఠశాల ప్రాంగణం అంతా చిత్తచిత్తడి అవుతోంది. వారం రోజుల పాటు ఇదే విధంగా బురదమయమవుతోంది. విద్యార్థులు ఈ బురదలోనే నడవాల్సిన దుస్థితి. మరోవైపు విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన మరుగు దొడ్ల పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. ఓవైపు తలుపులు లేకుంటే, మరోవైపు ముళ్ల కంపలు, పిచ్చి మొక్కలు మొలిచి వెళ్లేందుకు వీలు లేని పరిస్థితి ఉంది. ఉపాధ్యాయుల మరుగుదొడ్లకు తాళాలు వేసి వీటిని వినియోగిస్తున్నారు. విద్యార్థులకు మాత్రం ఇబ్బందులు తప్పడం లేదు.


పెచ్చులూడుతున్న శ్లాబు


తాళాలు వేసి ఉన్న మరుగుదొడ్లు


వర్షానికి చిత్తడైన పాఠశాల ప్రాంగణం

**నిధులు ఏమవుతున్నట్లో?**

పాఠశాల నిర్వహణకు విద్యాశాఖ నుంచి ఏడాదికి రూ.85 వేలు, సర్వశిక్షా అభియాన్ నుంచి రూ.15 వేలు వస్తుంటాయి. ఆ నిధులు ఏమవుతున్నాయో అర్థం కాని పరిస్థితి. కనీసం మరుగుదొడ్లు కూడా శుభ్రపర్చటం లేదు. పాఠశాలకు మరమ్మతులు చేయించటం లేదు. ఆడిట్ నిర్వహిస్తున్న అధికారులు కూడా చూసీచూడనట్లు వదిలేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**పట్టించుకోని అధికారులు**

పాఠశాల శిథిలావస్థకు చేరినా విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. పాఠశాల అభివృద్ధికి వస్తున్న నిధులు దారి మళ్లుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**నిత్యం భయం భయం**



పాఠశాల భవనం శిథిలావస్థకు చేరడంతో తరగతి గదిలో వర్షపు నీరు కారుతుంది. ఎప్పుడు పడిపోతుందోనన్న భయాందోళనతో చదువుకోవాల్సి వస్తోంది. క్లాస్‌కు రావాలంటేనే భయం వేస్తుంది.

**- అబ్దుల్ అమీర**

**ఆడుకునేందుకు ప్రాంగణం లేదు**



పాఠశాల ప్రాంగణం ఎంతో పెద్దది. అయినా ఆడుకునేందుకు కొద్దిగా ఖాళీ స్థలం కూడా లేదు. వర్షం పడిందంటే పాఠశాల ప్రాంగణం మొత్తం వర్షపు నీటితో చిత్తడి చిత్తడి అయిపోతుంది. ఆడుకునేందుకు సెంటు స్థలం లేదు.

**- నాగస్వరూప్**

**మరుగుదొడ్లు సరిగా లేవు**



పాఠశాల ప్రాంగణంలో వ్యక్తిగత మరుగుదొడ్లు ఉన్నప్పటికీ వెళ్లేందుకు దారి లేకపోవడంతో వెళ్ల లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. వ్యక్తిగత మరుగుదొడ్లు చుట్టూ పిచ్చి మొక్కలు, ముళ్ల కంపలు పెరిగి పాములు బెడద అధికంగా ఉంటుంది.

**- వినయ్‌కుమార్**


స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని పరిశీలిస్తున్న ఆర్ఐ సురేష్

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

**కంకిపాడు:** వే బిల్లులు లేకుండా రవాణా చేస్తున్న రేషన్ బియ్యాన్ని నెప్పల్లి చెక్ పోస్టు వద్ద రెవెన్యూ అధికారులు ఆదివారం పట్టుకున్నారు. మోపిదేవిలోని బాలాజీ రైస్ మిల్లు నుంచి 140 బస్తాలను వాహనంలో విజయవాడ తరలిస్తున్నారు. చలివేంద్ర పాలెం చెక్‌పోస్టు వద్ద సిబ్బంది విచారించగా వే బిల్లులు లేవంటూ సమాధానం ఇచ్చాడు. దీంతో అనుమానం వచ్చిన చెక్‌పోస్టు సిబ్బంది రెవెన్యూ అధికారులకు సమాచారం అందించారు. తహసీల్దార్ ఆదేశాల మేరకు సంఘటనా స్థలానికి చేరుకొన్న నెప్పల్లి వీఆర్వో వాహనాన్ని స్వాధీనం చేసుకొని తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సురేష్ బియ్యాన్ని పరిశీలించారు. డ్రైవర్ కర్రా కోటేశ్వరరావును ప్రశ్నించగా పొంతన లేని సమాధానాలు చెప్పాడు. ఉయ్యూరులో 60 బస్తాలు దిగుమతి చేసినట్లు రెవెన్యూ అధికారులకు సమాచారం అందింది. పీడీఎస్ అధికారులకు సమాచారం ఇచ్చి బియ్యాన్ని పరిశీలించాలని ఆదేశించారు. వాహన డ్రైవర్ కర్రా కోటేశ్వరరావు, మోతంకి శరత్, గుంటూరు పున్నీ శేఖర్‌లను అదుపులోకి తీసుకున్నారు.

## జీఎస్టీతో ప్రజలపై భారం

**పోరంకి (పెనమలూరు):** జీఎస్టీ పేరుతో దేశంలో ప్రజలపై, వ్యాపార సంస్థలపై కేంద్రం పన్నుల భారం మోపిందని, దీన్ని ప్రజలు పూర్తిగా వ్యతిరేకించాలని ప్రముఖ ఆర్థిక విశ్లేషకుడు డి.పాపారావు అన్నారు. పోరంకిలోని మిత్రా టవర్స్‌లో ఆదివారం జీఎస్టీపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీఎస్టీ వల్ల దేశ ఆర్థిక వ్యవస్థకు చాలా నష్టం కలిగే పరిణామాలున్నాయన్నారు. చేతి వృత్తులు, చిన్న వ్యాపారస్థులపై భారం పెరగడమే కాకుండా వారి ఆర్థిక పరిస్థితి క్షీణిస్తుందన్నారు. ప్రధాని నరేంద్రమోదీ సొంత రాష్ట్రంలో సీఎంగా ఉన్నప్పుడు జీఎస్టీని వ్యతిరేకించారని, ఇప్పుడు అదే జీఎస్టీని దేశ ప్రజలపై బలవంతంగా రుద్దుతున్నారన్నారు. దేశం మొత్తం మోదీ జపం చేయడం వల్లే ఆయన చెప్పిందే వేదంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. జీఎస్టీ వల్ల భవిష్యత్‌లో దేశ పరిస్థితి అధోగతి పాలవ్వడంతో పాటు సామాన్యుడి జీవనం అగమ్యగోచరంగా మారుతుందన్నారు. జన విజ్ఞాన వేదిక కార్యదర్శి పద్మ, విజ్ఞాన భారతి స్కూల్ హెచ్ఎం శేషాద్రి నాయుడు, షేక్ బాషా తదితరులు పాల్గొన్నారు.


వైద్య శిబిరంలో పాల్గొన్న సర్పంచ్ మాబు సుభాని

## గ్రామీణ ప్రజలకు కార్పొరేట్ వైద్యం

**ఈడుపుగల్లు (కంకిపాడు):** గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కార్పొరేట్ వైద్య సంస్థలు ముందుకు రావడం హర్షణీయమని ఈడుపుగల్లు సర్పంచ్ షేక్ మాబు సుభాని అన్నారు. ఈడుపుగల్లు గ్రామ టీడీపీ ఆధ్వర్యంలో కోనాక్ లేబొరేటరీస్ సౌజన్యంతో ఉచిత రక్త పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృత పరచాలని కోరారు. మసీదు కమిటీ అధ్యక్షుడు షేక్ సిద్దయ్య, పుట్టుగుంట రవి, షేక్ గూడు సాహెబ్, సుధాకర్, రావి సురేష్ పాల్గొన్నారు.


గంగనమ్మ జాతరలో డప్పు కళాకారుల విన్యాసాలు

## వైభవంగా గంగానమ్మ జాతర

**ఉయ్యూరు:** స్థానిక సుందరమ్మ పేటలో గంగానమ్మ జాతర ఆదివారం వైభవంగా నిర్వహించారు. శ్రావణ మాస చివరి ఆదివారాన్ని పురస్కరించుకుని అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు డప్పువాయిద్యాలు, మేళతాళాలతో ఊరేగించి అమ్మ వారికి మొక్కుబడులు తీర్చుకున్నారు. జాతరను పురస్కరించుకుని సుందరమ్మ పేటలో సందడి వాతావరణం నెలకొంది.

## ఉల్లాసంగా, ఉత్సాహంగా ఆనంద ఆదివారం

**ఉయ్యూరు:** పట్టణంలో విద్యార్థిని, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలతో ఆనంద ఆదివారం ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిచింది. నగర పంచాయతీ ఆధ్వర్యంలో స్థానిక ప్రధాన సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజయ సాయి ఇంగ్లిష్ మీడియం స్కూల్ విద్యార్థులు దేశభక్తి, జానపద గీతాలు, సినీపాటలకు చేసిన నృత్యాలు అదరహో అనిపించాయి. గోపికలు, కృష్ణుడు వేషంలో చిన్నారులు మైమరిపించారు. బాలుర యోగాసానాలు ఆకట్టుకున్నాయి. చైర్మన్ జంపాన పూర్ణచంద్రరావు, కమిషనర్ శేఖర రావు విద్యార్థులను అభినందించారు. స్కూల్ డైరెక్టర్ వేణు, ఏఎంసీ వైస్ చైర్మన్ డి.శ్రీనివాస రావు పాల్గొన్నారు.


ఉయ్యూరులో..


కానూరులో..

**కానూరు (పెనమలూరు రూరల్):** కానూరులో ఆనంద ఆదివారం సందడిగా జరిగింది. మహిళలు, పురుషులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించారు. మహిళలకు తొక్కుడు బిళ్ల, మ్యూజికల్ చైర్, పురుషులకు పరుగు పందెం, వ్యాయామం పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. పంచాయతీ కార్యదర్శి అప్పలనరసమ్మ పర్యవేక్షించారు.

## బస్సు ఢీకొని ఒకరికి గాయాలు

**పెనమలూరు:** స్థానిక పెద్ద గుడి సెంటర్ వద్ద శని వారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి గాయపడ్డాడు. పల్లిపేటకు చెందిన వడుగు నాగరాజు తన పిల్లలను పాఠశాల నుంచి సైకిల్‌పై తీసుకొస్తుండగా వెనుక నుంచి బస్సు ఢీకొంది. ఈ సంఘటనలో పిల్లలు క్షేమంగా బయటపడగా నాగరాజు గాయపడ్డాడు. పోలీసులు కేసు నమోదు చేశారు.

## ఎమ్మెల్యే డైరీ



ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ సోమవారం నగరంలో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ప్రజలకు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

## ఎమ్మెల్సీ డైరీ



ఎమ్మెల్సీ వెంకన్న సోమవారం నగరంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ప్రజలకు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

## క్లిక్.. పోస్ట్ Click.. Post

వన్‌టౌన్, కుమ్మరిపాలెం, విద్యాధరపురం, భవానీపురం, కబేళా, పాలప్రాజెక్టు, కొత్తపేట, చిట్టినగర్, పాతరాజరాజేశ్వరిపేట, కేదారేశ్వరపేట తదితర ప్రాంతాల్లో సమస్యలు మీ దృష్టికి వచ్చిన వెంటనే ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.
వాట్సాప్ నెంబర్ 9700255566 -చిట్టినగర్

# రోడ్డు మధ్యలో వాహనాలు నిలపొద్దు



రథం సెంటర్ వద్ద పోలీసుల మైక్ ప్రచారం



కెనాల్‌రోడ్డులో వరుసగా వాహనాల పార్కింగ్

వన్‌టౌన్ : 'వాహనచోదకులారా రోడ్డు మధ్యలో వాహనాలు నిలపొద్దు.. పార్కింగ్ స్థలాల్లో వాహనాలు ఆపండి.. ఇతరులకు ఇబ్బంది కలగించొద్దని' వన్‌ట్రాఫిక్ పోలీసులు ఆదివారం మైక్ ప్రచారం చేశారు. రథం సెంటర్ వద్ద ట్రాఫిక్ సమస్య నివారణకు వన్‌ట్రాఫిక్ పోలీసు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. పాదచారులు, వాహనచోదకులు ఇబ్బంది పడకుండా, ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా రథం సెంటర్ వద్ద మైక్ ప్రచారం చేయటం, కెనాల్ రోడ్డులో వాహనాలను క్రమ పద్ధతిలో పార్కింగ్ చేయిస్తున్నారు. ఆటోడ్రైవర్లు రోడ్డు మధ్యలో ఆపి ప్రయాణికులను ఎక్కించుకోకుండా చర్యలు తీసుకున్నారు. రథం సెంటర్ వద్ద వాహనాల రాకపోకల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ఇరువైపులా తరచూ ట్రాఫిక్ నిలిచిపోయేది.

- వన్‌ట్రాఫిక్ పోలీసుల మైక్ ప్రచారం
- వాహనచోదకులకు పలు సూచనలు

శుక్రవారం, ఆదివారం, పండుగల రోజుల్లో దుర్గగుడికి ఇతర ప్రాంతాల నుంచి భక్తులు వాహనాల్లో రావడంతో ట్రాఫిక్ సమస్య మరింత ఎక్కువగా ఉంటుంది. ఈ సమస్య పరిష్కారానికి వన్‌ట్రాఫిక్ ఏసీపీ మురళీకృష్ణ పర్యవేక్షణలో సీఐ కె.మహేంద్ర రథం సెంటర్ వద్ద మైక్ ప్రచారం చేస్తూ, పలు సూచనలు చేస్తున్నారు. దీంతో వాహనచోదకులు, ఆటో డ్రైవర్లు ఆ సెంటర్ వద్ద ఆపకుండా వెళ్లిపోతున్నారు. కెనాల్ రోడ్డులో ఇతర ప్రాంతాల నుంచి వచ్చే కార్లను క్రమవరుసలో పార్కింగ్ చేయాల్సిందిగా డ్రైవర్లు, కార్లు యజమానులకు పోలీసు సిబ్బంది సూచిస్తూ, ప్రత్యేక బారికేడ్లను ఏర్పాటు చేశారు.



ఆదివారం ఖాళీగా ఉన్న రథం సెంటర్ (ఇన్‌సెట్) క్రిందటి ఆదివారం ఇలా

## ముగిసిన శివ కల్యాణ మహోత్సవం



మహాలక్ష్మి ఆలయంలో శివ కల్యాణం

చిట్టినగర్ : చిట్టినగర్ మహాలక్ష్మి దేవస్థానంలో ఆలయ అర్చకుడు సుదురుమాటి కృష్ణప్రసాద్ శర్మ, రెంటచింతల సుబ్రహ్మణ్యశర్మ ఆధ్వర్యాన మూడు రోజులుగా జరుగుతున్న మహాలక్ష్మి యాగ సహిత శివకళ్యాణ మహోత్సవం ఆదివారం పూర్ణాహుతితో ముగిసింది. ఉదయం అమ్మవారి ఉత్సమూర్తిని, గంగ, పార్వతీ సమేత మల్లేశ్వరస్వామి ఉత్సవమూర్తులను ఆలయ అర్చకులు ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు, హోమాలు నిర్వహించారు. ఉదయం 6 గంటలకు నిత్యపూజ, మండప పూజలు చేశారు. అనంతరం 9 గంటలకు భక్తుల హర నామస్మరణ మధ్య శివ కల్యాణం కనుల పండువగా జరిగింది. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం అమ్మవారి ఊరేగింపు వైభవంగా జరిగింది. ఉభయదాతలతోపాటు భక్తులు పెద్ద సంఖ్యలో పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పోతిన బేసికంఠేశ్వరుడు, కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు(పీసీ), గూడేల శ్రీను, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## మ్యాన్‌హోల్ మూత సరిచేయరూ..



కబేళా : హెచ్‌బీ కాలనీ పార్కు ఎదుట మ్యాన్‌హోల్ మూత ఎగుడుదిగుడుగా ఉంది. కొంతకాలం క్రితం మ్యాన్‌హోల్ మూత పాడైంది. దీని మార్చాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు. ఎట్టకేలకు మార్చారు. అయితే దీన్ని సరిగా అమర్చకపోవడంతో ఎగుడుదిగుడుగా కనిపిస్తోంది. పాదచారులు, వాహనచోదకులు ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా ఇబ్బందే. అధికారులు స్పందించి దీన్ని సరిచేయించాల్సి ఉంది.

## ఎర్రమట్టి రోడ్డుపై జాగ్రత్త



కబేళా : హెచ్‌బీకాలనీ హెచ్‌ఆర్‌సీ అపార్టుమెంట్ పక్కన ఉన్న ఎర్రమట్టి రోడ్డు అధ్వానంగా మారింది. ఎర్రమట్టి కావడంతో వానొస్తే జర్రున జారడమే. బురదగా ఉండటమే కాకుండా గోతులు పడటంతో వాటిలో నీళ్లు నిలుస్తున్నాయి. అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది.

## కాంబ్వే రోడ్డులో మద్యం దుకాణాన్ని తొలగించండి

- నమోదు చేసిన కేసులు ఎత్తివేయాలి
- మద్యం వ్యతిరేక పోరాట ఐక్య వేదిక

విద్యాధరపురం : నివాసాలు, స్కూళ్ల ఏర్పాటు చేసిన కాంబ్వే రోడ్డులోని స్వాతి వైన్స్‌ను తొలగించి, అక్రమంగా నమోదు చేసిన కేసులను ఎత్తివేయాలని మద్యం వ్యతిరేక పోరాట ఐక్య వేదిక నేతలు డిమాండ్ చేశారు. భవానీపురం కాంబ్వే రోడ్డులో మద్యం దుకాణాన్ని తొలగించాలని డిమాండ్ చేస్తూ మద్యం వ్యతిరేక పోరాట ఐక్య వేదిక ఆధ్వర్యాన ఆదివారం మద్యం దుకాణం వద్ద ధర్నా చేశారు. పలువురు మహిళా నేతలు మాట్లాడుతూ స్వాతి మద్యం దుకాణం తొలగించే వరకు ఆందోళన చేస్తామని, తమపై పలువురు చేస్తున్న ఆరోపణలను మానుకోవాలన్నారు. ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయటానికి పలు ప్రాంతాల్లో సంతకాల సేకరణ చేస్తున్నట్లు తెలిపారు. సంబంధిత శాఖ అధికారులు, పలువురు అధికార పార్టీ నేతలు కుమ్మక్కై మద్యం దుకాణాన్ని ఏర్పాటు చేశారని ఆరోపించారు. కార్యక్రమంలో ఐక్యవేదిక నేతలు జి.పారపల్లి, విక్రం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




కాంబ్వే రోడ్డులో మహిళల ధర్నా

## కాల్వల్లో పూడికతీత పనులు



చిట్టినగర్ : కేటీరోడ్డు ప్రధాన సైడ్ డ్రెయిన్‌లో పూడికతీత పనులకు నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగం ఆదివారం శ్రీకారం చుట్టింది. టేనర్‌పేట, చిట్టినగర్, కేటీరోడ్డు తదితర ప్రాంతాల నుంచి సైడ్ డ్రెయిన్ల ద్వారా వచ్చే మురుగునీరు ఈ కాల్వలోకే చేరుతుంది. కొన్నినెలలుగా ఇక్కడ పూడికతీత పనుల చేయకపోవడంతో చెత్త, వ్యర్థాలతో డ్రెయిన్ పూడుకుపోయింది. చిన్నపాటి వర్షం కురిసినా పారుదల లేక సైడ్‌డ్రెయిన్లు స్తంభించి రోడ్లపైకి మురుగు చేరుతోంది. సమస్యను పలువురు స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లగా ఆమె సమస్య తీవ్రతను కమిషనర్‌కు వివరించారు. దీనిపై స్పందించిన ఆయన పూడికతీత పనులు చేయాలని ఆదేశించారు. దీంతో ఇంజనీరింగ్ అధికారులు పూడికతీత పనులు నిర్వహిస్తున్నారు.

## ఐక్యతతో ఏదైనా సాధించవచ్చు

కబేళా : ఐక్యతతో ఏదైనా సాధించవచ్చని సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాసరావు తెలిపారు. హెచ్‌బీకాలనీ హెచ్‌ఆర్‌సీ కార్యాలయంలో కాపు, బలిజ, తెలగ, ఒంటరి సంక్షేమం సంఘం ఆధ్వర్యాన ఆదివారం సిటీ కాంగ్రెస్ కాంగ్రెసు అధ్యక్షుడిగా ఎన్నికైన ఆకుల శ్రీనివాస్‌కుమార్‌ను సత్కరించారు. ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కాపు విద్యార్థులకు సాయపడాలన్నారు. విశ్రాంత డీఎస్పీ సత్యనారాయణ మాట్లాడుతూ కాపుల సంక్షేమానికి ముందుంటానని తెలిపారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు పిట్టల సాంబశివరావు, మైలవరపు దుర్గారావు, పత్తి నాగేశ్వరావు, ఏలూరు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటు

**విద్యాధరపురం :** భవానీపురం స్వాతి సెంటర్‌లో లిమ్రా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్ ఖాజా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 6 హెచ్‌డీసీసీ కెమెరాలను ఆదివారం వెస్ట్ ఏసీపీ జి. రామకృష్ణ ప్రారంభించారు. ఏసీపీ మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటుతో నేర పరిశోధన సులభమవుతుందన్నారు. భవానీపురం సీఐ శ్రీనివాసరావు, ఎస్సైలు పాల్గొన్నారు.

## 'ఎంబీపీ'లో సమస్యలు పరిష్కరించండి

**అజిత్‌సింగ్‌నగర్ :** మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డీవైఎఫ్‌ఐ సెంట్రల్ కమిటీ ఆదివారం మైదానంలో క్రీడాకారులతో కలసి ధర్నా నిర్వహించింది. సంఘ నేత వెంకటరెడ్డి మాట్లాడుతూ స్టేడియంలో వర్షం నీరు బయటకు పోయే దారి లేక నిలిచిందన్నారు. క్రీడాకారుల ప్రాక్టీస్‌కు అవరోధంగా మారుతోందని తెలిపారు. వాకింగ్ ట్రాక్‌ను అభివృద్ధి చేసి మంచినీటి వసతి కల్పించాలని డిమాండ్ చేశారు.

# వీరాంజనేయా.. ఇక్కట్లు తీర్చవయ్యా..!


వీరాంజనేయ మార్కెట్‌లో షాపులు


పెచ్చులూడిన శ్లాబ్


ఇనుపచువ్వలు బయటకు కనిపిస్తూ

**చిట్టినగర్ :** అద్దె తప్ప నగరపాలక సంస్థ అధికారులకు ఆ షాపుల బాగోగులు పట్టవు.. వర్షం కురిస్తే తడిసి ముద్ద కావాల్సిందే..! శ్లాబ్ నుంచి వర్షం నీరు కారుతుంది..! శ్లాబ్‌ల పెచ్చులు ఊడటంతో ఎప్పుడు ఏం ప్రమాదం జరుగుతుందోనని నిరంతరం ఆందోళనే..! ఇది చిట్టినగర్ వీరాంజనేయ మార్కెట్‌లో షాపుల దుస్థితి..! సుమారు 30 ఏళ్ల క్రితం ఇక్కడ గుడిసెలు ఉండేవి. 20 ఏళ్ల క్రితం నగరపాలక సంస్థ 38 షాపులను నిర్మించింది. గుడిసెలు ఉన్న సమయంలో రూపాయి చెల్లించి వ్యాపారం చేసుకునే వారు. అవే షాపులుగా మారిన తర్వాత ప్రస్తుతం నెలకు సుమారు రూ. 1,300 నుంచి రూ. 1,800 వరకు చెల్లిస్తున్నారు. అద్దె భారంతోపాటు, వ్యాపారాలు లేక పలువురు చిరువ్యాపారులు ఇబ్బంది పడుతున్నారు. అయినా ఆ షాపులపై మమకారం పోక కొందరు చిరువ్యాపారులు అద్దెలు కడుతూనే కాలం వెళ్లబుచ్చుతున్నారు. అయినా వీఎంసీ మాత్రం ఆ షాపుల నిర్వహణపై ఆసక్తి చూపడం లేదు. పెచ్చులూడిన శ్లాబులు, బీటలు వారిన గోడలు వ్యాపారులను ఆందోళన కలిగిస్తున్నాయి. ఇప్పటికైనా వీఎంసీ అధికారులు షాపులపై దృష్టి పెట్టాలని వ్యాపారులు కోరుతున్నారు.

## బాబోయ్ కబేళా సెంటర్ రోడ్డు


కబేళా సెంటర్‌లో రోడ్డు అధ్వానం

**కబేళా :** ఊర్మిళానగర్ నుంచి కబేళా సెంటర్ వరకు రోడ్డు గోతులు, పడి రాళ్లు తేలి, దుమ్ము తేలుతూ అధ్వానంగా కనిపిస్తోంది. ఆరు నెలల క్రితం ఈ రోడ్డు గోతులు పడి దారుణంగా కనిపిస్తోంది. వీటిలో కంకర, రబ్బీస్ వేసి వదిలేశారు. తర్వాత వాహనాల తాకిడికి మళ్లీ పరిస్థితి యథాస్థితికి వచ్చింది. ఈ రోడ్డుపై ప్రయాణించాలంటేనే వాహనచోదకులు భయపడుతున్నారు. వాహనాలు పాడవుతాయని భయపడుతున్నారు. అధికారులు స్పందించి రోడ్డును బాగు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.


రాళ్లు తేలిన రోడ్డు

## చెస్ ఆడితే జ్ఞాపకశక్తి పెరుగుతుంది

**సత్యనారాయణపురం :** చెస్ ఆడటం వల్ల జ్ఞాపక శక్తి పెరుగుతుందని స్టేట్ ట్యాక్స్ డిప్యూటీ కమిషనర్ సీహెచ్ రవికాంత్ అన్నారు. బెజవాడ చెస్ అకాడమీ ఆధ్వర్యాన సత్యనారాయణపురం అమలి ఇంగ్లీషు మీడియం పాఠశాలలో జిల్లా స్థాయి అన్‌రేటెడ్ సబ్ జూనియర్స్ చెస్ టోర్నమెంట్‌ను ఆదివారం రవికాంత్, జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి వి.శ్రీనివాసులు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలకు కొంత సమయం కేటాయించాలన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ వివిధ కేటగిరిల్లో జరిగిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో బెజవాడ చెస్ అకాడమీ ప్రధాన కార్యదర్శి బచ్చుమురళి, ఆకుల కిరణ్‌కుమార్, రైల్వే ఆస్పత్రి సూపరింటెండెంట్ డి.శశిధర్ పాల్గొన్నారు.


టోర్నమెంట్ ప్రారంభిస్తున్న రవికాంత్, శ్రీనివాసులు

## 24న మట్టి ప్రతిమల పంపిణీ

**అజిత్‌సింగ్‌నగర్ :** లూనా సెంటర్‌లోని వినాయకుడి గుడి వద్ద ఈ నెల 24న మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేయనున్నట్లు ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి బొమ్మిశెట్టి రమేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 25వ తేదీ నుంచి తొమ్మిది రోజులు వినాయక చవితి ఉత్సవాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. సెప్టెంబర్ 3న నిమజ్జన ఊరేగింపు జరుగుతుందని, మరుసటి రోజు మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నదానం చేస్తారని తెలిపారు.

## ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి


ఆంధ్రరత్న భవన్‌లో రాజీవ్‌గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు

**విజయవాడ సెంట్రల్ :** దేశంలో సాంకేతిక విప్లవానికి పునాదివేసిన ఘనత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీకే దక్కుతుందని పీసీసీ ప్రధాన కార్యదర్శులు నరహరశెట్టి నరసింహారావు, మీసాల రాజేశ్వరరావు అన్నారు. ఆంధ్రరత్నభవన్‌లో ఆదివారం రాజీవ్‌గాంధీ జయంతి నిర్వహించారు. తొలుత రాజీవ్ చిత్రపటానికి నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్వమత ప్రార్థనలు చేశారు. వారు మాట్లాడుతూ దేశాభివృద్ధికి రాజీవ్ కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో పీసీసీ అధికార ప్రతినిధులు వి.గుర్నాథం, పి.శేషు, ప్రధాన కార్యదర్శి రాజీవ్ రతన్, కార్యదర్శులు కొరగంజి భాను, దుర్వేసుల హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

# కల నిజమాయేగా ...


ఆటోనగర్ హౌసింగ్ ప్రాజెక్టు

● తుది దశలో ఆటోనగర్ హౌసింగ్ ప్రాజెక్ట్

**ఆటోనగర్ :** పుష్కర కాలంగా ఎదురు చూస్తున్న కార్మికుల సొంతింటి కల రెండు నెలల్లో నిజం కాబోతుంది అనేక వివాదాలు, ఆధిపత్య పోరు ప్రభుత్వానికి ఆకాశరామన్న ఉత్తరాలు, ఐదేళ్ల కోర్టులో కేసు ఇలా ఎన్నో అవాంతరాలను దాటుకుని ఆటోనగర్ హౌసింగ్ ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేసుకుంది. ప్రారంభోత్సవానికి సిద్ధమవుతోంది. ది జవహర్ ఆటోనగర్ మ్యూచ్‌వల్ ఎయిడెడ్ కన్స్యూమర్ కో ఆపరేటివ్ స్టోర్స్ ఆధ్వర్యంలో నిర్మితమవుతున్న హౌసింగ్ ప్రాజెక్టు నిర్మాణం పూర్తైంది. ప్లాస్టింగ్, ఫ్లోరింగు ద్వారాల ఏర్పాటు, మరుగుదొడ్ల ఏర్పాటుచేశారు. శానిటరీ విద్యుద్దీకరణ కప్‌బోర్డులు లిఫ్ట్‌లు, పెయింటింగ్ జనరేటర్, వాటర్ సప్లై పనులు ప్రారంభించారు. అండర్ గ్రౌండ్ డ్రైయినేజీ పనులు కొనసాగుతున్నాయి. ఇళ్ల నిర్మాణం చుట్టూ సీసీ రోడ ఏర్పాటును వచ్చే నెల మొదటి వారంలో ప్రారంభించనున్నారు. నవంబర్ మొదటి వారంలో 485 మంది లబ్ధిదారులకు గృహాలను అందించేందుకు కేఎంవీ ప్రాజెక్టు కాంట్రాక్టు సంస్థ కృషి చేస్తోంది.

### మౌలిక వసతులు కల్పిస్తున్నాం



ఆటోనగర్ స్టోర్సు ఆధ్వర్యంలో నిర్మితమవుతున్న హౌసింగ్ ప్రాజెక్టులో 40 కు పైగా వసతులు కల్పిస్తున్నాం. అధునాతన సదుపాయాలనీన ప్రాజెక్టు ఆవరణలోనే లభ్యమవుతాయి.

యార్లగడ్డ సుబ్బారావు, హౌసింగ్ ప్రాజెక్టు చైర్మన్

### తక్కువ ధరకే గృహాలు ఇస్తున్నాం



లబ్ధిదారులకు 24 లక్షలకే డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్ ఇస్తున్నాం. రాష్ట్రంలోనే ప్రప్రథమంగా నిర్మితమైన బహుళ అంతస్తుల గృహ సముదాయంగా ఆటోనగర్ హౌసింగ్ ప్రాజెక్టు గుర్తింపు లభించింది.

జె.ఎ. నరసయ్య, కార్యదర్శి

### అత్యుత్తమ నాణ్యతతో నిర్మాణాలు



అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలతో నిర్మించాం. కేఎంవీ ప్రాజెక్టుకు నిర్మాణ రంగంలో వంద సంవత్సరాల చరిత్ర వుంది. గడువుకు ముందే లబ్ధిదారులకు గృహ లందించేందుకు కృషి చేస్తున్నాం.

రామ్మోహన్‌రావు
కేఎంవీ ప్రాజెక్టు జీఎం

## 24న వెంకయ్యస్వామి ఆరాధనోత్సవం

**అజిత్‌సింగ్‌నగర్ :** పైపులరోడ్డు సెంటర్‌లో ఈ నెల 24న భగవాన్ గొలగమూడి వెంకయ్యస్వామి ఆరాధన మహోత్సవం నిర్వహించనున్నట్లు భక్తబృందం ప్రతినిధి అలంపూరు ప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం గోపూజతో మహోత్సవాలు ప్రారంభమవుతాయని, ధుని పూజ, దీపారాధన, హారతి, ఓం నారాయణ ఆదినారాయణ నామ సంకీర్తన, మధ్యాహ్నం అన్నదానం జరుగుతుందని పేర్కొన్నారు.



## ఎమ్మెల్యే డైరీ

ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు సోమవారం నగరంలో ఉండరు. నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థికి ప్రచారం నిమిత్తం అక్కడ ఉన్నారు.



## ఎమ్మెల్సీ డైరీ

ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న సోమవారం పలు కార్య క్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ఆయన కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

## క్లిక్.. పోస్ట్
Click.. Post

సింగ్‌నగర్, పాయకాపురం, సత్యనారాయణపురం, గాంధీనగర్, మధురానగర్, గవర్నర్‌పేట, సూర్యారావుపేట తదితర ప్రాంతాల్లో సమస్యలు మీ దృష్టికి వచ్చిన వెంటనే ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు.
మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.
వాట్సాప్ నెంబర్ 8885972333 -సత్యనారాయణపురం

# సా...గుతున్న కాల్వ పనులు

- కిలోమీటర్ మేర స్ట్రాం వాటర్ డ్రెయిన్ నిర్మాణం
- ఐదు నెలలు గడిచినా పూర్తి కానివైనం
- ఇళ్ల ముందు మురుగు
- దోమల బాధ

**అజిత్‌సింగ్‌నగర్ :** కృష్ణా హోటల్ సెంటర్ రోడ్డులో స్ట్రాం వాటర్ డ్రెయిన్ (వరదనీటి మళ్లింపు కాల్వలు) నిర్మాణ పనులు సా.. గుతున్నాయి. కృష్ణా హోటల్ సెంటర్ నుంచి నూజివీడు రహదారి వరకు ఉన్న ప్రధాన డ్రెయిన్‌కు అనుసంధానంగా రోడ్డుకిరువైపులా స్ట్రాం వాటర్ డ్రెయిన్ నిర్మాణ పనులను ఐదు నెలల క్రితం డిప్యూటీ మేయర్ గోగుల వెంకటరమణారావు, స్థానిక కార్పొరేటర్ పిరియా జగదాంబ భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. నెలలు గడుస్తున్నా రోడ్డుకిరువైపులా కిలోమీటరు మేర డ్రెయిన్ ఆధునీకరణ పనులు పూర్తికాలేదు. ఇళ్ల ముంగిట నిలిచిన మురుగు దోమల ఉత్పత్తి కేంద్రంగా మారిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నెలల తరబడి ఇళ్ల ముందు మురుగునీరు తిష్ట వేయడంతో దుర్వాసన వస్తోంది. మురుగుకు వర్షం నీరు తోడై ప్రధాన రోడ్డు, ఇళ్ల పరిసరాలు బురదమయమయ్యాయి. అసలే వైరల్ జ్వరాల సీజన్ కావడంతో ఇక్కడి పరిసరాలు స్థానికులను మరింత కలవరపెడుతున్నాయి. చీకటిపడితే చాలు దోమల బాధ భరించలేకపోతున్నామని ఎన్ని రక్షణ చర్యలు తీసుకుంటున్నా కంటిపై కునుకు ఉండటం లేదని ఈ ప్రాంత వాసులు ఆవేదన చెందుతున్నారు. కార్పొరేషన్ అధికారులు స్పందించి డ్రెయిన్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతున్నారు.



అధ్వానంగా కృష్ణా హోటల్ సెంటర్ పరిసరాలు



ముందుకు కదలని మురుగు

### కమిషనర్ దృష్టికి తీసుకెళ్తాం



కృష్ణా హోటల్ సెంటర్‌లో డ్రెయిన్ల నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని పలుమార్లు ఎల్ అండ్ టీ అధికారులు, కార్పొరేషన్ పబ్లిక్‌హెల్త్ అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. అయినా స్పందన లేదు. సమస్యను మునిసిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటాం. డ్రెయిన్ నిర్మాణం పూర్తి కాకపోవడంతో డివిజన్‌లో మురుగు సమస్య వెంటాడుతోంది.
-పి.జగదాంబ, కార్పొరేటర్, 55వ డివిజన్

### దోమకాటుతో దద్దుర్లు



ఇళ్ల ముందు నెలల తరబడి మురుగునీరు ఉండటంతో దోమలు విపరీతంగా పెరిగిపోయాయి. దోమకాటుతో కాళ్లపై దద్దుర్లు వచ్చాయి. పిల్లలు, పెద్దలు జ్వరాల బారిన పడుతున్నారు. ఐదు నెలలైనా పనులు పూర్తి చేయకపోవడం బాధాకరం.
-రవికుమార్

### ఇళ్లలో ఉండలేకపోతున్నాం



దుర్వాసన విపరీతంగా రావడంతో ఇళ్లలో ఉండలేని పరిస్థితి నెలకొంది. పగలు కూడా దోమలు విజృంభిస్తున్నాయి. మురుగునీరు ఇళ్ల ముంగిట ఉండటంతో ఆరుబయట నిలబడలేని పరిస్థితి ఉంది. సంబంధిత అధికారులు పనులు పూర్తి చేయాలి.
-రామలక్ష్మి

## 24న వెంకయ్యస్వామి ఆరాధనోత్సవం

**అజిత్‌సింగ్‌నగర్ :** పైపులరోడ్డు సెంటర్‌లో ఈ నెల 24న భగవాన్ గొలగమూడి వెంకయ్యస్వామి ఆరాధన మహోత్సవం నిర్వహించనున్నట్లు భక్తబృందం ప్రతినిధి అలంపూరు ప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం గోపూజతో మహోత్సవాలు ప్రారంభమవుతాయని, ధుని పూజ, దీపారాధన, హారతి, ఓం నారాయణ ఆదినారాయణ నామ సంకీర్తన, మధ్యాహ్నం అన్నదానం జరుగుతుందని పేర్కొన్నారు.

## ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి



ఆంధ్రరత్న భవన్‌లో రాజీవ్‌గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు

**విజయవాడ సెంట్రల్ :** దేశంలో సాంకేతిక విప్లవానికి పునాదివేసిన ఘనత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీకే దక్కుతుందని పీసీసీ ప్రధాన కార్యదర్శులు నరహరశెట్టి నరసింహారావు, మీసాల రాజేశ్వరరావు అన్నారు. ఆంధ్రరత్నభవన్‌లో ఆదివారం రాజీవ్‌గాంధీ జయంతి నిర్వహించారు. తొలుత రాజీవ్ చిత్రపటానికి నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్వమత ప్రార్థనలు చేశారు. వారు మాట్లాడుతూ దేశాభివృద్ధికి రాజీవ్ కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో పీసీసీ అధికార ప్రతినిధులు వి.గుర్నాథం, పి.శేషు, ప్రధాన కార్యదర్శి రాజీవ్ రతన్, కార్యదర్శులు కొరగంజి భాను, దుర్వేసుల హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## 24న మట్టి ప్రతిమల పంపిణీ

**అజిత్‌సింగ్‌నగర్ :** లూనా సెంటర్‌లోని వినాయకుడి గుడి వద్ద ఈ నెల 24న మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేయనున్నట్లు ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి బొమ్మిశెట్టి రమేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 25వ తేదీ నుంచి తొమ్మిది రోజులు వినాయక చవితి ఉత్సవాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. సెప్టెంబర్ 3న నిమజ్జన ఊరేగింపు జరుగుతుందని, మరుసటి రోజు మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నదానం చేస్తారని తెలిపారు.

## ముగిసిన శివ కల్యాణ మహోత్సవం

**చిట్టినగర్ :** చిట్టినగర్ మహాలక్ష్మి దేవస్థానంలో మూడు రోజులుగా జరుగుతున్న మహాలక్ష్మి యాగ సహిత శివకల్యాణ మహోత్సవం ఆదివారం పూర్ణాహుతితో ముగిసింది. ఉదయం అమ్మవారి ఉత్సవమూర్తిని, గంగా, పార్వతీ సమేత మల్లేశ్వరస్వామి ఉత్సవమూర్తులను ఆలయ అర్చకులు అలంకరించి విశేష పూజలు, హోమాలు నిర్వహించారు. ఉదయం 6గంటలకు నిత్యపూజ, మండప పూజలు చేశారు. 9గంటలకు భక్తుల శివనామస్మరణ మధ్య శివ కల్యాణం కనుల పండువగా జరిగింది. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం అమ్మవారి ఊరేగింపు వైభవంగా జరిగింది. ఉభయదాతలతోపాటు భక్తులు పెద్ద సంఖ్యలో పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పోతిన బేసికంఠేశ్వరుడు, కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు(పీసీ), గూడేల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రోజురోజుకూ రోడ్డుపైకి



ప్రకాష్‌నగర్ సెంటర్‌లో రోడ్డును ఆక్రమిస్తున్న మాంసం దుకాణదారులు

**పాయకాపురం :** నగర శివారుల్లో మాంసం అమ్మకాలకు పెట్టింది పేరు ప్రకాష్ నగర్ సెంటర్. దూర ప్రాంతాల నుంచి చికెన్, మటన్, చేపల అమ్మకాల కోసం మాంస ప్రియులు ఇక్కడకి వస్తుంటారు. ఈ నేపథ్యంలో ఇక్కడి వ్యాపారుల మధ్య పోటీ పెరిగింది. దీంతో వ్యాపారులు తమ తమ దుకాణాలను రోజు రోజుకూ ముందుకు జరిపేస్తున్నారు. దీంతో స్థానికంగా ప్రధాన రహదారైన నూజివీడు రోడ్డు కుచించుకుపోతోంది.

మాంసం వ్యాపారుల ఆక్రమణల కారణంగా నూజివీడు రహదారిపై ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయి. దుకాణాల వద్దకు వచ్చే కొనుగోలుదారులు తమ వాహనాలను నూజివీడు రోడ్డుపై నిలుపుతుండటంతో వాహనచోదకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

### ఆదివారం, పండుగలు వస్తే ఇబ్బందే

ఆదివారం, పండుగ దినాల్లో సమస్య మరీ ఎక్కువగా ఉంటోంది. నిత్యం వేలాదిగా భారీ వాహనాలు వెళ్లే ప్రధాన రహదారిని ఆక్రమిస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. వాహనచోదకుల సమస్యలను దృష్టిలో పెట్టుకుని ఆక్రమణదారులకు అడ్డుకట్ట వేయాలని పలువురు కోరుతున్నారు.

## ఎంబీపీ స్టేడియంలో సమస్యలు పరిష్కరించండి

**డీవైఎఫ్ఐ**

**అజిత్‌సింగ్‌నగర్ :** మాకినేని బసవపున్నయ్య నగరపాలకసంస్థ స్టేడియంలో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డీవైఎఫ్ఐ సెంట్రల్ కమిటీ ఆదివారం మైదానంలో క్రీడాకారులతో కలిసి ధర్నా నిర్వహించింది. సంఘ నేత వెంకటరెడ్డి మాట్లాడుతూ స్టేడియంలో వర్షం నీరు బయటకు పోయే దారి లేక నిలిచిందన్నారు. క్రీడాకారుల ప్రాక్టీస్‌కు అవరోధంగా మారుతోందని తెలిపారు. వాకింగ్ ట్రాక్‌ను అభివృద్ధి చేసి మంచినీటి వసతి కల్పించాలని డిమాండ్ చేశారు.

# పేరుకే ప్రశాంతం...!

● ప్రశాంతినగర్‌లో సమస్యల కొలువు
● నాలుగు రోడ్లకే అభివృద్ధి

**పాయకాపురం :** పేరుకు ప్రశాంతినగర్. గతంలో ఇక్కడ బాగా అభివృద్ధి జరిగినా.. ప్రస్తుతం సమస్యలు తిష్ట వేశాయి. ఒకప్పుడు రోడ్లు, డ్రెయిన్లు, విద్యుత్, మంచినీటి సరఫరా ఒకటేంటి సకల సౌకర్యా లకు పెట్టింది పేరు ప్రశాంతినగర్. పరిసరాల్లోని మధ్య తరగతి, సంపన్న కుటుంబాలు ఈ ప్రాంతంలో ఉండటానికి ఎక్కువగా మొగ్గుచూపేవారంటే ఈ ప్రాంతానికి ఉన్న క్రేజ్ అర్థమవుతుంది. ఇది ఒకప్పటి మాట... ప్రస్తుతం సమస్యల కొలువుగా మారింది.



ప్రశాంతినగర్‌లో అధ్వానంగా రోడ్డు

### నాలుగురోడ్లకే అభివృద్ధి పరిమితం

గతంలో జరిగిన అభివృద్ధే కానీ కొత్తగా చేసిన పనులు చెప్పుకోతగిన స్థాయిలో లేవు. ఆరేళ్ళ క్రితం ఎలా ఉందో ప్రస్తుతం దాదాపు అలాగే ఉందని చెప్పుకోవచ్చు. ఒకప్పటితో పోలిస్తే ఇప్పుడు స్థానికంగా జనావాసాలు రెట్టింపయ్యాయి. ఆ స్థాయిలో వసతులను అధికారులు కల్పించ లేదు. అప్పట్లో నాలుగైదు రోడ్లు ఉండేవి సౌకర్యాలు పుష్కలంగా ఉండేవి. అయితే ఈ మధ్య కాలంలో శాంతినగర్, దేవినేని గాంధీపురం ప్రాంతాల వైపు ప్రశాంతినగర్ విస్తరించింది.

### రోడ్లు అధ్వానం

స్థానికంగా రోడ్లు అధ్వానంగా కనిపిస్తున్నాయి. నాలుగైదు రహదారులు మినహా మిగిలినవి మట్టిరోడ్లుగానే ఉన్నాయి.

ఏళ్ల గడుస్తున్నా వీటి అభివృద్ధి జరగలేదు. వర్షాలు కురిస్తే అడుగు తీసి అడుగువేయలేని పరిస్థితి కనిపిస్తోంది.

### కాల్వల ఊసే లేదు

యూజీడీ ఏర్పాటు పేరుతో సైడ్ డ్రెయిన్లపై అధికారులు దృష్టి పెట్టడం లేదు. దీంతో ఇళ్లలో వాడుకనీరు రోడ్లపైకైనా లేకపోతే పక్క స్థలాల్లోకైనా చేరుతుంది. వందలాది కుటుంబాలు నివసిస్తున్న ఈ ప్రాంతంలో సైడ్ కాల్వల నిర్మాణం చేపట్టక పోవడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



డ్రెయిన్లు లేక ఇబ్బందికరం

### దోమల దరువు

స్థానికంగా సైడ్ డ్రెయిన్లు లేకపోవడం, ఎక్కడికక్కడ మురుగు నిలిచి పోవడంతో దోమల సమస్య అధికమైంది. పగలు, రాత్రి తేడాలేకుండా దోమలు కుడుతుండటంతో ప్రశాంతినగర్ వాసులకు ప్రశాంతత కరువైంది.

### ఇబ్బంది పడుతున్నాం



చాలా కాలంగా ఇబ్బంది పడుతున్నాం. అధికారులు ఎవరూ ఇక్కడ అభివృద్ధిపై దృష్టి పెట్టడంలేదు. రోడ్లు, డ్రెయిన్లు లేకపోతే ఎలా. వాడుకనీరు ఇళ్ల ముందే నిలుస్తోంది.

-మురళి

### దోమల నివారణ చర్యలు లేవు



దోమల నివారణకు అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. సాయంత్రమైతే దోమలకు భయపడి తలుపులు మూసుకోవాల్సి వస్తోంది. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.

-రామచంద్రరావు

### అధికారులు పట్టించుకోవాలి



ఇక్కడ చాలా సమస్యలు మమ్మల్ని పట్టి పీడిస్తున్నాయి. అయినా అధికారులు ఎవరూ పట్టించుకోవడంలేదు. చెత్త బాస్కెట్ కలెక్షన్ కూడా సక్రమంగా అమలు కావడంలేదు.

-ప్రభాకరరావు

## నిలిచిన మురుగు



రాజన్ కిళ్లీ షాపు వద్ద డ్రెయిన్

**దుర్వాసన**

**సత్యనారాయణపురం :** ఎన్నార్పీ రోడ్డుకు ఇరువైపులా ఉన్న సైడ్‌డ్రెయిన్‌లో మురుగునీరు నిలిచి దుర్గంధం వెదజల్లుతోంది. కాల్వలో నీరు పారకుండా రోజుల తరబడి ఉండటంతో దోమలకు ఆవాసంగా మారుతోంది. షాపుల యజమానులు ముక్కు మూసుకోవాల్సిన పరిస్థితి. సత్యనారాయణపురం గిరి వీధి నుంచి శివాజీకేఫ్ సెంటర్ వరకూ రోడ్డుకు ఇరువైపులా వర్షం నీరు పోయేందుకు ఏడేళ్ల క్రితం సైడ్‌డ్రెయిన్లు నిర్మించారు. వ్యాపారులు, ఇళ్ల యజమానులు వాడుక నీటిని సైడ్‌కాల్వల్లో వదులుతున్నారు. కాల్వలో పూడిక తీసినా శివాజీ కేఫ్ సెంటర్ వద్ద కల్వర్ట్ ఎత్తుగా ఉండటంతో అక్కడ నుంచి నీరు వెళ్లడం లేదు. దీంతో మురుగు నిలిపోతోంది. సంబంధిత అధికారులు వర్షం నీరు వెళ్లడానికి నిర్మించిన కాల్వల్లోకి వాడుక నీటిని వదులుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. శివాజీకేఫ్ సెంటర్ లో కల్వర్ట్ నుంచి నీరు వెళ్లేలా ఏర్పాట్లు చేయాలని కోరుతున్నారు.



ఎన్నార్పీ రోడ్డులో..

## చెస్ ఆడితే జ్ఞాపకశక్తి పెరుగుతుంది



టోర్నమెంట్ ప్రారంభిస్తున్న రవికాంత్, శ్రీనివాసులు

**సత్యనారాయణపురం :** చెస్ ఆడటం వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుందని స్టేట్ ట్యాక్స్ డిప్యూటీ కమిషనర్ సీహెచ్ రవికాంత్ అన్నారు. బెజవాడ చెస్ అకాడమీ ఆధ్వర్యాన సత్యనారాయణపురం అమలి ఇంగ్లీషు మీడియం పాఠశాలలో జిల్లా స్థాయి అన్‌రేటెడ్ సబ్ జూనియర్స్ చెస్ టోర్నమెంట్‌ను ఆదివారం రవికాంత్, జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి వి.శ్రీనివాసులు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలకు కొంత సమయం కేటాయించాలన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ వివిధ కేటగిరీల్లో జరిగిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో బెజవాడ చెస్ అకాడమీ ప్రధాన కార్యదర్శి బచ్చుమురళి, ఆకుల కిరణ్‌కుమార్, రైల్వే ఆస్పత్రి సూపరింటెండెంట్ డి.శశిధర్, తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యతతో ఏదైనా సాధించవచ్చు

**కవేళా :** ఐక్యతతో ఏదైనా సాధించవచ్చని సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాసరావు తెలిపారు. హెచ్‌బీకాలనీ హెచ్‌ఆర్‌సీ కార్యాలయంలో కాపు, బలిజ, తెలగ, ఒంటరి సంక్షేమ సంఘం ఆధ్వర్యాన ఆదివారం సిటీ కాంగ్రెస్ కాంగ్రెసు అధ్యక్షుడిగా ఎన్నికైన ఆకుల శ్రీనివాస్‌కుమార్‌ను సత్కరించారు. కార్యక్రమంలో విశ్రాంత డీఎస్పీ సత్యనారాయణ, సంఘం అధ్యక్షుడు పిట్టల సాంబశివరావు, ఎం.దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# కల నిజమాయేగా ...



ఆటోనగర్ హౌసింగ్ ప్రాజెక్టు

● తుది దశలో ఆటోనగర్ హౌసింగ్ ప్రాజెక్ట్

**ఆటోనగర్ :** పుష్కర కాలంగా ఎదురు చూస్తున్న కార్మికుల సొంతింటి కల రెండు నెలల్లో నిజం కాబోతుంది అనేక వివాదాలు, ఆధిపత్య పోరు ప్రభుత్వానికి ఆకాశరామన్న ఉత్తరాలు, ఐదేళ్ల కోర్టులో కేసు ఇలా ఎన్నో అవాంతరాలను దాటుకుని ఆటోనగర్ హౌసింగ్ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసుకుంది. ప్రారంభోత్సవానికి సిద్ధమవుతోంది. ది జవహర్ ఆటోనగర్ మ్యూచ్‌వల్ ఎయిడెడ్ కన్స్యూమర్ కో ఆపరేటివ్ స్టోర్సు ఆధ్వర్యంలో నిర్మితమవుతున్న హౌసింగ్ ప్రాజెక్టు నిర్మాణం పూర్తైంది. ప్లాస్టింగ్, ఫ్లోరింగు ద్వారాల ఏర్పాటు, మరుగుదొడ్ల ఏర్పాటుచేశారు. శానిటరీ విద్యుద్దీకరణ కప్‌బోర్డులు లిఫ్టులు, పెయింటింగ్ జనరేటర్, వాటర్ సప్లై పనులు ప్రారంభించారు. అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులు కొనసాగుతున్నాయి. ఇళ్ల నిర్మాణం చుట్టూ సీసీ రోడ ఏర్పాటును వచ్చే నెల మొదటి వారంలో ప్రారంభించనున్నారు. నవంబర్ మొదటి వారంలో 485 మంది లబ్ధిదారులకు గృహాలను అందించేందుకు కేఎంవీ ప్రాజెక్టు కాంట్రాక్టు సంస్థ కృషి చేస్తోంది.

### మౌలిక వసతులు కల్పిస్తున్నాం



ఆటోనగర్ స్టోర్సు ఆధ్వర్యంలో నిర్మితమవుతున్న హౌసింగ్ ప్రాజెక్టులో 40 కు పైగా వసతులు కల్పిస్తున్నాం. అధునాతన సదుపాయాలన్నీ ప్రాజెక్టు ఆవరణలోనే లభ్యమవుతాయి.

యార్లగడ్డ సుబ్బారావు, హౌసింగ్ ప్రాజెక్టు చైర్మన్

### తక్కువ ధరకే గృహాలు ఇస్తున్నాం



లబ్ధిదారులకు 24 లక్షలకే డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్ ఇస్తున్నాం. రాష్ట్రంలోనే ప్రప్రథమంగా నిర్మితమైన బహుళ అంతస్తుల గృహ సముదాయంగా ఆటోనగర్ హౌసింగ్ ప్రాజెక్టు గుర్తింపు లభించింది.

జె.వి. నరసయ్య, కార్యదర్శి

### అత్యుత్తమ నాణ్యతతో నిర్మాణాలు



అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలతో నిర్మించాం. కేఎంవీ ప్రాజెక్టుకు నిర్మాణ రంగంలో వంద సంవత్సరాల చరిత్ర ఉంది. గడువుకు ముందే లబ్ధిదారులకు గృహాలందించేందుకు కృషి చేస్తున్నాం.

రామ్మోహన్‌రావు
కేఎంవీ ప్రాజెక్టు జీఎం



## ఎమ్మెల్యే డైరీ

గద్దె రామ్మోహన్ సోమవారం ఉదయం గుంటూరు రాష్ట్ర పార్టీ కార్యాలయంలో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారు. కార్యాలయంలో ఉండరు.



## ఎమ్మెల్సీ డైరీ

ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న సోమవారం నగరంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉంటారు

## క్లిక్.. పోస్ట్ Click... Post

అయ్యప్పనగర్, పటమట, ఆటోనగర్, పటమటలంక, బెంజ్‌సర్కిల్, భారతీనగర్ మొగల్రాజపురం, గుణదల, కృష్ణలంక, రాణిగారితోట, లబ్బీపేట తదితర ప్రాంతాల్లో సమస్యలు మీ దృష్టికి వచ్చిన వెంటనే ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. క్లుప్తంగా సమస్య రాసి, మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.
వాట్సాప్ నెంబర్ 9985411602

# కల నిజమాయేగా ...

- తుది దశలో ఆటోనగర్ హౌసింగ్ ప్రాజెక్ట్
- నవంబరులో సీఎంతో ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు
- నిజమవుతున్న 485 మంది సొంతింటి కల

**ఆటోనగర్ :** పుష్కర కాలంగా ఎదురు చూస్తున్న కార్మికుల సొంతింటి కల రెండు నెలల్లో నిజం కాబోతుంది అనేక వివాదాలు, ఆధిపత్య పోరు ప్రభుత్వానికి ఆకాశరామన్న ఉత్తరాలు, ఐదేళ్లు కోర్టులో కేసు ఇలా ఎన్నో అవాంతరాలను దాటుకుని ఆటోనగర్ హౌసింగ్ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి





హౌసింగ్ ప్రాజెక్ట్ భవనాలు

చేసుకుంది. ప్రారంభోత్సవానికి సిద్ధమవుతోంది. ది జవహర్ ఆటోనగర్ మ్యూచ్‌వల్ ఎయిడెడ్ కన్స్యూమర్ కో ఆపరేటివ్ స్టోర్సు ఆధ్వర్యంలో నిర్మితమవుతున్న హౌసింగ్ ప్రాజెక్టు నిర్మాణం పూరైంది. ప్లాస్టింగ్, ఫ్లోరింగు ద్వారాల ఏర్పాటు, మరుగుదొడ్ల ఏర్పాటుచేశారు. శానిటరీ విద్యుద్దీకరణ కప్‌బోర్డులు లిఫ్టులు, పెయింటింగ్ జనరేటర్, వాటర్ సప్లై పనులు ప్రారంభించారు.

అండర్ గ్రౌండ్ డ్రైయినేజీ పనులు కొనసాగుతున్నాయి. ఇళ్ల నిర్మాణం చుట్టూ సీసీ రోడ ఏర్పాటును వచ్చే నెల మొదటి వారంలో ప్రారంభించనున్నారు. నవంబర్ మొదటి వారంలో 485 మంది లబ్ధిదారులకు గృహాలను అందించేందుకు కేఎంవీ .ప్రాజెక్టు కాంట్రాక్టు సంస్థ కృషి చేస్తోంది.

### మౌలిక వసతులు కల్పిస్తున్నాం



ఆటోనగర్ స్టోర్సు ఆధ్వర్యంలో నిర్మితమవుతున్న హౌసింగ్ ప్రాజెక్టులో 40 కు పైగా వసతులు కల్పిస్తున్నాం. అధునాతన సదుపాయాలన్నీ ప్రాజెక్టు ఆవరణలోనే లభ్యమవుతాయి.

యార్లగడ్డ సుబ్బారావు (హౌసింగ్ ప్రాజెక్టు ఛైర్మన్)

### తక్కువ ధరకే గృహాలు ఇస్తున్నాం



లబ్ధిదారులకు రూ. 24 లక్షలకే డబుల్ బెడ్‌రూమ్ ప్లాట్ ఇస్తున్నాం. రాష్ట్రంలోనే ప్రప్రథమంగా నిర్మితమైన బహుళ అంతస్తుల గృహ సముదాయంగా ఆటోనగర్ హౌసింగ్ ప్రాజెక్టుకు గుర్తింపు లభించింది.

జె.ఎ. నరసయ్య (కార్యదర్శి)

### అత్యుత్తమ నాణ్యతతో నిర్మాణాలు



అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలతో నిర్మించాం. కేఎంవీ ప్రాజెక్టుకు నిర్మాణరంగంలో వంద సంవత్సరాల చరిత్ర వుంది. గడువుకుముందే లబ్ధిదారులకు గృహాలందించేందుకు కృషి చేస్తున్నాం.

రామ్మోహన్‌రావు
(కేఎంవీ ప్రాజెక్టు జీఎం)

## పదో డివిజన్‌లో జన్మభూమి



పండరీపురం వద్ద డ్రెయిన్‌లో పూడిక తీస్తున్న టీడీపీ నేతలు

**పటమట :** పదో డివిజన్‌లోని పండరీపురంలో టీడీపీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పెద్దలు, కార్పొరేషన్ సిబ్బందితో కలసి ఆదివారం జన్మభూమి కార్యక్రమాన్ని చేపట్టారు. వారు పండరీపురం శివారు నుంచి రహదారికి రెండు వైపులా ఉన్న డ్రెయిన్లలో పూడికతీత పనులు చేపట్టారు. శివారులో కానూరు పంచాయితీ వైపు ఉన్న ఓ విద్యా సంస్థకు చెందిన మరుగుదొడ్ల నుంచి మల మూత్రాలు రహదారిపైకి వస్తుండటంతో డివిజన్ అధ్యక్షుడు పొట్లూరి సాయిబాబు, స్థానిక పెద్దలు కలసి కళాశాల యాజమాన్యాన్ని నిలదీశారు. మరుగుదొడ్ల నుంచి వచ్చే నీరు రహదారి మీదకు వదలకుండా డ్రెయిన్‌లోకి చేరే విధంగా పైపులైను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నాయకులు బాబుఖాన్, ఇబ్రహీం, దుర్గాప్రసాద్, ఫర్వేజ్, కె.ఎ.వి. ప్రసాద్‌రావు, వెంకట రామారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ జానకీరామయ్య తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకుడ్ని పూజించండి



ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పిస్తున్న యువకులు

**పటమట :** వినాయక చవితికి కెమికల్స్‌తో నింపిన రంగు రంగుల వినాయకుడి విగ్రహాలను కొనుగోలు చేయకుండా మట్టి వినాయకుడ్ని పూజించాలని యువజన చైతన్య వేదిక ఆధ్వర్యంలో యువ నాయకులు ఆదివారం పటమటలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తొమ్మిదో డివిజన్‌లోని వివేకానంద కాలనీ, ఆర్‌ఆర్‌గార్డెన్స్, విజయనగర్ కాలనీ, పోసల్ కాలనీ, రెల్లీస్ కాలనీ, మారుతీ కాలనీ మీదుగా పటమట రైతుబజార్ నుంచి పోస్టల్ కాలనీ - 3 వరకు ర్యాలీ చేపట్టారు యువజన చైతన్య వేదిక గౌరవ అధ్యక్షుడు వల్లూరి రవికుమార్, అధ్యక్షుడు బెజవాడ నజీర్, ఉపాధ్యక్షుడు కె. సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి జనార్దన్, కార్యనిర్వాహక కార్యదర్శి వీరు యాదవ్, సభ్యులువినోద్, రాజీవ్‌గాంధీ రమణ పాల్గొన్నారు.

## ఎంబీపీ స్టేడియంలో సమస్యలు పరిష్కరించండి

**అజిత్‌సింగ్‌నగర్ :** మాకినేని బసవపున్నయ్య నగరపాలకసంస్థ స్టేడియంలో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డీవైఎఫ్ఐ సెంట్రల్ కమిటీ ఆదివారం మైదానంలో క్రీడాకారులతో కలసి ధర్నా నిర్వహించింది. సంఘ నేత వెంకటరెడ్డి మాట్లాడుతూ స్టేడియంలో వర్షం నీరు బయటకు పోయే దారి లేక నిలిచిందన్నారు.

## మోసగించిన ఇద్దరిపై కేసు

**కానూరు (పెనమలూరు):** స్నేహితులుగా నమ్మించి వ్యక్తి వద్ద పాన్, ఆధార్ కార్డు తీసుకొని అతని పేరిట లోన్‌లో టీవీ తీసుకొని మోసగించిన ఇద్దరిపై పోలీసులకు ఫిర్యాదు అందింది. పోలీసుల కథనం ప్రకారం కానూరుకు చెందిన గుడిపాటి నవీన్‌కుమార్ ఇంజనీ రింగ్ పూర్తి చేసి ఉద్యోగ అన్వేషణలో ఉన్నాడు. ఇతని స్నేహితుడైన తలిశిల రాజేష్, జి.శ్రీని వాస్ వారం రోజుల క్రితం ఇంటికి వచ్చారు. శ్రీనివాస్ ఒక ఫైనాన్స్ కంపెనీలో పని చేస్తుంటాడు. ఫ్రిజ్, టీవీ ఫైనాన్స్‌పై ఇప్పిస్తాడని చెప్పారు. దీంతో నవీన్‌కుమార్ ఆధార్, పాన్ కార్డులు ఇచ్చాడు. దీంతో రాజేష్, శ్రీనివాస్ కలిసి నవీన్‌బాబు పేరిట షోరూమ్ లో టీవీని ఫైనాన్స్‌పై తీసుకొని వేరే వారికి విక్రయించారు. విషయం తెలిసిన బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఇద్దరిపై చీటింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పోరంకిలోని ఎలక్ట్రికల్ షాపులో చోరీ

**పోరంకి (పెనమలూరు):** పోరంకిలోని ఎలక్ట్రికల్ షాపులో చోరీ జరిగినట్లు అందిన ఫిర్యాదు మేరకు పోలీ సులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం పోరంకికి చెందిన మంతెన సుధాకర్ సిద్దార్థ ఎలక్ట్రికల్ షాపు నిర్వహిస్తున్నాడు. శనివారం రాత్రి షాపు మూసివేసి మరు సటి రోజు వచ్చి చూడగా గు ర్తు తెలియని వ్యక్తులు షాపు లో ప్రవేశించి రూ.లక్ష సొత్తు మాయం చేసినట్లు గుర్తించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## చెస్ ఆడితే జ్ఞాపకశక్తి పెరుగుతుంది



టోర్నమెంట్ ప్రారంభిస్తున్న రవికాంత్, శ్రీనివాసులు

**సత్యనారాయణపురం :** చెస్ ఆడటం వల్ల జ్ఞాపకశక్తి పెరుగు తుందని స్టేట్ ట్యాక్స్ డిప్యూటీ కమిషనర్ సీహెచ్ రవికాంత్ అన్నారు. బెజవాడ చెస్ అకాడమీ ఆధ్వర్యాన సత్యనారాయణపురం అమలి ఇంగ్లీషు మీడియం పాఠశాలలో జిల్లా స్థాయి అన్‌రేటడ్ సబ్ జూనియర్స్ చెస్ టోర్నమెంట్‌ను ఆదివారం రవికాంత్, జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి వి.శ్రీనివాసులు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలకు కొంత సమయం కేటాయించాలన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ వివిధ కేటగిరిల్లో జరిగిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో బెజవాడ చెస్ అకాడమీ ప్రధాన కార్యదర్శి బచ్చుమురళి, ఆకుల కిరణ్‌కుమార్, రైల్వే ఆస్పత్రి సూపరింటెండెంట్ డి.శశిధర్, తదితరులు పాల్గొన్నారు.

## రిక్షాల అందజేత

ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ సొంత నిధులను వెచ్చించి రూ. 30 వేల విలువ జేసే రిక్షాలను టీడీపీ కార్యకర్తలకు స్వయం ఉపాధి నిమిత్తం అందజేశారు. అశోక్‌నగర్‌లోని టీడీపీ కార్యాలయంలో ఆదివారం ఆయన 11వ డివిజన్‌కు చెందిన శోడిశెట్టి కృష్ణకు ఫ్లాట్ ఫారమ్ రిక్షా, శోడిశెట్టి సీతయ్యకు గూడు రిక్షాను అందజేశారు. ముమ్మనేని ప్రసాద్, గద్దె ప్రసాద్, గుళ్ళపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు - **పటమట**



## ముగిసిన శివ కల్యాణ మహోత్సవం



**చిట్టినగర్ :** చిట్టినగర్ మహాలక్ష్మి దేవస్థానంలో ఆలయ అర్చకుడు సుదురుమాటి కృష్ణప్రసాద్ శర్మ, రెంటచింతల సుబ్రహ్మణ్యశర్మ ఆధ్వర్యాన మూడు రోజులుగా జరుగుతున్న మహాలక్ష్మి యాగ సహిత శివకళ్యాణ మహోత్సవం ఆదివారం పూర్ణాహుతితో ముగిసింది. ఉదయం అమ్మవారి ఉత్సమూర్తిని, గంగ, పార్వతీ సమేత మల్లేశ్వరస్వామి ఉత్సవమూర్తులను ఆలయ అర్చకులు ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు, హోమాలు నిర్వహించారు. ఉదయం 6 గంటలకు నిత్యపూజ, మండప పూజలు చేశారు. అనంతరం 9 గంటలకు భక్తుల హర నామస్మరణ మధ్య శివ కల్యాణం కనుల పండువగా జరిగింది. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం అమ్మవారి ఊరేగింపు వైభవంగా జరిగింది. ఉభయదాతలతోపాటు భక్తులు పెద్ద సంఖ్యలో పూజలు చేశారు.

# డ్రెయిన్లు పూడుకుపోతున్నాయ్

**● సిల్టు తీసి రోజులు గడుస్తున్నా.. ● ఎవరూ పట్టించుకోవడం లేదు : స్థానికులు**



క్రీస్తురాజపురం సర్వీస్ రోడ్డులోని డ్రెయిన్‌లో పేరుకు పోయిన సిల్ట్

**భారతీనగర్ (క్రీస్తురాజపురం)** : స్వచ్ఛభారత్, దోమలపై దండయాత్ర, పరిసరాల - పరిశుభ్రత అంటూ నాయకులు తెగ ప్రచారం చేస్తున్నారే తప్ప ఆచరణలో శూన్యమని స్థానికులు బహిరంగంగా విమర్శిస్తున్నారు. క్రీస్తురాజపురంలో సర్వీస్ రోడ్డులో, పెద్ద బావి సెంటర్‌లోని డ్రెయిన్లలో చెత్త పేరుకుపోయి మురుగునీరు పారుదల కావడం లేదని స్థానికులు వాపోతున్నారు వీటిలో పూడిక తీసి రోజులు గడుస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. మురుగు నీరు ప్రవహించక దుర్వాసన వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమల బారిన పడి ఎక్కడ వ్యాధులు వస్తాయోమోనని స్థానికులు భయపడుతున్నారు. అధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



పెద్ద బావి సెంటర్‌లోని సైడ్ డ్రెయిన్‌లో పేరుకుపోయిన చెత్త

## మార్గదర్శకుడు పాతూరి

**జయంతి సభలో డోకిపర్తి శంకరరావు**



పాతూరి నాగభూషణం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న శారదా కళా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు శంకరరావు తదితరులు

**పటమట :** గ్రంథాలయోద్యమానికి మార్గదర్శకుడు పాతూరి నాగభూషణమని శారదా కళా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు డోకిపర్తి శంకరరావు అన్నారు. గ్రంథాలయోద్యమ నాయకుడు, సర్వోత్తమ గ్రంథాలయం, గ్రంథాలయ శిక్షణాలయాల స్థాపకుడు పాతూరి నాగభూషణం జయంతి సందర్భంగా ఆదివారం బెంజ్‌సర్కిల్‌లోని సర్వోత్తమభవన్‌లో సభ నిర్వహించారు. తొలుత పాతూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. శంకరరావు మాట్లాడుతూ పాతూరి నాగభూషణం జాతీయోద్యమంలో పాల్గొని జైలు శిక్ష అనుభవించారన్నారు. ప్రజల్లో విద్య, విజ్ఞానాన్ని పెంపొందించి వాటిని దేశవ్యాప్తం చేయడానికి గ్రంథాలయోద్యమం ద్వారా ప్రచారం చేశారని తెలిపారు. ఏపీ గ్రంథాలయ సంఘ కోశాధికారి వి. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పాతూరికి పని పట్ల నిబద్ధత, అంకిత భావం ఉండేదన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ శిక్షణాలయ అధ్యాపకుడు ఆర్. శివరామకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి



ఆంధ్రరత్న భవన్‌లో రాజీవ్‌గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు

**విజయవాడ సెంట్రల్ :** దేశంలో సాంకేతిక విప్లవానికి పునాదివేసిన ఘనత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీకే దక్కుతుందని పీసీసీ ప్రధాన కార్యదర్శులు నరహరశెట్టి నరసింహారావు, మీసాల రాజేశ్వరరావు అన్నారు. ఆంధ్రరత్నభవన్‌లో ఆదివారం రాజీవ్‌గాంధీ జయంతి నిర్వహించారు. తొలుత రాజీవ్ చిత్రపటానికి నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్వమత ప్రార్థనలు చేశారు. వారు మాట్లాడుతూ దేశాభివృద్ధికి రాజీవ్ కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో పీసీసీ అధికార ప్రతినిధులు వి.గుర్నాథం, పి.శేషు, ప్రధాన కార్యదర్శి రాజీవ్ రతన్, కార్యదర్శులు కొరగంజి భాను, దుర్భేసుల హుస్సేన్ పాల్గొన్నారు.

## చెత్తను తొలగించాలి



**భారతీనగర్ (క్రీస్తురాజపురం)** : మూడో డివిజన్ పరిధిలోని ఎల్‌ఐసీ కాలనీ రెండవ క్రాస్ రోడ్డులో చెత్త పేరుకుపోయింది. ఈ చెత్త నిల్వ వుండటం వల్ల దుర్వాసన వెదజల్లడంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శానిటరీ సిబ్బంది రోడ్లు ఊడ్చి పోగు వేసిన చెత్త తరలించకపోవడంతో రాజుల తరబడి నిల్వ ఉంటోంది. వానకు ఆ చెత్త తడిసి దుర్వాసన వెదజల్లుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలే వర్షాకాలం చెత్తకుప్పలు ఎప్పటికప్పుడు తొలగించకపోతే వ్యాధులు వ్యాపిస్తాయని కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి రోడ్లు ఊడ్చిన చెత్తను ఎప్పటికప్పుడు తరలించే చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## గంగానమ్మ సంబరాలు



భ్రమరాంబపురంలోని గంగానమ్మ గుడిలో ఆదివారం సంబరాలు జరుపుకున్నారు. వైసీపీ తూర్పు నియోజకవర్గ కన్వీనర్ బొప్పన భవకుమార్ లాంఛనంగా ప్రారంభించారు. కార్పొరేటర్ చందన సురేష్, వైసీపీ డివిజన్ నేతలు పాలంరెడ్డి నాగిరెడ్డి, గుజ్జుల తిరుపతిరెడ్డి, గంగానమ్మ గుడి కమిటీ ప్రెసిడెంట్ బండవల్లి వెంకటేశ్వరరావు, సెక్రటరీ నాగవరపు గణేష్, కోశాధికారి ఆత్రూఇ గోపి పాల్గొన్నారు. - కృష్ణలంక

## రాణిగారితోట అమ్మవారి ఆలయంలో చోరీ

**రాణిగారితోట :** రాణిగారితోట: కరెంటు ఆఫీసు వెనుక ఉన్న కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో ఆదివారం బంగారు నగలు చోరీ అయ్యాయి. కృష్ణలంక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అమ్మవారి సంబరాలు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా అర్చకుడు కడవగంటి శ్రీనివాస చార్యులు ఆలయాన్ని శుభ్రపరుస్తున్నారు. సుమారు 40 నుంచి 50 సంవత్సరాల వయస్సు కలిగిన వ్యక్తి అమ్మవారికి మొక్కు ఉందని 108 ప్రదక్షిణలు చేయాలని అర్చకుడ్ని అడిగాడు. అందుకు సరేనని ఆయన ఆలయాన్ని శుభ్రం చేసే పనిలో నిమగ్నమయ్యాడు. ఈ సందర్భంలోనే స్థానికులు అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తుండగా అర్చకులు శ్రీనివాసచార్యులు దానిని తిలకించేందుకు బయటకు వెళ్లారు. ఇదే అదనుగా ఆ వ్యక్తి అమ్మవారి మెడలోని మంగళ సూత్రాలు, మూడు ముక్కుపుడకలు, పాపిడి బిళ్ల తీసుకొని పారిపోతుండగా అర్చకుడు శ్రీనివాసచార్యులు గమనించి దొంగ దొంగ అంటూ ఆ వ్యక్తిని పట్టుకోవడానికి ప్రయత్నించాడు. స్థానికులు కూడా ఆ వ్యక్తి కోసం గాలించినా ఫలితం లేకుండా పోయింది. ఈ ఘటనపై శ్రీనివాస చార్యులు కృష్ణలంక పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి వచ్చిన కృష్ణలంక పోలీసులు చోరీ జరిగిన తీరును పరిశీలించి సమీపంలోని సీసీ కెమెరాను పరిశీలించారు. కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

## మద్యం దుకాణాన్ని తొలగించండి

**● మద్యం వ్యతిరేక పోరాట ఐక్య వేదిక**

**విద్యాధరపురం :** నివాసాలు, స్కూళ్ల ఏర్పాటు చేసిన కాంబ్వే రోడ్డులోని స్వాతి వైన్స్‌ను తొలగించి, అక్రమంగా నమోదు చేసిన కేసులను ఎత్తివేయాలని మద్యం వ్యతిరేక పోరాట ఐక్య వేదిక నేతలు డిమాండ్ చేశారు. భవానీపురం కాంబ్వే రోడ్డులో మద్యం దుకాణాన్ని తొలగించాలని డిమాండ్ చేస్తూ మద్యం వ్యతిరేక పోరాట ఐక్య వేదిక ఆధ్వర్యాన ఆదివారం మద్యం దుకాణం వద్ద ధర్నా చేశారు. పలువురు మహిళా నేతలు మాట్లాడుతూ స్వాతి మద్యం దుకాణం తొలగించే వరకు ఆందోళన చేస్తామని, తమపై పలువురు చేస్తున్న ఆరోపణలను మానుకోవాలన్నారు. ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయటానికి పలు ప్రాంతాల్లో సంతకాల సేకరణ చేస్తున్నట్లు తెలిపారు. సంబంధిత శాఖ అధికారులు, పలువురు అధికార పార్టీ నేతలు కుమ్మక్కై మద్యం దుకాణాన్ని ఏర్పాటు చేశారని ఆరోపించారు. కార్యక్రమంలో ఐక్యవేదిక నేతలు జి.పారపల్లి, విక్రం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఏఈ నవీన్‌కు సత్కారం



ఏఈ నవీన్ కుమార్‌ను సత్కరిస్తున్న డీఈ చిరంజీవి, కర్ణా కోటేశ్వరరావు తదితరులు

**పటమట :** దర్శిపేట సబ్‌స్టేషన్ విద్యుత్ శాఖ ఏఈగా పనిచేసి కంకిపాడుకు బదిలీ అయిన నవీన్‌కుమార్‌ను ఆదివారం పటమటలోని ఓ ప్రైవేటు హోటల్‌లో దర్శిపేట వాసులు సత్కరించారు. కార్యక్రమంలో గుణదల డీఈ చిరంజీవి, ఏడీ కొండలరావు, పటమట ఏడీ రమేష్ బాబు, సతీష్, కర్ణా కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.